HYDERABAD EDITION

హైదరాబాదు
ఆదివారం
26-10-1980

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
పేజీలు 67
సంచిక : 203
వెల: 10 పైసలు
వెల: 50 పైసలు



పార్లమెంటరీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం: ఆలోచన అవసరమని ఇందిర సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 25 : భారతదేశంలో ప్రస్తుతం అమలులో వున్న ప్రభుత్వం వ్యవస్థ కన్నా మరో రకం వ్యవస్థ, అనుకూలంగా వుంటుందా అనే విషయంపై జాతీయ స్థాయిలో చర్చ జరుగవలసి వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

అఖిలభారత న్యాయవాదులు సదస్సును ప్రారంభిస్తూ, కొన్ని పార్టీలు సూచించే అధ్యక్ష పద్ధతి పాలన వల్ల అమెరికా చెక్కు ఇబ్బందులకు గురైనదని, అక్కడి రకరకు కార్యనిర్వాహక విభాగానికి, శాసన విభాగానికి మధ్య ప్రతిష్టంభన ఏర్పడుతూ వుంటుందని ఆమె అన్నారు.

అయితే శ్రీమతి గాంధి మాట్లాడిన వెంటనే మూలా డిన ఫ్రెంచి, అమెరికన్ లాయర్లు అధ్యక్ష పద్ధతి పాలనలో విష్ణు లక్షణాలను ప్రశంసించారు.

20వ శతాబ్దం అంతంలో రాజకీయ వ్యవస్థ తీరును బట్టి అవసరమైనది అధికార కేంద్రీకరణ తప్ప వికేంద్రీకరణ కాదని తెలుస్తోందని, దేశంలో ఇతర వ్యవస్థల కన్నా తిరుగులేని అధికారాన్ని గల నాయకుని ఎన్నుకోవడం ద్వారా ఈ విధమైన కేంద్రీకరణ సాధ్యమని పారిస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రోజర్ సీంగ్ అన్నారు.

గొప్ప నాయకులకు తమ ఆదర్శాలను అమలుపరచే అవకాశం, వ్యవధి ఇవ్వాలని అమెరికన్ న్యాయవాది విలియం షిఫిర్డ్ అన్నారు. శ్రీమతి గాంధి ప్రతిపక్షంలో వున్నప్పుడు శ్రీ షిఫిర్డ్ ఆమె తరపున పని చేశారు.

అధ్యక్ష పద్ధతి పరిపాలనా వ్యవస్థలో జవాబుదారీ గల వ్యక్తి నాయకత్వానికి కొంత వెసులుబాటు లభిస్తుందని, పదవి నుండి తొలగిస్తామనే బెదిరింపునకు గురయ్యే ప్రమాదం లేకుండానే తనను ఎన్నుకున్న వారికి ఒక పని చెయ్యను అని చెప్పగలిగే అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు.

కొన్నిసార్లు ప్రజలు ఉన్మాద స్థితిలో పడతారు. లేదా అపోహలకు గురి అవుతారు. వారిని నీటి నుండి రక్షించాలన్నా కూడా ఈ ఆధ్యక్షుణ్ణి ఎదుర్కోనదలచిన ఎదుర్కోవలసిన స్థిరమైన నిర్వహణతంత్రపైన ప్రభుత్వ వ్యవస్థ అవసరం అని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి తన ప్రారంభోపన్యాసంలో ఫ్రాన్సులో అధ్యక్ష తరహా పాలనా వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడు అమెరికా పద్ధతిలో వారు చేసిన మార్పుల గురించి ప్రస్తావించారు.

ఏ వ్యవస్థ పరిపూర్ణమైనది కాదని శ్రీమతి గాంధి అన్నారు. ,,లోపాలను తగ్గించి, మంచి అంశాలను మరింత బలపరచడానికే మనం కృషి చేయాలి'' అన్నారు. సామాజిక న్యాయంలో పాటు రాజకీయ స్థిరత్వాన్ని సాధించడానికి ఇది అవసరమన్నారు.

న్యాయమైన విచారణ సదుపాయం వుండాలని, న్యాయపరమైన సహాయాన్ని పొందడానికి ప్రజలకు అవకాశం వుండాలని ఇవి ముఖ్యమని శ్రీమతి గాంధి అన్నారు. కోర్టులలో పేరుకుపోతున్న కేసుల వల్ల న్యాయం జరగడంలో అవుతున్న ఆలస్యం గురించి, అసలు అవకాశం అభించకపోవడం గురించి శ్రీమతి గాంధి ప్రస్తావించారు. కార్యనిర్వాహక విభాగం, శాసన విభాగాల విషయంలో కూడా పరిస్థితి అలాగే వున్నదని ఆమె అన్నారు.

మెజారిటీ పార్టీకి రాజ్యాంగంలో నిర్దేశించబడిన గడువు తీరే వరకూ దేశాన్ని పాలించడానికి ప్రకటించిన కార్యక్రమాలు అమలుపరచడానికి గల హక్కును ప్రతిపక్షాలు గుర్తించాలని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రతిపక్షాలకు కూడా కొన్ని సిద్ధాంతాలు వుండాలి అన్నారు.

పాశ్చాత్యదేశాల ప్రజాస్వామ్యాలకు కొన్ని సంప్రదాయాలుంటూ వున్నాయని, భారత దేశం కూడా ప్రతిపక్షాలు పాటించవలసిన సంప్రదాయాలను అనేషించవలసి వున్నదని ఆమె అన్నారు.

ఈ సంవత్సరం ఎన్నికల తరువాత ఒక ప్రతిపక్ష నాయకుడు ఛస్సుడు పార్లమెంటు నేది అసంగతమన్నారని శ్రీమతి గాంధి చెప్పారు. అప్పటి నుండి 'కావాలని' సంఘర్షణ దారులే కనిపిస్తుందని, అవసర నర్వేసులలో సమ్మెలు దవుర్జన్యం కూడా జరుగుతున్నాయని దీనికి రాజా ఉదాహరణ హిమాలయన్ కార్ రాలీకై ఆరిగిన దవుర్జన్యమని శ్రీమతి గాంధి అన్నారు.

నీధి రాజకీయాలను పార్లమెంటరీ వ్యవస్థలో ప్రవేశపెడితే ప్రజాస్వామ్యం బలహీనపడడా అని ఆమె ప్రశ్నించారు.

ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వాన్ని మార్చడానికి రాజ్యాంగంలో అవకాశం వున్నదని, ప్రతిపక్షాలు తమ దృక్పథాన్ని జనానికి సచ్చజెప్పి అధికారంలోకి రావచ్చునని ప్రధాని అన్నారు.

రెండు పార్టీల వ్యవస్థ వున్న దేశాలను మాత్రమే ప్రజాస్వామ్యాలుగా పరిగణించడం సమంజసం కాదంటూ, పార్టీల సంఖ్య ఎంత అనేది ముఖ్యం కాదని, అన్నిపార్టీలు కొన్ని ప్రాతిపదిక సిద్ధాంతాలు అక్కర్లేదనుకుంటే అంగీకరించడం అనేది ముఖ్యమని ఆమె అన్నారు. ,,దవుర్జన్యం, ప్రజాస్వామ్యం సహజీవనం సాగించజేస్తే'' అన్నారు.

గందరగోళాన్ని సృష్టించడం ద్వారా గాక ప్రజల మంచి కోసం పనిచేసే వారి విశ్వాసాన్ని సూరగొనడం ద్వారా సమర్థం కావలసినదిగా ప్రతిపక్షాలకు ఆమె సలహా ఇచ్చారు. 1977 ఎన్నికల ఫలితాన్ని తాము, తమపార్టీ అమోదించాయని, రాజ్యాంగానికి విరుద్ధమైన ఏ ఆందోళనకూ జరుసలేదని ఆమె గుర్తుకు చెప్పారు. జనతా ప్రభుత్వం కర్తవ్యాన్ని విస్మరించినందు వల్లనే పతనమైనదన్నారు.

సైన్యాధ్యక్షుడి రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబరు 25 : కేంద్ర మంత్రివర్గం నుంచి రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ రాజీనామా చేశారు.

శ్రీ త్రిపాఠీ స్వయంగా వ్రాసిన ఒక లేఖ నేటి ఉదయం ప్రధాని శ్రీమతి గాంధికి అందజేయబడింది.

శ్రీ త్రిపాఠీ రాజీనామా గురించి తమకేమీ తెలియదని రైల్వేమంత్రిత్వశాఖ ప్రతినిధి అన్నారు.

శ్రీ త్రిపాఠీ అధికార నివాసంలోని ఒక సీనియర్ సభ్యుడు నేటి ఉదయం శ్రీ త్రిపాఠీ లేఖను శ్రీమతి గాంధికి అందజేశారు. ఈ విషయం ఆయన అంగీకరించారు కాని, లేఖలో ఏముందో తమకు తెలియదని అన్నారు.

బెంగుళూరు కొన్ని అధికార కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్లే ముందు శ్రీ త్రిపాఠీ నిన్న ఈ లేఖ వ్రాసినట్లు చెప్పుకున్నారు. శ్రీ త్రిపాఠీ త్రివేంద్రం కూడా వెళ్ళి 30వ తేదీన ఢిల్లీ తిరిగి రావలసి వున్నది.

రైల్వేమంత్రి తమ అధికార విధులకు యథావిధిగా హాజరవుతున్నారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

ఇంకుసుముంలో నిర్ణయమైన అధికార కార్యక్రమాలు నెరవేరుకు పూర్తి అవుతాయని, నవంబరు ఒకటవ తేదీకి అధికార బాధ్యతల నుంచి తప్పించాలని శ్రీ త్రిపాఠీ కోరినట్లు తెలుస్తున్నది.

బెంగుళూరులో రైల్వేమంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశం 29వ తేదీన జరుగుతుంది. ఈ సమావేశానికి శ్రీ త్రిపాఠీ అధ్యక్షత వహించవలసి వున్నది.

శ్రీ త్రిపాఠీ రాజీనామాకు కారణాలు ఏమిటో తెలియలేదు. అయితే కొద్దిరోజుల క్రితం ప్రధాని పత్రికా గోష్ఠిలో రైల్వేల నిర్వహణ గురించి విమర్శించడం ఇందుకు ఒక కారణమని భావిస్తున్నారు.

రైల్వేలు సముచిత స్థాయిలో ఇంకా పని చేయనందుకు విచారిస్తున్నాను. ఏటికి మెరుగు పర్చడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. మేము అధికారానికి వచ్చినప్పుడు 18 వేల వాగన్లు మూలపడి వున్నాయి—అని శ్రీమతి గాంధి తన పత్రికా గోష్ఠిలో అన్నారు.

శ్రీ త్రిపాఠీ వెనువెంటనే ప్రధానికి

శేష పేజీ చూడండి

"మావాడి కోతిచేష్టలు భరించలేక పోతున్నాం పదినా! ఎవరైనా ఓ లక్ష రూపాయలిస్తే అమ్మేద్దామనుకుంటున్నాం!"

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, అక్టోబరు 25: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య నేటి సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఆయన కేంద్రనాయకులతో సంప్రతించి రెండవ బృందంలో ప్రమాణ స్వీకారం చేసే మంత్రుల పేర్లను ఖరారు చేయగలరు. శ్రీ అంజయ్య రేపు సాయంత్రానికి తిరిగి రాగలరని అనుకుంటున్నారు.

రెండవ బృందంలో 10 నుండి 12 వరకూ మంత్రులు వుండవచ్చునీ, నవంబర్ 1 లోపునే వారు ప్రమాణ స్వీకారం చేయ గలరనీ తెలుస్తున్నది.

ఉద్యోగాలకు జోనల్ పద్ధతి రద్దు: బ్రహ్మానందరెడ్డి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 25

మండలాల పద్ధతి పూర్వాపరాలను, ఉద్యోగుల మనోభావాలను గమనించి, తమ ఉద్యోగం సమగ్రమైనదనే అభిప్రాయం ఉద్యోగులలో కలిగించే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలని మాజీ ముఖ్యమంత్రి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శనివారం ఉదయం అక్కడ సూచించారు.

ఉద్యోగాల నియామకం, బదిలీలకు సంబంధించి రాష్ట్రంలో మండలాల పద్ధతి కొనసాగడం వల్ల కలుగుతున్న యిబ్బందులు, విద్యా విషయంగా కూడా విద్యాసంస్థల్లో ప్రవేశానికి వున్న ఆంక్షల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న యిబ్బందులు గురించి ఒక విలేకరి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తెగా ఆయన పై విధంగా చెప్పారు రాష్ట్ర మంతటినీ ఒకే మండలం చేయడం వల్ల కొన్ని యిబ్బందులు ఏర్పడగలవనే విషయం తమకు తెలుసునని, ఒర్పు, అవగాహనల వల్ల ఆ యిబ్బందులను అధిగమించవచ్చని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అందువల్ల రాష్ట్ర మంతటికీ మంచి జరిగి, సమగ్రతా భావం పెంపొందగలదని ఆయన తెల్పారు.

మంత్రిమండలి నిర్మాణంలో 1:10 దామాషా అనుసరించాలా అని అడుగగా, ఒక అప్పుడు ఆ ఆచారం పెట్టుకున్నారని, ఎల్లప్పుడు అనుసరించడం లేదని, మంత్రివర్గ నిర్మాణంపై తాము ఎట్టి వ్యాఖ్య చేయదలచ లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ఉపముఖ్యమంత్రి పదవి ఏర్పాటు గురించి కూడా తాము లోగడ చేసిన వ్యాఖ్యను శ్రీ బ్రహ్మానందరెడ్డి పునరిస్తూ, అటువంటి పదవి ప్రత్యేక పరిస్థితులో ఏర్పాటు చేయతగునని ఆ పదవికి ఏ ప్రాంతం వారినైనా నియమించవచ్చునని, కాగా, ప్రాంతీయ భావం సృష్టించే విధంగా వుండరాదనీ తాము అన్నామని చెప్పారు.

1972 లో ఆంధ్రోద్యమం చరువాత రాష్ట్రంలో ఆరుసూత్రాల పథకాన్ని అమలు చేశారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రాన్ని ఏడుజోన్లుగా విభజిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేశారు. ఒక్కొక్క జోన్‌లోను, రెండు మూడు జిల్లాలుంటున్న ఉన్నాయి. హైదరాబాదు, సికిందరాబాదు నగరాలను ఏడుజోన్లగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి, ఏ జోన్‌లోనివారికి ఆ జోన్‌లోని ఉద్యోగాలు ఇవ్వవలసి ఉంది. మొదట గెజిటెడ్ హోదావరకు జోన్‌లోనే బదిలీలు కూడా పరిమితమై ఉన్నాయి. ఇందువల్ల రాష్ట్రంలో ఉద్యోగ విషయాలలో పేచీలు రావని ప్రభుత్వం భావించింది. అయితే ఈ జోన్ విధానాన్ని అమలు చేసిన తరువాత ఉద్యోగస్థులు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారని ఎస్. జి. ఓ. సంఘాలు ప్రకటించాయి. ఈ జోన్‌లవల్ల తమ రాష్ట్రంలోనే మరో జిల్లాలో ఉద్యోగంచేసే వీలు లేకపోతున్నదని, స్వంతరాష్ట్రంలోనే ఒక జిల్లా వారు మరో జిల్లాలో విదేశీయుడు అవుతున్నాడనీ, అందువల్ల ఈ జోన్‌ల ఏర్పాటును రద్దు చేయడం మంచిదనీ వీరు కోరుతున్నారు.

కేంద్ర ఆరోగ్యశాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశం హైదరాబాదులో జరిగింది. ఆరోగ్యశాఖమంత్రి శ్రీ బి. శంకరానంద ప్రసంగించారు.

మహారాష్ట్ర ఇం. కాం. అధ్యక్షురాలి రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబరు 25: మహారాష్ట్ర పి.సి.సి. (ఐ) అధ్యక్ష పదవి శ్రీమతి చవాన్ రాజీనామా ఇచ్చారు.

ఇం. కాం. అధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధికి సమర్పించిన తమ రాజీనామాపత్రంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ.ఆర్. అంతులేకు విశ్వాసపాత్రులైన పి.సి.సి. (ఐ) అధ్యక్షుని ఎంపిక చేసుకోవలసిందిగా శ్రీమతి చవాన్ శ్రీమతి గాంధిని కోరారు.

శ్రీమతి చవాన్ పి.సి.సి. (ఐ) అధ్యక్షురాలుగా వున్నంతకాలం మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఉప ఎన్నికలలో తమ గెలుపునకు ముఖ్యమంత్రి శ్రీ అంతూలే అన్నట్లు తెలిసిందని, ఈ కారణంగా తాము రాజీనామా యిచ్చామని శ్రీమతి చవాన్ పి.టి.ఐ. విలేకరికి చెప్పారు.

శ్రీవరధన్ నియోజకవర్గంనుండి అసెంబ్లీకి జరిగే ఉప ఎన్నికకు ముఖ్యమంత్రి శ్రీ అంతూలే పోటీ చేస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి, శ్రీమతిచవాన్‌కు మధ్య కొంతకాలంగా బహిరంగంగా వివాదం గుతున్నది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ కాజీ నిన్న ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ మూర్పునార్‌ను కలుసుకొని ఈ వివాదం గురించి చర్చించారని పరిస్థితి మార్పు కనుగొనవలసిందిగా, శ్రీ మూర్పునార్ శ్రీ కాజీను కోరారని శ్రీమతి చవాన్ తెలిపారు.

శ్రీ కాజీ ముఖ్యమంత్రి శ్రీ అంతూలేతో, శ్రీమతి చవాన్‌తో చర్చలు జరిపిన అనంతరం శ్రీమతి చవాన్‌ను రాజీనామా వెనక్కు తీసుకోవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

ఒకటి, రెండు రోజుల్లో తన రాజీనామాపై శ్రీమతి గాంధి ఏదో ఒక నిర్ణయం గైకొంటారని ఆశిస్తున్నట్లు శ్రీమతి చవాన్ చెప్పారు.

కొన్నాళ్ళ క్రితం శ్రీ అంతూలే ఒక సభలో ప్రసంగిస్తూ అర్స్‌కాంగ్రెస్ నాయకుడు శ్రీ వై. బి. చవాన్ మహారాష్ట్రకు 'మచ్చ' అని విమర్శించారు. ఇది తగని విమర్శ అని శ్రీ వై. బి. చవాన్ ప్రస్తుతం ఏ పార్టీలో వున్నా అయిన మహారాష్ట్రకు కీర్తి తెచ్చారని శ్రీమతి ప్రేమలతా చవాన్ ఒక ప్రకటనలో సమాధానం ఇచ్చారు.

పరిమిత కుటుంబం ప్రాతిపదికగా సమగ్ర కార్యక్రమం: శంకరానంద్ వివరణ

హైదరాబాదు, అక్టోబరు 25 కార్యక్రమాలను చురుకుగా అమలు జరిపి పరిమిత కుటుంబ విధానానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ, అయితే కట్టుబడి ఉన్నదనీ, అలాగే చర్యల గురించి శ్రీ శంకరానంద్ వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ఏడు లక్షల మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారనీ, గత ఏడాది ఇదే కాలంలో ఆరు లక్షల మందికి మాత్రమే శస్త్ర చికిత్సలు చేశారనీ ఆయన తెలిపారు. అత్యంత ప్రాముఖ్యమైన ఈ జాతీయ కార్యక్రమానికి వివిధ సంస్థల పద్ధతులను ఇవ్వవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో ఇంతవరకూ సాధించిన విజయం పట్ల పార్లమెంటు సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజలకు భాగస్వాములు కలిగించవలసిన [illegible] ఉన్నదని సభ్యులు అభిప్రాయపడ్డారు. వైద్య విద్య, గ్రామీణ ఆరోగ్య పథకాలు, పేలిరకం అవుషధాలు, వైద్య పరిశోధనలకు సంబంధించి సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విలువైన సూచనలు చేశారు.

గ్రామీణ ఆరోగ్య పథకాల అమలులో ఇటీవల సంధికొడితనం కనిపించడం పట్ల సభ్యులు విచారం వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాలలో సామాజిక ఆరోగ్య కార్యకర్తల పథకం అమలు జరుగకపోవడాన్ని ప్రత్యేకించి పేర్కొన్నారు.

అంటువ్యాధుల నివారణకు పరిశోధనలను విస్తృతం చేయవలసిన అవసరం ఉన్నదని సభ్యులు తెలిపారు. దాని మీదట మంత్రి సమాధానం చెబుతూ, [illegible] ప్రణాళికా కాలం (1980—85) లో అంటువ్యాధుల నిరోధం, కుటుంబ నియంత్రణ, సాష్టికాహారం, ప్రసూతి—శిశు ఆరోగ్యం మొదలైన అంశాలకు సంబంధించి విస్తృత పరిశోధనలు జరుగుతాయని తెలిపారు.

డాక్టర్ ఎ. యు. అబ్బీ, శ్రీ కలాప్‌నాథ్ సొంకార్, డాక్టర్ శాంతీశ్‌రాయ్, శ్రీమతి ఇలా భట్టాచార్య, శ్రీమతి కేకర్‌బాయ్ క్షీర్ సాగర్, శ్రీమతి బి. రాధాబాయ్ అనందరావు, డాక్టర్ ఎం. ఎం. ఎస్. సిద్దూ, శ్రీ వీరేశ్వర్ లాల్ ఇండౌలేడ్‌నాల్, శ్రీ జి. బి. లాల్ సోలంకీ, డాక్టర్ ఎం. మోజస్, శ్రీ ఎం. మదీనా, డాక్టర్ సి. కలంబైవేలు (పార్లమెంటు సభ్యులు) అడనను కార్యదర్శి, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఇతర సీనియర్ ఉద్యోగులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అసాంఘిక చర్యల వైఫల్యానికి ప్రభుత్వమే కారణం: బి. జె. పి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 25 :

ప్రభుత్వం వైఫల్యం వల్లనే అస్సాంలో విదేశీయుల సమస్యపై అస్సాం ఉద్యమ నాయకులలో ప్రభుత్వ చర్యలు విఫలమైనాయని భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గం ఆరోపించింది. నగరంలో నిన్న ప్రారంభమైన కార్యవర్గ సమావేశం తీర్మానాలను పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ శనివారం పత్రికలకు విడుదల చేశారు.

అస్సాం సమస్య పరిష్కారం పట్ల తమకు గల చిత్తశుద్ధిపై ప్రభుత్వం ప్రజలలో నమ్మకం కలిగించకపోగా, వారిలో అపనమ్మకం పెంచిందని శ్రీ అద్వానీ ఆరోపించారు. అస్సాం సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలనే అస్సామీయుల కోరికకు మద్దతు ప్రకటిస్తూ, కూలంకుష చర్చల తర్వాత భవిష్యత్ ఆందోళనా కార్యక్రమం రూపొందించవలసిందిగా భారతీయ జనతాపార్టీ ఉద్యమ నాయకులకు విజ్ఞప్తి చేసింది.

భారతదేశం ఛస్తే తప్ప విదేశీయుడు విదేశీయుడే అనే న్యాయాన్ని అంగీకరించడానికి ప్రభుత్వం మొండిగా తిరస్కరించిందని ఆయన అన్నారు. విదేశీయుడా కాదా అని నిర్ధారించడానికి అతను 1971 కి ముందు వచ్చాడా, తర్వాతా అనేది అప్రస్తుతమని, మానవతా దృష్టిలో అతనికి సహాయం చేయడానికే అట్టి ప్రాతిపదిక సంవత్సరం నిర్ణయించాలని శ్రీ అద్వానీ అభిప్రాయపడ్డారు.

విదేశస్థుడు మామూలు పద్ధతిలో పౌరసత్వం పొందే వరకు అతని పేరు వోటర్ల జాబితాలో వుండరాదని ఆయన అన్నారు. అస్సాం సమస్యపై ప్రభుత్వ వైఖరిని అన్ని జాతీయ పార్టీలు బలపర్చాయనే దేశీయాంగ మంత్రి ప్రకటనను భా. జ. పా. ప్రధాన కార్యదర్శి . ఖండించారు.

ప్రభుత్వానికి అస్సాం నాయకులలో చర్చలలో ఆసక్తి లేదని, ఉద్యమ ఉధృతి తగ్గించడానికి ఎత్తుగడగా చర్చలను వాడుకోజూస్తున్నదని ఆయన నిందించారు. దూర దృష్టి లోపించిన ఇట్టి పద్ధతి వల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతుందని ఆయన హెచ్చరించారు.

భారతీయ జనతాపార్టీ సభ్యత్వ ఉద్యమం సందర్భంగా గత రెండు నెలల్లో దేశంలో 20 లక్షల మందిని పార్టీ సభ్యులుగా చేర్పించారని ఆయన తెలిపారు. అన్ని రాష్ట్రాలలో తమ పార్టీ బలం పెరుగుతున్నట్లు నిన్న సమావేశంలో నివేదికలు వెల్లడించాయని ఆయన అన్నారు. నవంబర్ నెలాఖరులో తమపార్టీ జిల్లా కమిటీలు, డిసెంబరులో రాష్ట్ర కమిటీలు ఎన్నికవుతాయని ఆయన చెప్పారు. దీనితో సంస్థాగత ఎన్నికలు జరిపిన కమ్యూనిస్టేతర పక్షంగా భారతీయ జనతా పార్టీ పరిగణనలోకి రాగలదు. దేశంలో 'ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు తప్ప, మరే పార్టీకి సంస్థాగత ఎన్నికలు జరగలేదు.

హరియాలో డిసెంబరు 28 నుంచి నూరుగోజుల పాటు 25 వేల మంది ప్రతినిధులతో పార్టీ విస్తృత మహాసభ (ప్లీనం) జరుగుతుందని శ్రీ అద్వానీ చెప్పారు.

టీచర్ రిలే నిరాహార దీక్ష

హైదరాబాదు, అక్టోబరు 25: జీతరుగుగా తనకు పేరుగా జీతాలు చెల్లించే పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయులు సచివాలయం ఎదుట శుక్రవారం ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో నేడు 11 మంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంస్థల సమన్వయ, ఆంధ్రప్రదేశ్ కళాశాల ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సీలుపు మేరకు ఆందోళన సాగుతున్నది.



ఎనమదుర్రు డ్రైన్‌లో ప్రమాదం పాలైన లాంచీ.

ఎనమదుర్రు డ్రైన్‌లో 28వ తేదీ ఉదయం సంభవించిన లాంచి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులు. ఇప్పటికి 19 శవాలు లభించాయి.

బహిరంగ వేలము

కాంపరిమితి గడిచినప్పటికి విడిపించబడ్డులు.

1. బజారువీధి శాంతిలాల్ జైన్, 4/68 పోస్టాఫీసు రోడ్డు రేణిగుంట వారి తాలూకా కాంపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు సీలు కేటులాగులో నిర్దేశించిన ప్రకారం 4.11.80తేది ఉదయం గం. 10ల నుండి 4/68 పోస్టాఫీసు రోడ్డు రేణిగుంటలో బహిరంగంగా వేలము జరుపబడును.

2. బి. వేమారావు, పాన్ బ్రోకర్. 250 చిన్న బజారు వీధి, తిరుపతి వారి తాలూకా కాంపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు సీలు కేటులాగులో వివరించిన ప్రకారం 5.11.80తేది ఉదయం గం.10ల నుండి 250, చిన్న బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3. కె. వి. రామలింగయ్యశెట్టి & కె. ఎం. పాండురంగయ్యశెట్టి, పాన్ బ్రోకర్, బజారువీధి, తిరుపతి వారి తాలూకా కాంపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు సీలు కేటులాగులో వివరించిన ప్రకారం 11.11.80న ఉదయం గం. 10ల నుండి బజారువీధి, చిత్తూరులో బహిరంగంగా వేలం జరుపబడును.

గమనిక: పై వేలములకు సంబంధించిన అనినులకు పట్టి ఆక్షేపణలు ఉన్నవి తగు సాక్ష్యములు చూపువారి పద్దులు వేలము స్థంభి నివారించబడును.

కె. వి. రామకృష్ణారావు,
గవర్నమెంట్ [అప్రూవ్డ్] అక్షనరు,
11/26, సంతపేట, నెల్లూరు.

అంధ్ర సచిత్రవారపత్రిక

చదవండి

జ్యోతిషి నిసుబ్బారావు RMP
ప్రసిద్ధ సెక్స్ బోర్డ్ నిపుణుడు

పుట్టుమోగాము మొదలు దుర్భరమైన ముసలితనం కలిగిన నరనారులు బలము నశించి పురుషార్థము సడలిపోయిన నరులు యువకుందు చేసుకుని, తమ్ము నెక్కోలుపోయి, శుక్రనష్టము కీళ్ళనొప్పులను నాపి శుష్కత సంభోగశక్తికి, సత్యయుగాన తెచ్చు పోషకద్రవ్యాలు సంపాదించండి.
(విదేశీదుకు బ్రాయండ్) ఆదివారము సమయములో సంప్రదించవలెను.
గౌతమరసాయనశాల, బూదుకూరు

కావలెను

ఆస్తి సమలు చూచుకొనుటకు అందమైన హిందూ స్త్రీ కావలెను. జీతము, ఉండుటకు ఇల్లు, ఉచిత వైద్య సౌకర్యము ఇవ్వబడును. మీ అర్హతలు తెలుపుతూ, ఫోటో జతపరచి, మీ దరఖాస్తును K. S. మూర్తి, C/o P. O. Box No. 302, G. P. O. హైదరాబాద్‌కు పంపండి.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట, టెండరు నోటీసు

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్టయొక్క క్రొత్త అన్నివెట్టి మండపం మరియు రాజగోపురంనకు వైరింగ్ పని మరియు ట్యూబులైట్లు, ఫ్యానులు వగైరా ఏర్పాటు చేయుటకై లైసెన్సు గల అనుభవజ్ఞులైన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ సామగ్రి తయారుదారులు మరియు డీలర్లనుండి సీలువేసిన కొటేషన్లు కోరబడుచున్నవి. వివరణలు గల జాబితాలు నియమ నిబంధనలతో పాటుగా ఒక్కొక్క జాబితాకు రు. 5 వంతున చెల్లించి యీ దేవస్థానం కార్యాలయంనుండి తేది 4—11—1980 నాడు లేదా అంతకుముందుగా ఆఫీసు పని వేళలయందు పొందవచ్చును.

టెండర్లు అందుకొనబడు ఆఖరు తేదీ 9—11—1980 నాడు సా. 4 గం. ఆసక్తి గల పార్టీలు టెండరు పెట్టుటకై వివరాలు గల జాబితాను కొనుగోలు చేయవచ్చును. టెండర్లు అదేరోజున సా. 4.30 గం. లకు యీ క్రింది సంతకందారుచే, తమ కార్యాలయంలో హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం
యాదగిరిగుట్ట,
భువనగిరి తాలూకా, నల్గొండజిల్లా.

కె. ఆర్. ఆర్. కాలేజి,

కోదాడ, నల్గొండ జిల్లా.

ఇంగ్లీషులో తాత్కాలికంగా ఒక లెక్చరర్ ఉద్యోగానికి పూర్తి వివరములతో దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి ఈ ప్రకటన వెలువడిన ఒక వారం రోజులలోగా అందునట్లు పంపవలెను.

ప్రిన్సిపాల్, కె.ఆర్.ఆర్. కళాశాల,
కోదాడ, నల్గొండ జిల్లా.

అర్హతలు:— 55 శాతం మార్కులకు తగ్గకుండా ఇంగ్లీషులో ఎం. ఏ. డిగ్రీ. సెక్రటరి, వి.వి.రమణి, కోదాడ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, కోదాడ బ్రాంచిపై డ్రా చేయబడిన రు.10/- లకు డ్రాఫ్టును దరఖాస్తుకు జతపర్చవలెను. [పె.కు.&పె.తె. లకు మినహాయింపబడినది] దరఖాస్తు కాపీని జిల్లా విద్యాశాఖాధికారి, నల్గొండ వారికి పంపవలెను.

వి. లక్ష్మీనారాయణరావు,
కరస్పాండెంట్.

కలం స్నేహితులు

ఉద్యోగ — వివాహ అన్వేషణకు వివరములకై 50 పై. సాంపు పంపండి. దేశసేవ కలం స్నేహితుల సంఘం, మగటపల్లి—533259. తూ.గో.జిల్లా.

ఏజెంట్లు కావలెను

రబ్బరు స్టాంపు ఆర్డరు ప్రచారానికై ఏజంట్లు కావలెను. కమిషన్ 40%

N. S. SUBRAMANIAN
38, South Usman Road Madras 17

పేరు మార్పు

నేను నాపేరు అనగా బోరుగడ్డ అంజనేయులు. ఆర్. ఎం. ఎస్. పార్టింగ్ అసిస్టెంట్, 'సై' డివిజన్, విజయవాడ—3గా బోరుగడ్డ సంస్కారిగా మార్చుకొనుచున్నాను.

ఇట్లు, బోరుగడ్డ అంజనేయులు.

సంకెళ్లు వేయకండి: గుజరాత్ మంత్రి ఆదేశం

గాంధినగరు, అక్టోబరు 25:

జాతీయ భద్రతా ఆర్డినెన్సు క్రింద అరెస్టయిన రాజకీయ కార్యకర్తలకు సంకెళ్లు వేయడం జరుగదని గుజరాత్ హోంమంత్రి శ్రీప్రబోధ్ రవల్ చెప్పారు.

జామీనుకు అర్హంకాని నేరాలు చేసినవారికి ఇదివరలో తీవ్ర నేరాలకు భిన్న అనుభవించిన వారికి చేసు ప్రవర్తన గల వారుగా గుర్తించబడిన వారికి మినహా తతిమ్మా సాధారణ అనుమానితులు ఎవరికి కూడా సంకెళ్లు వేయవద్దని పోలీసులకు పలుమార్లు ఇచ్చినట్లు తెలిపారు. పోలీస్ కస్టడీలో అనుమానితులపై హింసా కాండ గురించి ఉన్నత స్థాయి పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. అలాంటి సంఘటనలు జరుగ నివ్వరాదని కాన్స్టబుల్స్‌ను, ఇతరులను హెచ్చరించామన్నారు.

రష్యా విధానాలపై ఇటలీ పార్టీ నాయకుని తీవ్ర విమర్శ

బెర్లిన్, అక్టోబరు 25:

విదేశాంగ విధాన సమస్యలపై మాస్కోను ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గియులియానో ప్రాకాసి తీవ్రంగా విమర్శించారు. ఈయన ఇటాలియన్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కంట్రోల్ కమిషన్‌సభ్యుడు.

ఆఫ్గనిస్తాన్‌లో రష్యా జోక్యాన్ని, కంపూచియాపై వియత్నాం దాడిని ఆయన తీవ్రంగా విరసించారు. చైనా సోవియట్ సంధా నుంచి తప్పుకుని అమెరికాకు మిత్రదేశంగా మారిందని సోవియట్ సిద్ధాంత వేత్త బోరిస్‌పొనోమరోవ్ చేసిన ఆరోపణను ఖండించారు. ఈ సభకు హాజరుకాని సోదర పార్టీపై ఆరోపణ చేయడం అనుచితమని అన్నారు. విశాల ఉద్యమం సోవియట్ కూటమి వైపు మళ్లాలని ఇచ్చిన సలహాను తిరస్కరించారు. ఉద్యమ ఐక్యతను స్వతంత్ర ప్రతిపత్తిని గౌరవించడం అవసరమని విశదం చేశారు. ఇవే దానికి అవలంబిస్తున్న బలం అని వర్ణించారు.

116 పార్టీలు పాల్గొన్న మహాసభలో కొద్ది మంది మాస్కోను వ్యతిరేకించారు. ఈ సమావేశాలకు పాశ్చాత్య విలేఖరులను అనుమతించ లేదు.

కార్ల రాలీ: శేఖర్ మెహతా గెలుపు

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

హిమాలయన్ కార్ల రాలీలో కెన్యాకు చెందిన శేఖర్ మెహతా జట్టు గెలుపొందింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని నార్కండ్‌లో ముగిసిన ఈపోటీలో మెహతా, డ్రూన్ 212 మోటారు పాయింట్లు పొందారు.

పశ్చిమ జర్మనీకి చెందిన మహిళా జంట మరియన్నె హెూవనర్, ఆండర్‌సన్‌కు ద్వితీయ బహుమతి లభించింది.

ఈ రాలీలో గెలుపొందిన వారికి రు. 3 లక్షలు నగదు బహుమతి ఇస్తారు.

సంజయ్ ఆదర్శాలు పాటించాలని అంజయ్య హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25:

శ్రీ సంజయ్‌గాంధి సూచించిన ఐదు మార్గాల పథకం అమలు చేసి, శ్రీ సంజయ్ ఆదర్శాలు అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను ఉద్బోధించారు.

వివిధ జిల్లాల యువజన కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శాసనమండలి సభ్యుడు శ్రీ వి. హనుమంతరావు నాయకత్వంలో తనను కలుసుకున్నప్పుడు, రాష్ట్ర అభివృద్ధి కృషిలో నమైక్యంగా పాల్గొనవలసిందిగా ముఖ్యమంత్రి కోరారు.

ముఖ్యమంత్రి సలహా మేరకు, ఈనెల 25, 26 తేదీలలో కర్నూలులో జరగవలసిన రాజకీయ శిక్షణా శిబిరాన్ని వాయిదా వేశామని, ముఖ్యమంత్రిని సంప్రదించి, శిబిరం తేదీలు నిర్ణయిస్తామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీకాకుళం వరద బాధితులకు సహాయం చేయడానికి దుస్తులు, మందులు, వంట సామగ్రి తీసుకొని, యువజన కాంగ్రెస్ (ఐ) బృందం ఒకటి నగరంనుంచి శ్రీకాకుళం జిల్లా బయల్దేరి వెళ్లింది.

వారణాసి డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌కు స్వల్పప్రమాదం

మొరాదాబాదు, అక్టోబరు 25:

వారణాసి — డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ రైల్లోని మూడు బోగీలు పట్టాలు తప్పాయి. రైలు మొరాదాబాదు స్టేషను నుండి బయల్దేరిన కాస్సేపటికే ఈ ప్రమాదం జరిగింది.

ట్రంక్ మార్గాలలో అనగా మొరాదాబాదు— ఢిల్లీ, మొరాదాబాదు— షహరాన్‌పూర్ మార్గాలలో రైళ్ళ రాకపోకలకు కొంత సేపు అంతరాయం ఏర్పడింది.

ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడ లేదు.

4 వ తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గం

కరీంనగర్, అక్టోబరు 25:

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖకు 1980—82 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శ్రీ మహమ్మద్ అమీనుద్దీన్, అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీ ఎ. రాములు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రాజనర్సు, శ్రీ ఎం. మల్లయ్య, శ్రీ పి. కొమరయ్య, శ్రీ డి. గట్టయ్య, ప్రధానకార్యదర్శిగా, శ్రీ ఉస్మాన్‌బిన్ అలీ జాబ్రి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎస్. భూమయ్య, శ్రీ ఎం. మల్లయ్య, ప్రచార కార్యదర్శిగా శ్రీ ఆర్. రంగాచారి, ఆఫీస్ కార్యదర్శిగా శ్రీ బి. మల్లేశం, కోశాధికారిగా శ్రీ ఎం. కనకయ్య ఎన్నికయ్యారు. (హి.స.)

హైదరాబాదుటి వి.

ఆదివారం 26-10-80

'కలెక్టరు జానకి' నటీ నటులు—జమున, జగ్గయ్య, జయంతి, నాగభూషణం తదితరులు. డైరెక్టర్— ఎస్. ఎస్. బాలన్.

శ్రీ రామాంజనేయ స్వామి ఉపాసకులు ప్రసిద్ధ గాంచిన శ్రీ A.L.లక్ష్మీ నరసింహా చార్యులు జ్యోతిష్యపండితులు కర్నాటక.

మానవ జీవిత అదృష్ట ఫలితములు, కష్టనష్టములు, గృహవాస్తు, జలవాస్తు, వ్యాపారము, ఉద్యోగము, ప్రమోషన్, పరీక్షలు, వివాహములు, అసమాన విషయములు, గ్రహ బాధల కొరకై పైవారితో సంప్రదించండి : Phone : 57283

అడ్రసు : తిరుపతి బాలాజీ లాడ్జి. రూమ్ నెం. 37, జాంబాగ్, హైదరాబాద్.

పాస్‌పోర్టు—విదేశాలలో ఉద్యోగములు, ఇమిగ్రేషన్, కస్టమ్స్, సామానులు సరియు నోడల్ యొక్క టికెట్ బుకింగ్, సౌదీ అరేబియా ఎంబెస్సీ ఆఫీసులో వస్తా వేజులు అటెస్టేషన్— కొరకు అడ్రస్ C/o అయిపన్ సర్వీసెస్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, 3—4—495/5, బర్కత్‌పుర, హైదరాబాదు — 500027 వద్ద సంప్రదించండి.

రేడియో మెకానిజం

అతి తక్కువ కాలంలో మీ శక్తిని పెంచుకోండి. ఉద్యోగావకాశము ఉన్న రేడియో మెకానిజం నేర్పబడును. వివరాలకు: రు. 1 ఎం. ఒ. శాంతి రేడియో ఇన్‌స్టిట్యూట్, సీతారాంపురం, విజయవాడ. బి. ఒ. గాంధి చౌక్, ఖమ్మం.

అన్ని ఆటలు హౌస్‌ఫుల్!

కళాతపస్వి కె.విశ్వనాథ్ సింగపూర్‌లో Sankarabharanam కళాతపస్వి కె.విశ్వనాథ్ సంగీతం శంకరశాస్త్రి

ప్రభాత్ 70 ఎం ఎం
ఎ/సి (కాచిగూడ — హైదరాబాద్)
రోజు ఒక ఆట మాత్రమే
ఉదయం 11.30 గం. లకు
70 ఎం ఎం. తెరపై చూచి ఆనందించండి
సింగపూరు మరియు హాంగ్‌కాంగ్‌లో ఆసక్తి కల్గించే సరికొత్త పోకడలు మరియు సాంకేతికతతో కూడిన చిత్రం
—సూర్యా ఫిలింస్ రిలీజ

విజయదశమి నాడు 4 వ సంయుక్త వారం
రోజు 3 ఆటలు — 2—30 6—00 9—00



సుదర్శన్ 35 ఎం ఎం ఎ/సి హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
కాకతీయ 70 ఎం ఎం ఎ/సి వరంగల్ సత్యకి ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:— అన్ని థియేటర్లలోనూ రోజు ఉ. 11—00 గం. నుండి మ. 1.00 గంట వరకు. సా. 4.00 గంటల నుండి 5.30 గంటల ఎరకు కలదు.

అన్ని థియేటర్లలో అన్ని ఆటలు ఫుల్!!

న్యాయమార్గాలు, విధి విలాసాలతోకూడిన నటుత్వం గల ఫుల్ టైంతో కూడిన చిత్రమని అంటున్నారు. ఇద్దరు న్యాయాధికారుల ముఖాముఖి సంఘర్షణలు.

బే-రహమ్
నటవర్గం :—నంజీవ్‌కుమార్, సులక్షణ, శత్రుఘ్నసిన్హా, రీనారాయ్, ఐ. ఎస్. జోహర్, హెలన్, కేదార్‌ఖాన్.
ప్రారంభ ప్రదర్శన:
ప్రభాత్ 35 ఎం ఎం ఏ/సి
(కాచిగూడ—హైదరాబాద్)
వారమంతా నాలుగు ఆటలు
స్కైలైన్, సూరజ్, జియా, శోభన మరియు ఆనంద్

నేడు, 4 ఆటలు. 11—30, 2—30, 6—00 మరియు 9—00.

అడ్వాన్స్‌బుకింగ్ జోరుగా సాగుతుంది. ప్రభాత్ & స్కైలైన్: ఉ.11 నుండి మ. 1గం. సూరజ్: మ. 12 నుండి 2 గం. వరకు. శోభన ఉ. 11.30 నుండి మ. 1.30 వరకు. ఆనంద్: ఉ. 11 గం. నుండి 1 గం. వరకు. & 4 గం. నుండి సా. 6 గం. జియా ఆటల వేళలో.
—బి. ఆర్. ఫిల్మ్స్ రిలీజ

నేడే చూడండి! నేడే చూడండి!

వెంకటేశ 70 ఎం ఎం ఎ/సి హైదరాబాద్
రోజు ఒక ఆట ఉ. 11 గం.లకు. (రెగ్యులర్ షో రేట్లపై)
మీరా సైదాబాద్ 11.00, 2.30, 6.00 & 9.00
విజయలక్ష్మి అమీర్‌పేట 11.45, 3.15, 6.45 & 9.45
మనోహర్ సికింద్రాబాద్ 11.45, 3.00, 6.00 & 9.00
—సూర్యా ఫిల్మ్స్ రిలీజ

ADMISSIONS INTO
ACCOUTENCY CERTIFICATE COURSE

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారిచే నిర్వహింపబడు Accountency కోర్సునందు ప్రవేశమునకు విద్యార్థిని, విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. విద్యార్హత. S. S. C, Intere, P.U.C, Degree. Duration of the course 4 Months తెలుగు/ఇంగ్లీషులో యుండును. కేంద్రమువారిచే నిర్వహించబడు పరీక్షలలో First Rank వారికి Rs 100/— Second Rank వారికి Rs 50/— Merit Schlorship ఇవ్వబడును. Hostal కలదు. ఈ కోర్సు ఉత్తీర్ణులయిన వారికి ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ వారిచే సర్టిఫికెట్లు ఇవ్వబడును. అట్టివారు ప్రభుత్వ, ప్రయివేటుకార్యాలయంలో మరియు Banksలో అకౌంటెంట్లుగా, L.D.A. L. D.C లుగా ఉద్యోగము పొందవచ్చును. దరఖాస్తు ఫారం, వివరములకు 31.10.80 లోగా Rs. 2/—M.O. లేక స్వయముగా పొందవచ్చును.

Deccan Agro Technological Training Centre
West Marredpalley Secunderabad-26.

hudo

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
సాధనా బిల్డింగ్స్, హైదర్‌గూడ, హైదరాబాద్.

చిట్ టెండరు నోటీసు

No HUDA/DEV/8166/80 Dt. 16—10—1980

ఈ క్రింది పనులు చేయుటకు రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ/యాజమాన్యసంస్థలలో/ఏం ఇ. ఎస్. వగైరాలయందు తగిన తరగతిలో రిజిష్టరైవున్న కాంట్రాక్టర్లనుండి మరియు ఈ తరహా పనుల నిర్వహణలో తగిన అనుభవం గల్గివుండి ప్రఖ్యాతి గాంచివున్న సంస్థలనుండి ఎల్.ఎస్. కాంట్రాక్టుపై సీలు వేసిన టెండర్లు విడి విడిగా ఈ క్రింది సంతకందారునిచే ఈ కార్యాలయంలో 25—11—1980 మధ్యాహ్నం 2—30గంటల వరకూ తీసుకొనబడి అదే రోజు మధ్యాహ్నము 3—00 గంటలకు హాజరైవున్న టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	దరావత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు (తిరిగి యివ్వబడదు)	పని పూర్తికి గడువు
1.	ముస్కుమహల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వద్ద 78 ఎల్.ఐ.జి. గృహములు నిర్మించుట. దశ—I గ్రూపు—IV.	రు. 15,300	రు. 160	12 నెలలు
2.	ముస్కుమహల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌వద్ద 16 ఎం.ఐ.జి. మరియు 66 ఎల్. ఐ. జి. గృహముల నిర్మాణం—దశ—I, గ్రూప్ V.	18,600	160	12 నెలలు
3.	ముస్కుమహల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వద్ద 40 ఎం. ఐ. జి. గృహముల నిర్మాణం. దశ—I, గ్రూపు—II.	16,700	160	12 నెలల
4	మెహదీపట్నంవద్ద హుడా ఉద్యోగుల కొరకై 30 ఎం. ఐ. జి. మరియు 20 ఎల్. ఐ. జి. గృహాల నిర్మాణం.	13,200	160	12 నెలలు

1 టెండరు డాక్యుమెంట్లు సప్లయికొరకు దరఖాస్తులు చీఫ్‌ఇంజినీర్, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడ, హైదరాబాదు అను చిరునామాకు పంపవలెను. వాటితోపాటు టెండరు షెడ్యూలు ఖరీదుకు చైన్ చైర్మన్, హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడా, హైదరాబాద్ పేర్న ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టునుపొంది జతపర్చి వీరికి 10—11—1980నాడు లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. టెండరు డాక్యుమెంట్ల అదనపు నకళ్లను సెట్టు 1 కి రు. 100 లకు పొందవచ్చును.

2 టెండరు డాక్యుమెంట్లు చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయము, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడా, హైదరాబాదులో తేది: 12—11—1980 నుండి 17—11—1980 వరకు ఏ పని దినమునైనా అమ్మకమునకు లభించును.

3 ధరావత్తు సొమ్మును చైన్‌చైర్మన్, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాదు పేర్న ఏదేని షెడ్యూలు బ్యాంకుపై పొందిన డిమాండు డ్రాఫ్టురూపంలో చెల్లించవలెను అదనపు ధరావత్తు సొమ్ముకింద పని విలువలో 1 శాతం సొమ్మును హుడా ఉద్యోగస్థ రూపంలో అగ్రిమెంటు సమయంలో చెల్లించవలెను.

4 టెండరు డాక్యుమెంట్లకై పంపు దరఖాస్తులతోపాటు యీ క్రింది సమాచారము జతపరిచి పంపవలయును.

1. రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ/ప్రభుత్వ యాజమాన్యసంస్థలు మరియు కార్పొరేషన్లలో తగిన తరగతిలో కాంట్రాక్టరుగా రిజిష్టరైవున్నట్లు తెలుపు నిదర్శన పత్రము నకలు.
2. గత మూడేండ్ల కాలంలో అయా ఇంజనీరు ఇన్‌చార్జిచే సర్టిఫై చేయబడి నిర్వహించి వున్న పనుల జాబితా.

5. ఏ కారణం చూపకుండా ఏదేని లేక అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం చీఫ్ ఇంజనీరుకు గలదు.

(సం) బి. సుబ్బరామయ్య
చీఫ్ ఇంజనీర్, హుడా

D1PR No.1171/C3/Advt-II/80

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)

టెండరు నోటీసు

హైదరాబాద్ రీజియన్‌లోని యీ క్రిందిమార్గాలలో 1980—81 సం.లో మార్గము ప్రారంభించు తేదీ మొదలుకొని ఒక యేడాదిపాటు పాలను రవాణా చేయుటకై ప్రయివేటు రవాణా కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకదారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	మార్గం పేరు	రామ పోను మార్గం దూరం
1.	గజ్వేల్—సిద్దిపేట	175 కి.మీటర్లు
2.	గజ్వేలు—భువనగిరి	120 "
3.	గజ్వేలు—శాంతినగర్	160 "
4.	కల్వకుర్తి—జెడ్చర్ల	125 "
5.	కడ్తల్—ఇబ్రహింపట్నం	160 "
6.	కడ్తల్—ఇర్విన్	110 "
7.	కడ్తల్—తల్కొండపల్లి	105 "
8.	మెహబూబ్‌నగర్—నారాయణ్‌పేట	160 "

ఒక్కొక్క మార్గమునకు రు. 20—95 లను (అమ్మకం పన్నుచేరి) మానేజింగ్ డైరెక్టర్, ఏ. పి. డయరీ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్‌వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించి యీ క్రింది తేదీలయందు ఉ. 9—30 గం. మరియు 5 గం. మధ్య స్పెసిఫికేషన్లతోపాటుగా టెండరు షెడ్యూలులు పొందవచ్చును. దరావత్తు సొమ్మునకు సంబంధించి, సర్దుబాటు చేసికోవలసిందిగా కోరు అభ్యర్థనలు అంగీకరించబడవు.

1. టెండరు షెడ్యూలు అమ్మకపు తేదీ — 1980 నవంబర్ 10 మరియు 11 వ తేదీ మ. 1—30 వరకు.
2. భర్తీ చేసిన టెండరు షెడ్యూలులు అందుకొనబడు ఆఖరు తేదీ — 1980 నవంబర్ 11. మ. 2 గం.
3. టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో టెండర్లు తెరువబడు తేదీ— — 1980 నవంబరు 11 నాడు సా. 4 గం. లకు.
4. ధరావత్తు — ఒక్కొక్క ప్రయివేటు రవాణా కాంట్రాక్టరు ప్రతిమార్గమునకు రు. 5000 — లను మానేజింగ్ డైరెక్టర్ ఏ.పి.డి.డి.సి. లిమిటెడ్, హైదరాబాద్‌వారిపేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో టెండరునకు జత పర్చి పంపవలెను.

ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా తిరస్కరించు అధికారం రీజినల్ మానేజర్, ఏ. పి. డి.డి.సి. లిమిటెడ్, హైదరాబాద్‌వారు కల్గి యున్నారు.

వాహనంయొక్క తయారి 10 యేండ్ల పాతదై యుండరాదు. వాహనంనకు తాను స్వంతదారుడైనట్లు టెండరుదారుడు రుజువును చూపవలెను.

టెండరు షెడ్యూలునందు కెపాసిటీ మరియు టెండరుదారుని చిరునామా వ్రాయని పక్షంలో పరిశీలింపబడదు. టెండరుదారుడు టెండరుచేసిన రేట్లతో పాటుగా రు. 30,000 లకు విలువగల సాల్వెన్సీ సరి ఫికేటు కల్గి యుండవలెను. రెండు ట్రిప్పులకు చేరి రేటు తెలుపవలెను.

ఇతర వివరాలు రీజినల్ మానేజర్, ఏ.పి. డి.డి.సి. లిమిటెడ్, హైదరాబాద్‌వారి కార్యాలయంలో స్వయంగాగాని, లేదా పోన్ నం. 37542 పైన గని తెలిసికొనవచ్చును.

(సం) కె. వి. పిచ్చయ్య,
రీజినల్ మానేజర్,
ఏ. పి. డి.డి.డి. లిమిటెడ్,
హైదరాబాదు.

D1PR No. 1164/C3/Advt-II/80

పుస్తకములు

1. గ్రామ మునసులు పరీక్షా దర్పణము 1,2 భాగములు వెల : రు. 12.00
2. గ్రామ కరణముల పరీక్షా దర్పణము 1, 2 భాగములు వెల : రు. 10.00
3. కరణాల జంత్రి వెల రు. 5.00

అడ్వాన్సుతో ఆర్డరు వ్రాయగలరు.
బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు—1.

కావలెను

తమ ప్రాంతాలలో షర్టింగ్ / సూటింగ్స్ కొరకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు (స్త్రీలు లేదా పురుషులు) కావలెను. నెలకు రు.800 వస్త్ర కమీషన్ & టి.వి. ఇవ్వబడును మధ్యతరగతి ఉత్తీర్ణులుకూడ దరఖాస్తు చేయవచ్చును. హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాయండి.

Shabnam Traders. P.B.No.2828
New Delhi-110060 (A.P.)

20 వ సంయుక్త వారం

రోజు ఒక ఆట మాత్రమే
శాంతి ఎ/సి ఉ. 11—30 గం.కు
అజంతా ఉ. 11—00 గం.లకు
బాలాజీ జగిత్యాల రాధాకృష్ణ మహబూబ్‌నగర్
భారత్ కరీంనగర్ నటరాజ్ మిర్యాలగూడ
— సూర్యా ఫిలిం రిలీజ

మద్రాస్ రేస్ క్లబ్

మద్రాసు రేసులు 1980-81 — ఇన్విటేషన్ కప్ ఇయర్

ఫిక్సర్స్: నవంబరు 1980 : 2, 9, 16, 22&30.
డిసెంబరు 1980 : 7, 12, 21, 25&28.
జనవరి 1981 : 1, 3, 13, 14, 18, 23&26
ఫిబ్రవరి 1981 : 1, 8, 15&22.
మార్చి 1981 : 1, 7, 8, 14, 15, 20, 22, 28&29

(మద్రాసు అక్షన్ సేల్ 1981 — జనవరి : 15, 16&17.)

ముఖ్యమైన రేసుల తేదీలు ఈ క్రింద యివ్వబడినది.

సౌత్ ఇండియా 1000 గినీస్ — ఆదివారం 7 డిసెంబరు 1980
సౌత్ ఇండియా 2000 గినీస్ — ఆదివారం 21 డిసెంబరు 1980
సౌత్ ఇండియా వోక్స్ — గురువారం, 1 జనవరి 1981
సౌత్ ఇండియా డెర్బీ — బుధవారం, 14 జనవరి 1981
సౌత్ ఇండియా సెంట్ లెగర్ — ఆదివారం, 8 ఫిబ్రవరి 1981
ది స్ప్రింటర్స్ కప్ — శనివారం, 7 మార్చి 1981
ది ఇండియన్ టర్ఫ్ ఇన్విటేషన్ కప్ — ఆదివారం, 8 మార్చి 1981

రోజా ప్రవేశపు రేట్లు: (పాస్సు, సర్‌చార్జి కలుపుకొని) అన్ని రోజులు: పురుషులు ఎన్‌క్లోజర్ — I రు. 8.00, స్త్రీలు రు. 6.00; ఎన్‌క్లోజర్ — II అందరికి రు. 3.00

12 సం. లు అ

శాతవాహనుల కాలంనాటికే వ్యావహారిక భాషగా తెలుగు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, అక్టోబరు 25:

శాతవాహనుల కాలంలో వాడుక భాష ప్రాకృతం - అయినప్పటికీ, ఆకాలం నాటి నాణెములపై తెలుగు పదాలు ఉండడాన్ని బట్టి అప్పటికే తెలుగు భాష బాగా ప్రచారంలో ఉండేదని రూఢిగా తెలుస్తుంది.

శాతవాహనుల కాలంలో సీసము, రాగి, రెండు నాణములు చెలామణిలో ఉండేవి. ఆకాలంలో బంగారు నాణములు కూడా ఉండి ఉండవచ్చు గానీ, అవి అంతవరకు పురావస్తు శాఖ వారికి లభ్యం కాలేదు. పై మూడు లోహాలకు చెందిన కొన్ని వేల నాణములు దొరికాయి. అయితే శాతవాహనులతో సమకాలీనులైన రోమనుల బంగారు నాణములు లభ్యమయ్యాయి.

శాతవాహనుల నాటి రెండు నాణములకు నిక్షిప్తస్థానం ఉంది. ఈ నాణాలపై క్షత్రపులబొమ్మలుముద్రింపబడ్డాయి. శాతవాహనుల కాలంలో 30 మంది క్షత్రపులు ఉన్నప్పటికీ, ఆరుగురు క్షత్రపులు బొమ్మలు గల నాణములు ఆంధ్రప్రదేశ్, విదర్భ, తమిళనాడులలో దొరికినట్లు పురాతత్వశాఖ కమిషనర్ శ్రీ పి. సీతాపతి, ప్రధాన సాంకేతిక అధికారి డాక్టర్ వి. వి. కృష్ణశాస్త్రి తెలియజేశారు. ఈ నాణములు గౌతమీపుత్ర శాతకర్ణి అనగా క్రీ. శ. 1వ శతాబ్దం నుండి తరువాత కాలానికి చెందినవి. గౌతమీపుత్ర శాతకర్ణి నాణములలో రాజు యొక్క బొమ్మ అందంగాను, భుజాలపై వ్రేలాడే కుండలాలతో ఉండి, వెనుకభాగాన బాట్టు మడి వేసుకున్నట్లు కనిపిస్తుంది.

కరీంనగర్ జిల్లాలోని ధూళికట్ట త్రవ్వకాలలో ఇటీవల శాతవాహన రాజైన శ్రీపులుమావి బొమ్మగల ఒక రెండు నాణం దొరికింది.

ఇది ఇలా వుండగా, బిర్లా పురావస్తు సాంస్కృతిక పరిశోధనాసంస్థలో ఉన్న వాసిష్ఠీపుత్ర పులుమావిబొమ్మగల శాతవాహనుల నాటి మూడు రెండి నాణములపై రాష్ట్రపురావస్తుశాఖ పరిశోధన జరుపుతోంది. వీటిలో ఒక నాణంపై వెనుకభాగాన ఆరు ఆర్చీలు కలిగిన కొండ, దానిపైన చంద్ర వంక ఉండి, దిగువ భాగంలో నది ప్రవహించే బొమ్మ ఉంది. ఎడమవైపు నాలుగు చక్రాలు కలిగిన ఉజ్జయిని గుర్తు ఉంది.

ఒక నాణంపై "సిరివులుమాలిస, నాసికియపుతస,, అని ఒక వైపు, మరో వైపు "అతపహుకు వాహిత" అని బ్రాహ్మీ లిపిలో వ్రాసి ఉంది.

ఈ మూడు రెండి నాణములు బరువు 1.870 గ్రాములు, 1.826 గ్రాములు, 1.495 గ్రాములు ఉండగా, వాటి వ్యాసం వరుసగా 1.5 సెంటీమీటర్లు, 1.6 సెం.మీ., 1.6 సెం. మీటర్లు ఉన్నాయి.

శాతవాహనుల కాలంలో ప్రాకృతం లేదా పాలీ భాష వాడుకలో ఉండేది. వారి శాసనాలు అన్నీ ప్రాకృతంలోనే బ్రాహ్మీ లిపిలో వ్రాయబడ్డాయి. ఈ నాణములపై కనిపించే భాష కూడా ప్రాకృతం అయినప్పటికీ, కొన్ని తెలుగు పదాలు ఉండడాన్ని బట్టి శాతవాహనుల కాలం నాటికే తెలుగు భాష ప్రచారంలో ఉండేదని రూఢిగా తెలుస్తున్నట్లు పై అధికారులు తెలియజేశారు.

రంగారెడ్డి జిల్లాలోని కీసరగుట్ట త్రవ్వకాలలో బ్రాహ్మీ లిపిలో వ్రాయబడిన తెలుగు శాసనాలు బయటపడడం చేత శాతవాహనుల కాలం నాటి సాంప్రదాయం విస్మరించకుండినుల కాలంలో కూడా కొనసాగిందని చెప్పవచ్చునని ఆ అధికారులు వివరించారు.

మసీదు క్రింద ఆయుధాల ఫాక్టరీ; 15000 బాంబుల పట్టివేత

లక్నో, అక్టోబరు 25:

లక్నో పాతబస్తీలోని ఒక మసీదు కింద భూగర్భంలో కల ఒక ఫాక్టరీపై పోలీసులు శనివారంనాడు దాడి చేసి దాదాపు 15 వేల బాంబులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆంబుదుగురిని అరెస్టు చేశారు.

భూగర్భ ఫాక్టరీ నుండి రెండు బాంబులు కొనుగోలు చేసిన యిద్దరు యువకులు వాటిని తీసుకొని వెళ్తుంటగా దారిలో ప్రమాదవశాత్తు అవి పేలటంతో పోలీసులకు వారి నుండి ఈ ఫాక్టరీకి సంబంధించిన అతూకీ అందింది.

ఈ బాంబులు ఇటీవల మొరాదాబాద్, అలీఘర్‌లలో జరిగిన దవర్జన్య సంఘటనలలో వినియోగించబడిన బాంబుల లాంటివే నని పోలీసులు వెల్లడించారు.

మసీదు క్రింద గల ఫాక్టరీనుండి బాంబులు కొనుగోలు చేసిన ఇద్దరు యువకులూ పేలుడు కారణంగా గాయపడ్డారు. ఆస్థితిలో వారు రహస్య ఫాక్టరీని గురించి సమాచారాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వెంటనే ఫాక్టరీపై దాడి చేసి అంబుదుగురిని పట్టుకున్నారు. అయితే ఈ ముఠాలోని ప్రధాన వ్యక్తి మాత్రం పారిపోయాడు. అతడు పాత నేరస్థుడని చౌక్ పోలీసు స్టేషన్ ఆఫీసర్ శ్రీ డి. ఎన్. దూబే వెల్లడించారు. సీనియర్ పోలీసు అధికారులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పేలుడు వల్ల గాయపడి స్థానిక హాస్పిటల్‌లో చేర్చబడిన ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తున్నది.



పాతబస్తీలో జరిగిన బహిరంగసభలో బి. జె. పి. అధ్యక్షుడు వాజ్‌పేయీకి నగర బి. జె. పి. అధ్యక్షురాలు శ్రీమతి కుముదినీనాయక్ చార్మినార్ నమూనాను అందచేశారు.

లక్నో జర్నలిస్టుకు కత్తిపోట్లు

లక్నో, అక్టోబరు 25:

స్థానిక పత్రికా విలేఖరి డా. సదాశివ ద్వివేదీని రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌వద్ద శుక్రవారంనాడు ఎవరో పొడిచి గాయపరిచారు. పోలీసులు ఈ సంగతి తెలియచేశారు.

గాయపరచిన వారెవరో ఇంకా తెలియలేదని, వారికోసం వెదుకుతున్నామని వారన్నారు.

డా. ద్వివేదీకి చాలా గాయాలైనాయని, అయితే ప్రాణాపాయమేమీ లేదని ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యులు చెప్పారు.

విగ్రహాల స్వాధీనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:

స్థానిక అంతర్ రాష్ట్ర బస్సు స్టేషన్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి వారి దగ్గరనుండి అమూల్యమైన విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు పరూభాబాద్ జిల్లాలోని ఒక గ్రామం నివాసస్థులు.

పోలీసుల కథనం ప్రకారం వీరు ఈ విగ్రహాలను దొంగ రవాణా కోసంగా తీసుకు వెళుతున్నారు. (హి. సే.)

ఎయిర్‌లైన్స్ వర్క్‌షాప్ ఎత్తివేత: 60 మంది లెజిసేటర్ల ఆందోళన

హైదరాబాద్, అక్టోబరు 25:

అప్రో విమానాలప్లానే బోయింగ్‌లను ప్రవేశపెడుతున్నందున హైదరాబాద్‌లో ఇండియన్ ఎయిర్ లైన్స్ ఇంజినీరింగ్ వర్క్స్ షాపును ఎత్తివేయకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పగలనని ఈ విషయంలో తాము తక్షణంచేయకుండా కృషి చేయగలమని లెజిస్లేటర్లకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య హామీ ఇచ్చారు.

పార్లమెంట్‌సభ్యుడు శ్రీ ఎన్. మల్లయ్య, నాగర్‌కర్నూల్ శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దన్ రెడ్డి నాయకత్వాన అరవయి మంది లెజిస్లేటరు నేటి ఉదయం ముఖ్యమంత్రి అంజయ్యతో కలిసి హైదరాబాదులోని ఈ వర్క్స్ షాప్‌ను ఎత్తివేయకుండా చూడాలని కోరారు. అప్రో విమానాల రద్దుతో ఈ వర్క్‌షాప్ కూడా రద్దు కాగలదనీ, అయితే ఇది జరగకుండా ఈ వర్క్‌షాప్‌కు ప్రత్యామ్నాయంగా పనులను అప్పగించాలనీ ప్రతినిధివర్గం కోరింది. ప్రస్తుతం ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాదులలో అప్రో విమానాలకు వర్క్‌షాపులు ఉన్నాయి. తక్కిన మూడింటినీ ఉంచడమే కాకుండా అభివృద్ధి కూడా తలపెట్టి ఒక్క హైదరాబాదులోని వర్క్‌షాపును మాత్రం ఎత్తివేయడం అన్యాయమనీ, అసమంజసమనీ జరిగితే రాష్ట్రంలో ఉద్యోగవకాశాలు బాగా దెబ్బతింటాయనీ, ప్రస్తుతం ఈ వర్క్‌షాప్‌లో 1500 మంది వరకు ఉద్యోగులు ఉన్నారనీ వీరు వివరించారు. దక్షిణ భారత దేశంలో ఉన్న వర్క్‌షాప్ ఇది ఒక్కటేకాగా, దీనిని కూడా ఎత్తివేయడం దక్షిణాదివట్ల ఇండియన్ ఎయిర్ లైన్స్ పనితీరుల్లో ప్రేమ చూపినట్టే కాగలదనీ, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎంతమాత్రం సహించరాదనీ వీరు ముఖ్యమంత్రిని గట్టిగా కోరారు. అప్రో విమానాలు రద్దు చేసినంతలో వర్క్‌షాప్‌ను ఎత్తివేయ నవసరం లేదనీ, దీనిని బోయింగ్ విమానాలకు కూడా వినియోగించుకోవచ్చుననీ వీరు తెలిపారు.

హైదరాబాదులో ఈ వర్క్‌షాప్‌ను ఉంచడానికి కర్ణాటక పార్లమెంట సభ్యుడు లక్కప్ప, తమిళనాడు రాజ్యసభ సభ్యుడు శ్రీ ఆర్. మోహనరంగం మీడా సమర్థిస్తున్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :— ప్రేమలేఖలు—కిసోర్ సినిమా, చిత్రాణి, సత్యం70, కమల్, శ్రీదేవి, రీగల్, సంగీత్, పిక్చర్ పాలెస్. మంగళగౌరి—సంగం, మేనత్త కూతురు — మీనా. నిజయలక్ష్మి, మనోహర్. రాముడు సరుతరాముడు— వెంకట రమణ70, పారడైజ్ కొడలొస్తున్నారు జాగ్రత్త — వెంకటేశ్, అజంతా. పిల్లబమీందార్—సుభాష్, అంజలి. హరేకృష్ణ హారోరామా—బసంత్. సీతారాములు —సుదర్శన్ 70. బండోడు గుండమ్మ—సంధ్య 70, రాజేశ్వర్. రామాయణంలో పిడకలవేట—శాంతి. గోపాలరావుగారి అమ్మాయి—సుదర్శన్ 35, అలంకార్. భక్త శిరియాళ—సాగర్. బెబ్బులి—స్వామి. గయ్యాళి గంగమ్మ—అప్పర. శంకరాభరణం—నర్తకి. కేటుగాడు—బాలాజీ. కిలాడి కృష్ణుడు —జగత్. చుట్టాలున్నారు జాగ్రత్త—శారద.

హింది :— జేరహాప్ —ప్రభాత్ 35, స్కైలైన్, సూరజ, జియా, శోభన, ఆనంద్. నీయత్—జమ్మద్. షెయద్—ఫర్‌హాన్70. మధుమతి—దిల్‌షాద్, సుధా దోస్తానా — ప్రభాత్ 70, విక్రాంతి, అల్కా, రాప్, శామ్ ప్రశాంత్.లూట్‌మార్—రాయల్, ఆశా, నటరాజ. క్రి420—షహిన్ 35, కర్ — సంతోష్70. పాడిన్ పాష్‌కే—సప్న 35. ఖుర్బాని— మినర్వా. ఏక్‌బార్‌ఫిర్—రామకృష్ణ 35. ఫిర్‌వహాత్—నవ్‌రంగ్. ఆనంద్—మినీ పాలెస్. ఏజెంట్ వినోద్—ప్రకాష్. సావన్ కో ఆనేదో—అంబ.నుజబూర్—తారకరామా. పర్వరిష్—శేష్‌మహల్. తోడీసీ జేవఫా — రామకృష్ణ 70, మంజు. బి హెచ్ పేబెహ్రా — సత్య హత్యరా—కల్పన. జహానరా—అశోక్.

ఇంగ్లీషు:— ఎస్కేప్ ఫ్రమ్ జహ్రేన్—ప్లాజా, డెత్ డైమన్‌షన్ — సంగీత్. దిస్నైట్ హా లవ్‌డ్‌మీ — లిబర్టీ. "గన్ నోల్" —టివోలి. షి—శ్రీనివాస—35.

మలయాళం:— ది రేస్—శ్రీలాండ్. అర్ధరాత్రి అనుభవం—లైట్‌హవుస్.

ఉదయం సినిమాలు

తెలుగు :— మనిషి కూతురు—వెంకటేశ 70. మా భూమి— సుదర్శన్ 35. సింగపూర్‌లో కిలాడీలు — ప్రభాత్ 70. అప్పదమ్ముల సవాల్—బసంత్. కొంటెమొగుడు పెంకి పెళ్ళాం— విక్రాంతి. గూటిలోని రామచిలక—పారడైజ్. శ్రీవేంకటేశ్వరవైభవం—ప్రకాష్. జమీందార్—సుదర్శన్ 70. మదన మంజరి—శాంతి, అజంతా. రామాయణంలో పిడకలవేట—నటరాజ, భక్త శిరియాళ. సంధ్య 70. రాజేశ్వర్. శాంతి—ప్రశాంత్, మంగళగౌరి— వెంకటరమణ 70, అంజలి. శంకరాభరణం—మంజు. చుట్టాలున్నారు జాగ్రత్త—సంగం. బండోడు గుండమ్మ — లత. మాదైవం—బాలాజీ. గురు—సుభాష్. పాండురంగమహాత్మ్యం—కల్పన. భక్త పోతన—కమల్.

హింది :— గోల్‌మాల్—లిబర్టీ. ఎగ్రిమెంట్ షహీన్35. బిన్‌మాంగే బచ్చే—సంగీత్ తరాలా—రాయల్ దామాద్—జమ్మద్.షెయద్—ఫర్‌హాన్70. ఫరిస్తా ఏఖాతిల్—దిల్‌షాద్. మహాబద్మాష్—నవ్‌రంగ్. నయ్యా—సన్న35. సితారా—సంతోష్70.

ఇంగ్లీషు : ఎట్ హెవన్స్ ఎమాంగ్ ట్రీస్ జర్స్—శ్రీనివాస 35. డిడచెస్ అండ్ డిడర్ట్ వాటర్ పాక్స్—సంగీత్.

తమిళం:— కబ్లుక్కుల్ యారుమ్—ప్లాజా, స్టెర్లింగ్ 35. త్రిశూలం—మినర్వా

కన్నడ : ధర్మతరా—సాగర్.

మరాఠీ :— జానకి—అశోక్.

మళయాళం :— ది రేస్—మినీ పాలెస్.

కర్నూలు జిల్లాలో దుర్భిక్ష నివారణకు తక్షణ చర్యలు: విజయ భాస్కరరెడ్డి విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబరు 25

ఆలూరు, పత్తికొండ, ద్రోణాచలంలోను, ఆదోని, కర్నూలు తాలూకాలలోని కొన్ని ప్రాంతాలలోను తీవ్ర దుర్భిక్షం ఏర్పడిందని కనుక తక్షణ సహాయ చర్యలు గైకొనాలని ఎం. పి. శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"గ్రామాలలో త్రాగునీటి కొరత ఏర్పడింది. బావులు ఎండిపోయాయి. పశుగ్రాసం నష్టాలు చేయాలి. ఋణాల వసూళ్లు, వాయిదా చేయాలి. ఇనికి ఆహారం పథకం వెంటనే ప్రారంభించాలి. ఎమ్మిగనూరు ఆదోని, కోడుమూరు, కర్నూలు తాలూకాలలో కె. సి. కెనాల్ క్రింద గల కొన్ని ప్రాంతాలలో మెట్ట పంటలు ఎండిపోయాయి. పంటలకు తెగుళ్లు వ్యాపించాయి. మూడు సెలలుగా వర్షాలు లేవు. కనుక యుద్ధ ప్రాతిపదికన్నా సహాయ చర్యలు ప్రారంభించాలి. ఇప్పుడు కేటాయించిన రు. 25 లక్షలు చాలదు. కేంద్రం ఒక ప్రత్యేక బృందాన్ని పంపాలి. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య లక్షణంగా చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాను.

కొడ్డిపల్లి, కర్నూలులో జానియరు కళాశాలల స్థాపనకు దాతలు ముందుకు వచ్చారు. వాటికి మంజూరు నివ్వాలి" అని శ్రీ విజయభాస్కరరెడ్డి తమ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయానికి ప్రశంస

కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువు బత్తెం మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి "జర్నా జాయింటు కన్సిల్ ఆఫ్ అసోసియేషన్స్" కన్వీనరు శ్రీ లంబోదరం తమ కృతజ్ఞత ప్రకటించారు. ధరల పెరుగుదల నిరోధించాలని, బోనసు ఇవ్వాలని, వేతన సవరణ సంఘం నియమించాలని, కంటింజెంట్ ఉద్యోగులను 4వ తరగతి సిబ్బందిగా గుర్తించాలని కోరారు. యూనివర్సిటీ స్థాయి వరకు ఉచిత విద్య బోధనా సౌకర్యం కల్పించాలని వర్కర్ ఫ్రెండ్స్, ప్రవర్తన నియమావళి రద్దు పరచాలని సూచించారు.

అంజయ్యకు సీటు: కర్నూలు ఎం. ఎల్. ఎ సంసిద్ధత

కర్నూలు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేసేందుకుగాను శ్రీ అంజయ్యకు సీటు కల్పించే నిమిత్తం తాము రాజీనామా సమర్పించినట్లు శాసనసభ్యుడు శ్రీ మహమద్ ఇబ్రహీంఖాన్ వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని అసిస్టెంట్ న్యాయవాద సంఘం అధ్యక్షులు శ్రీ రామకృష్ణరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఎల్లయ్య తదితరులు హర్షించారు.

షోరూం ప్రారంభోత్సవం

శ్రీవేంకటేశ్వర ఆటో కార్పొరేషన్ వారి విడిభాగాల షెడ్డుకును, నిర్వహణ కార్యాలయానికీ, షోరూంకు శ్రీ మదన్ అగర్వాల్ ప్రారంభోత్సవం గావించారు. ఎస్వార్ స్ సంస్థ ఉత్పత్తుల ప్రత్యేకత, నాణ్యం గురించి అయన వివరించారు. బాయింట్ కలెక్టరు శ్రీ పాండురంగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ రామదాసు స్వాగత మిచ్చారు. సీనియర్ సీమియర్ కారు, మోపెడ్స్,స్కూటర్ పార్ట్ ట్రాక్టరు భాగాదారులకు బట్వాడా చేయబడ్డాయి.

చెరువు బెళగల్‌లో హత్య

కర్నూలు తాలూకా చెరువు బెళగల్ గ్రామంలో దనరా పండుగ సందర్భంగా బరువు ఎత్తు పోటీలలో తగాదా రేగి రెండు వర్గాలు దొమ్మీకి దిగాయి. పెద్దరాముడును బల్లెముతో పొడిచి చంపారు. మరో ముగ్గురు గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

శాంతి భద్రతలు

బనగానపల్లె తాలూకాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నవని, యువజన కాంగ్రెసు(ఇం) కార్యకర్తలను బెదరించడం జరుగుతోందని శ్రీ ఎస్. రషీద్‌బిన్ మహమద్ దేశ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యకు సమర్పించిన మహజరులో తెలిపారు. మట్కా జూదం, నల్లధనం వ్యాపారం పల్లెలకు ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపించిందని విమర్శించారు. విద్యార్థులు హింసను విడనాడి సోషలిజం, సెక్యులరిజం, కోసం శాంతియుత మార్గాలు పాటించాలని కోరారు.

ఆత్మకూరు-చేటుకూరు బస్సుసర్వీస్ ప్రారంభం

'పల్లె పల్లెకూ బస్ పథకంలో భాగంగా ఆత్మకూరు నుండి నందికోట్కూరు తాలూకాలో మారుమూల గ్రామమైన చేటుకూరుకు ఆర్. టి. సి. వారు బస్సును నడుపుతున్నారు. ఈ రూటులో నడిచే బస్సును ఒక ప్రైవేట్ యజమాని నుండి అద్దెకు తీసుకున్నట్లుగా ఆత్మకూరు డి. ఎం. శ్రీ నాగరాజరావు తెలిపారు.

ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ సివిల్ సర్జన్ శ్రీ ఆంజనేయులు ప్రారంభోత్సవం చేశారు.

దారి దోపిడి

కర్నూలు టెలిగ్రాఫ్ ట్రాఫిక్ కార్యాలయానికి చెందిన శ్రీ జగన్నాథం దనరా పండుగకోసం దుపాడు గ్రామానికి వెళుతుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దారిలో అటకాయించి బంగారు ఉంగరం, రు. 350 నగదు, కొత్తదుస్తులు దోచుకొని పారిపోయినట్లు తాలూకా పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. దొంగలతో ఘర్షణపడినందువలన శ్రీ జగన్నాథం కుడిచేతి రెండు వేళ్లు నుజ్జు కల్పించాలని, ప్రతి తాలూకాలో సంక్షేమ మతి గృహాలు నిర్మించాలని కోరుతూ సమావేశంలో సభ్యులు తీర్మానించారు.

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ జి. కె. భూపన్న ఉపాధ్యక్షుడు : శ్రీ బాలన్న, ప్రధాన కార్యదర్శి : శ్రీ ఇ. జేమన్న, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుంకన్న, కోశాధికారి: శ్రీ జి. పారయణ, సహవస్త్రపక కార్యదర్శులు : శ్రీ బాలన్న, శ్రీ జె. రమణప్ప.

యాదవ మహాజన సంఘం వార్షికోత్సవం

నందికొట్కూరు తాలూకా యాదవ మహాజన సంఘం ద్వితీయ వార్షికోత్సవం శ్రీ బాలన్న అధ్యక్షతన జరిగింది. శ్రీ జి. కె. జవన్న సభను ప్రారంభించారు.

యాదవులకు గృహనివతి కల్పించాలని, బాలబాలికలకు పూర్తిగా ఉచిత విద్యాసౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి తాలూకాలో సంక్షేమ మతి గృహాలు నిర్మించాలని కోరుతూ సమావేశంలో సభ్యులు తీర్మానించారు.

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ జి. కె. జవన్న ఉపాధ్యక్షుడు : శ్రీ బాలన్న, ప్రధాన కార్యదర్శి : శ్రీ ఇ. జేమన్న, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుంకన్న, కోశాధికారి: శ్రీ జి. పారయణ, సహవస్త్రపక కార్యదర్శులు : శ్రీ బాలన్న, శ్రీ జె. రమణప్ప.

చిన్నకార్ల ఉత్పత్తికి ప్రైవేటు కంపెనీల సహకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 25 :

ప్రభుత్వరంగంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే 'ప్రజల కారు'ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ ప్రాజెక్టుకు సహాయం చేయడానికి సాంకేతిక వివరాలు, షరతులను తెలియజేయవలసిందిగా చిన్నకార్లను ఉత్పత్తి చేసే రెండు ప్రైవేటు కంపెనీలను కోరడమైంది. ఒక్క కార్లకు సంబంధించిన వివరాలు మాత్రమే కాకుండా తేలికరకం, బరువైన అనేక వాణిజ్య శకటాలకు సంబంధించిన వివరాలను కూడా అందజేయాలని కోరినట్లు పరిశ్రమల మంత్రి డాక్టర్ చరన్‌జిత్ చనానా విలేఖరులకు చెప్పారు.

ఈ వారం ప్రారంభంలో డాక్టర్ చనానా ఫ్రాన్సు సందర్శించినప్పుడు రెనాల్ట్ పూగాట్ కంపెనీలతో విస్తృతమైన చర్చలు జరిపారు. ఇతర దేశాల కార్ల కంపెనీలతో కూడా ఇటువంటి చర్చలు జరిపే అవకాశం లేకపోలేదని ఆయన చెప్పారు.

విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ చిన్నకారు ప్రాజెక్టు గిట్టుబాటుగా ఉండాలంటే ఏడాదికి కనీసం లక్ష కార్లను ఉత్పత్తి చేయవలసి ఉంటుందని, దేశంలో కారకు గిరాకీ తక్కువగా ఉన్నందు వల్ల వాటి ధర తక్కువగా ఉండేట్లు చూడాలంటేఈప్రాజెక్టు క్రింద తయారు చేసే కొన్ని కార్లను ఎగుమతి చేయవలసి ఉంటుందన్నారు.

ప్రైవేటు కంపెనీల నుండి వివరాలు తనకందాక ఆలోచనకు అందగలవని ఆశిస్తున్నట్లు మంత్రి తెల్పారు.

ఈ చిన్నకార్లను ఇటీవల జాతీయం చేయబడిన మారుతి లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుందని డాక్టర్ చనానా చెప్పకపోయినప్పటికీ ఈ కంపెనీ చిన్నకార్ల ఉత్పత్తికి ఉపయోగించుకోవచ్చును. ఇటీవల పత్రికా గోష్ఠిలో ప్రధాని శ్రీమతి గాంధి మారుతి కంపెనీలో వీలో ఒకరకం కార్లు ఉత్పత్తి చేయబడతాయని చెప్పారు.

త్రిపాఠి రాజీనామా

(1వ పేజీ తరువాయి)

ఒక నోట్ పంపుతూ, ప్రస్తుత స్థితికి తమ శాఖ అదీనంలో లేని పలు అంశాలు కూడా కారణమని పేర్కొన్నారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి తాను రాజీనామా లేఖలో, ఇటీవల తమ ఆరోగ్యం సరిగా వుండటం లేదని కూడా తెలిపినట్లు చెప్పారు.

శ్రీమతి గాంధి జనవరిలో మంత్రివర్గం ఏర్పాటు చేసిన నాటి నుంచీ రైల్వేశాఖను శ్రీ త్రిపాఠీయే నిర్వహిస్తున్నారు. 1977 సం. లో శ్రీమతి గాంధి ప్రభుత్వం రాజీనామా చేసినప్పుడు కూడా ఆయన రైల్వేమంత్రిగా వున్నారు.

రాజీనామా వార్త గురించి వ్యక్తీకరించడానికి శ్రీ త్రిపాఠీ నేటి రాత్రి బెంగుళూరులో దొరకలేదు. ఆయన త్రివేండ్రం బయల్దేరి వెళ్ళారు.

యుద్ధం విరమించాలని ఇరాక్, ఇరాన్‌లకు భారత్, సైప్రస్‌ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 25 :

ఇరాన్—ఇరాక్‌లు యుద్ధం వెంటనే విరమించాలని, వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత, సైప్రస్‌లు విజ్ఞప్తి చేశాయి.

సైప్రస్ అధ్యక్షులు శ్రీ కెప్రియానూ మూడు రోజులు పాటు భారత్ పర్యటించిన నేడిచ విడుదలైన సంయుక్త ప్రకటనలో పోరాటం కొనసాగింపు ఆ రెండు దేశాలకే గాక ఇతరులకుకూడా చాలా నష్టదాయకం కాగలదని భారత, సైప్రస్‌లు హెచ్చరించాయి.

అడ్డగ్ ప్రజలు పరాయి జోక్యం లేకుండా స్వేచ్ఛగా భవితవ్యం నిర్ణయించుకునే అవకాశాలు కల్పించబడాలని, ఇందుకు అందరూ కృషి చేయాలని ఈ ప్రకటన కోరింది.

అప్పర్‌స్థాన్ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతలకు పూర్తి మద్దతు ప్రకటించింది.

శ్రీ కెప్రియానూ శనివారం ఉదయం ఆగ్రా వెళ్లారు. అక్కడ నుంచి బొంబాయి మీదుగా బర్హెన్ వెడతారు. విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి తదితరులు వీడ్కోలు చెప్పారు.

భారత పర్యటన పట్ల శ్రీ కెప్రియానూ సంతృప్తి ప్రకటించారు.

నైబుబి ఆసియా పరిస్థితిపట్ల ఉభయులు ఆందోళన చెందుతున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొనబడింది. ఈ పరిస్థితి ఆ ప్రాంతంలో శాంతి సుస్థిరతలకు భంగకరమని హెచ్చరించారు. ఉద్రిక్తతల తొలగింపుకు శాంతియుత మార్గాల ద్వారా రాజకీయ పరిష్కార సాధనకు కృషి జరగాలని నొక్కి చెప్పారు.

పశ్చిమాసియా పరిస్థితి అధ్వాన్న మవడం పట్ల ఆందోళన చెందుతూ ఇజ్రాయిల్ వెంటనే ఆక్రమిత అరబ్ భూభాగాలను ఖాళీ చేయాలని, పాలస్తీనా ప్రజల హక్కును గుర్తించాలని కోరారు. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత హానికరమని పూచించారు. నమీబియా విముక్తి పోరాటాన్ని సమర్థించారు.

1974 నుంచి సైప్రస్‌లో ఏర్పడిపున్న పరిస్థితిని శ్రీ కెప్రియానూ శ్రీమతి గాంధికి వివరించారు. భారత్ ఇప్పుడు మద్దతుకు సంతృప్తి ప్రకటించారు. సైప్రస్ స్వాతంత్ర్యం, సమగ్రత పరిరక్షించబడాలనీ,నిబంధనీలకు కొనసాగాలని శ్రీమతి గాంధి తమ ఆకాంక్ష వెలిబుచ్చారు.

పథకాలు-సమావేశాలు

ఉదయం 10 గంటలకు గోషామహల్‌లోని రాష్ట్ర ముదిరాజు మహాసభ హాలులో ముదిరాజు గ్రాడ్యుయేట్ల సర్వసభ్య సమావేశం, ఉప ఎన్నికలు.

నల కుంట హిందీ ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 9 గం.కి శ్రీ రమణ కేంద్రం ఆధ్వర్యంలో రమణ ప్రవచనం. హైకోర్టు సమీపంలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద 11.30కి పేదలకు అన్నదానం.

మధ్యాహ్నం 2 నుండి సాయంకాలం 6.30 వరకు శ్రీ సత్యనారాయణస్వామి ముదిరాజ సభ విజయదశమి 48వ వార్షిక సమ్మేళనం. స్థలం మోజాంజాహి మార్కెట్ అబిడ్స్‌బాగ్ దేవాలయంలో సత్యనారాయణ వ్రతము, బంధు సమ్మేళనం.

సాయంకాలం 3.30కి చిక్కడపల్లిలోని శ్రీ ఎం. ఎస్. రాజలింగం గృహంలో జంట నగరాల శ్రేయోభిలాషుల సర్వసభ్య సమావేశం. సికింద్రాబాద్‌లోని మూర్కుండేయ మఠంలో దేవి నవరాత్రులను జరిపించడం పై, ప్రభుత్వ సహాయంతో శంకరాచార్యులవారి జయంతి ఉత్సవాలకు తీసుకోవలసిన చర్యలు, ఆర్థిక మూసంలో తీర్థయాత్రలు చర్చకు వచ్చే అంశాలు. శ్రీ కె. పి. కోటిలింగం అధ్యక్షులు.

సాయంకాలం 3.30కి నవాబ్ ఇనాయత్ ఇంగ్ డేవిడ్ ప్యాలెస్‌లో భారతీయ జనతా పార్టీ వైజ్వాటీ సెలెక్షన్ కమిషన్. అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి.

రక్షిత నీటి సరఫరాకు 14కోట్లు: నెదర్‌లాండ్స్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 25 :

రాష్ట్రంలో నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా వున్న 200 గ్రామాలకు రక్షిత నుంచినీటి సరఫరాకు రు. 14 కోట్లు సహాయంగా ఇచ్చే విషయం పరిశీలిస్తామని నెదర్‌లాండ్స్ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటికే రు. 11.55 కోట్ల నెదర్లాండ్స్ (డచ్) సహాయంతో 171 పోరైడ్ పీడిత గ్రామాలకు మంచినీటి సరఫరా పథకాలు అమలు చేస్తున్నారు.

మరో 200 గ్రామాలకు మంచినీటి ఏర్

గంటల పంచాంగం

1980వ సం. అక్టోబరు 26 ఆదివారం శ్రీ క్రోధి నామ సం. ఆశ్వయుజ బహుళ తదియ వ. 3—36, కృత్తిక ఉ. 6—38, రోహిణి తె. 4—24, వర్జ్యం లా. 9—07 ల 10—35 ఖ.
1980వ సం. అక్టోబర్ 27 సోమవారం బహుళ చవితి వ. 12—58, మృగశిర లా 2—56, వర్జ్యం వ. 9—40 ల 11—10 ఖ

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒడలేయని శ్రమపరించిన
నరవర యత్నమును తన మనంబునకగు దా
నొరులకు పని సేయకునికి
నరయగాను నరవరా ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధనామ సం. ఆశ్వయుజ బహుళ తదియ
ఆదివారం

శ్రీ కోసిగిన్ నిష్క్రమణ

శ్రీ కోసిగిన్ ఆరోగ్యం కొంత కాలంగా అంత బాగాలేదు. అందు చేతనే ఆయన సోవియట్ యూనియన్ యొక్క ప్రధాన మంత్రిపదవికి రాజీనామా ఇవ్వటం ఆశ్చర్యంకలిగించలేదు. ఆశ్చర్యం ఏకయినా ఉంటే ఈ దేశంలో అనారోగ్యం, వయసు మళ్లటం కారణంగా ఒక అగ్రరాజకీయ వాది పదవీ విరమణ చెయ్యటం. శ్రీ మికోయాన్ ఇటువంటి సోవియెట్ నాయకులలో మరొకరు. శ్రీ కోసిగిన్ స్థానంలో ఆయన సహృదయానికి ఇదొక జాత్కాలిక ప్రధాన మంత్రిగా తార్కాణం.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు-ఉపాధ్యాయులు-కొన్ని కోరికలు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు మరియు ఉపాధ్యాయుల క్రింది కోరికలను ప్రభుత్వం వారు సానుభూతితో పరిశీలించి సాధ్యమయినంత త్వరలో తగు ఉత్తర్వులు జారీచేయ ప్రార్థన. ప్రజా ప్రతినిధులు మరియు ఉపాధ్యాయ ప్రతినిధులు కూడ క్రింది సమస్యలను శ్రద్ధగా పరిశీలించి త్వరగా ఉత్తర్వులు జారీ అగునట్లు చూడ ప్రార్థన.

1. 1976కు పూర్వం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స పొందిన ఉద్యోగులుకూడ ఇప్పుడు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స పొందినవారికి లభించు అదనపు ఇంక్రిమెంట్లు సౌకర్యం కలిగించవలెను. 1976 నుండి అమలులోకి రావలెను.

2. ఎస్. జి. ఒ. లు మరియు ఉపాధ్యాయుల బిడ్డలకు వారి తలిదండ్రుల సాంవత్సరికాదాయముతో నిమిత్తంలేకుండా జనరల్ స్కాలర్ షిప్పు, ఉచిత కళాశాల విద్య, ఉన్నత విద్య సమకూర్చుటకు జీఓలు విడుదల చేయవలెను.

3. ఎస్. జి. ఒ. లు మరియు ఉపాధ్యాయుల క్రింద పనిచేయు వారికి తలిదండ్రుల సాంవత్సరికాదాయముతో నిమిత్తంలేకుండా జనరల్ స్కాలర్ షిప్పు, ఉచిత కళాశాల విద్య, ఉన్నత విద్య సమకూర్చుటకు జీఓలు విడుదల చేయవలెను.

4. స్థానిక సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయులకు కూడ ఇప్పుడు ప్రభుత్వోద్యగులు, స్థానిక సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయేతర సిబ్బంది అనుభవించు లీవ్ ట్రావెలింగ్ కన్సెషన్ వర్తింపజేయవలెను.

4. 1979 డిశంబరు 20 వ తేదిన మన రాష్ట్రములో విద్యాసంస్థల మూయబడినవి. అప్పటి నుండి 7.1.80 వరకు లోకసభ ఎన్నికల నిర్వహణకు నియమితులైన ఉపాధ్యాయులు సెలవులను అనుభవించలేకపోయిరి. అట్టి వారికి 20.12.79 నుండి 7.1.80 వరకు గల కాలమును తర్వాత వినియోగించుకొనుటకు, వీలైన పూర్తి జీతపు సెలవుగ ప్రకటించవలెను.

5. విద్యా సంస్థలకు కూడ అన్ని శని వారములు సెలవు ప్రకటించవలెను. లేక రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత దినముల సంఖ్య ఉపాధ్యాయుల పని దినముల సంఖ్య దాదాపు సమానము. కాబట్టి ఇప్పుడు ఉపాధ్యాయులకు లభించు సౌకర్యములు కలుగజేయవలెను.

6. సెలెక్షన్ గ్రేడ్ బి. ఇడి. అసిస్టెంట్లకు హెడ్మాస్టర్లుగ ప్రమోషన్ వచ్చుట వల్ల ఏర్పడు సెలెక్షన్ గ్రేడ్ బి. ఇడి., అసిస్టెంట్ ఖాళీలకు సెలెక్షన్ గ్రేడ్ అనుభవించు వివిధ కాడర్ల టీచర్లు పదవి విరమణ పొందుటవల్ల ఏర్పడు సెలెక్షన్ గ్రేడ్ పోస్టుల ఖాళీలకు సీనియారిటినిబట్టి తర్వాతి వారికి ప్రమోషన్ ఇవ్వవలెను. ఇప్పుడు ఈ విధముగా యిచ్చుట లేదు. మరియు సెలెక్షన్ గ్రేడ్ హెడ్మాస్టర్లు 1, పి. ఇ. టి. లు మొదలగు మిగిలిన కాడర్లకు కూడ వర్తింపజేయవలెను.

1976, 1977, 1978 సం. లకు వివిధ కాడర్లచే టీచర్లకు ఇటీవల సెలెక్షన్ గ్రేడ్ శాంక్షన్ అయినది. అయితే ఇంతవరకు ఆ ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇవ్వలేదు. వేతన నిర్ణయం జరగలేదు. ఇట్టి వారికి సెలెక్షన్ గ్రేడ్‌లో వేతన నిర్ణయం జరిగిన తరువాత 1978 అర్హ్ శీవును ప్రభుత్వోద్యోగులకు లభించు అర్హ్ శీవుకు సమానము చేయవలెను.

6. సెలెక్షన్ గ్రేడ్ బి. ఇడి. అసిస్టెంట్లకు హెడ్మాస్టర్లుగ ప్రమోషన్ వచ్చుట వల్ల ఏర్పడు సెలెక్షన్ గ్రేడ్ బి. ఇడి., అసిస్టెంట్ ఖాళీలకు సెలెక్షన్ గ్రేడ్ అనుభవించు వివిధ కాడర్ల టీచర్లు పదవి విరమణ పొందుటవల్ల ఏర్పడు సెలెక్షన్ గ్రేడ్ పోస్టుల ఖాళీలకు సీనియారిటినిబట్టి తర్వాతి వారికి ప్రమోషన్ ఇవ్వవలెను. ఇప్పుడు ఈ విధముగా యిచ్చుట లేదు. మరియు సెలెక్షన్ గ్రేడ్ హెడ్మాస్టర్లు 1, పి. ఇ. టి. లు మొదలగు మిగిలిన కాడర్లకు కూడ వర్తింపజేయవలెను.

7. ఆదర్శ విద్యార్థులు గల్స్ హెడ్మాస్టర్లు, సెలెక్షన్ గ్రేడ్ బి. ఇడి అసిస్టెంట్లు, తెలుగు పండితులకుకూడ అదనపు ఇంక్రిమెంట్లు మంజూరుచేయవలెను.

8. గ్రేడ్ 1 మరియు గ్రేడ్ 11 తెలుగు పండితుల కనీస విద్యార్హతలు ఒకటే కాబట్టి గ్రేడ్ తెలుగు పండితులకు గ్రేడ్ 1 స్కేలు ఇవ్వవలెను.

9. కొన్ని జిల్లాలలో స్థానిక సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్లలో భృతికి వేతన నిర్ణయము జరగలేదు. అట్టి జిల్లాలలో వెంటనే వేతన నిర్ణయము జరుగునట్లు చూడ చూడవలెను.

10. స్థానిక సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయులకు ఉచిత వైద్య సదుపాయము కల్గించవలెను.

11. కేంద్రప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం పెరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడ కరువుభత్యం పెంచుటకు నియమావళిని ఏర్పాటు చేయవలెను.

12. 10 సం. లు సర్వీసు గల ప్రతి ఉద్యోగికి స్కేలుకాదరు స్కేలులో వేతన నిర్ణయము చేయవలెను.

-ఉపాధ్యాయ బృందము
(జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల, వేంపల్లె, కడప జిల్లా).

మా ఊరి సమస్య

(ఈకింది 'మా వూరి సమస్య' వంపిన వారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్ర పత్రిక వంపుతాము. పొకర్యాన్నిబట్టి విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లో ఏదోఒకటి వంపగలము. ఈసమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసివంపవలెను)

రెడ్డిపాలెం

మా వూరిలో దోమల బెడద విపరీతంగా ఉంది.

యం. జనార్దన్‌రెడ్డి, ఎమ్. కోటి రెడ్డి, రెడ్డిపాలెం, మొగిలివెర్ల పోస్టు, ఏలూరు దేశం ఐ పేట్, వరంగల్—506001.

నడురుబాధ

మా వూరి జనాభా 8000 మంది నీటి సౌకర్యంలేదు. కరెంటు బాగా పని చెయ టం లేదు.

మిడితిపాటి గోపాలకృష్ణ, చిట్టెయ్య కుమారుడు, నడురుబాధ, రామచంద్రపురం తామాకా, (తూ. గో.)

గాదెహోతూరు

ఉరవకొండ మాకు 8 కి.మీ. దూరం ఉంటుంది. బస్ చార్జి మాత్రం 75 పయసలు.

సి. నాగేశ్వరరావు, కార్యదర్శి, నవ భారత్ యూత్ క్లబ్, గాదెహోతూరు, వయా వజ్రకరూరు, (అనంతపురం.)

మిజో తిరుగుబాట్లకు శిక్షణ

గౌహతి, అక్టోబర్ 25:

మిజో తిరుగుబాటుదార్లు త్రిపుర గిరిజనులు గొరిల్లా యుద్ధంలోనూ, ఆకస్మిక దాడులు జరపడంలోనూ శిక్షణ పొందడానికి మళ్లీ బంగ్లాదేశ్‌లోని చిట్‌గాంగ్ అడవులలోకి వెళ్లడం ఆరంభించారు.

ఈ శిక్షణ కార్యక్రమం డిసెంబర్‌నెలవరకు ఉంటుందని క్రిస్మస్ నాటికి మిజోలు, గిరిజనులు తమ ప్రాంతాలకు వెళ్లిపోతారని తెలుస్తున్నది. (హి. స.)

మారుతీ కంపెనీ జాతీయం దేశాన్ని దగాచేయడమే: అర్స్ కాంగ్రెస్ విమర్శ

బెంగుళూరు, అక్టోబరు 25:

మారుతి కంపెనీని జాతీయం చేయడం "దేశాన్ని దగా చేయడమే"నని అరుస కాంగ్రెస్ కార్యవర్గం అభివర్ణించింది. దీనివల్ల రాజ్యాంగపరమైన రాజకీయ, నైతిక సంబంధమైన ప్రాతిపదిక సమస్యలు అనేకం తలఎత్తాయని పేర్కొన్నది.

ఈ కార్యవర్గం ఒక రోజు సమావేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ డి. దేవరాజ అరుస అధ్యక్షతన శుక్రవారం ఇక్కడ జరిగింది.

మారుతి కంపెనీని జాతీయంచేసే ఆర్డినెన్సును జారీ చేసి, ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీచేసే రాజ్యాంగపరమైన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, ఇది సిగ్గుచేటయిన విషయమని కార్యవర్గం ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నది.

జాతీయ భద్రతా ఆర్డినెన్సును విమర్శిస్తూ దానిని వెంటనే రద్దు చేయాలని మరో తీర్మానంలో కార్యవర్గం కోరింది. మరో మూడు తీర్మానాలను కూడా వీరు ఆమోదించారు.

బెంగుళూరులో ఇటీవల వార్తా పత్రికలు వెలువడకుండా యువజనకాంగ్రెస్ కార్యకర్తలు నిరోధించడాన్ని ప్రస్తావించి, పత్రికా స్వాతంత్ర్యాన్ని పాలకవర్గం సహించలేకపోతోందని ఇది తెలియచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమైనదని మరో తీర్మానంలో అభిప్రాయపడింది. పత్రికా స్వాతంత్ర్యాన్ని పాలకవర్గం నీక మలచకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది.

మత సంఘర్షణలపై ఆమోదించిన తీర్మానంలో ఇటీవల మురాదాబాదు, అలిఘడ్, తదితరచోట్ల జరిగిన హింసాకాండ ప్రభుత్వ యంత్రాంగం పూర్తి వైఫల్యాన్ని తెలియచేస్తోందని పేర్కొన్నది. ఇందుకు నిందను ఎవరిమీద వేద్దామా అని ఆలోచించేకంటే శాంతి భద్రతల పరిరక్షించే పోలీసు, పి.ఎ.సి. లాంటి వాటిని పునర్వ్యవస్థీకరించి, వాటిలో అన్ని వర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పించాలని, ఘాంటి సంఘటనల నెదుర్కోడానికి ప్రత్యేక దళాలను నిర్మించాలని, అవిధంగా అల్ప సంఖ్యాకులకు శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి విశ్వాసం కల్పించాలని కోరింది.

ప్రత్యేక ఆహ్వానితులతో సహా 28 మంది హాజరైన కార్యవర్గ సమావేశం న్యాయమైన కర్నాటక రైతుల కోర్కెలకు తన మద్దతు ప్రకటించింది.

నూతన ఆర్థికవ్యవస్థ విబంధ రాజ్యాలకు రాష్ట్రపతి విజ్ఞప్తి

(పి.టి.ఐ)

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నెలకొల్పే బాధ్యతలను విజయవంతంగా నిర్వహించవలసిందిగా విబంధ రాజ్యాలకు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సైప్రస్ అధ్యక్షులు శ్రీ క్లెరిడీయానో గౌరవార్థం జరిగిన విందులో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో పేద దేశాలు దోపిడీకి గురవుతున్నవని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు. ఈ వ్యవస్థ పునర్నిర్మాణానికి అవసరమయిన రాజకీయ దక్పథను సృష్టించేందుకు గాను మనం క్రమించవలసివుందని తెలిపారు.

శ్రీ క్లెరిడీయానో తమ సమాధానంలో ప్రపంచంలో శాంతి, న్యాయం నెలకొనడంలో భారత్ పాత్రను ప్రశంసించారు. సైప్రస్ ప్రజల న్యాయమయిన లక్ష్యసాధనకు భారత ప్రజల మద్దతు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

బాంకు రుణాలపై అపరాధపు వడ్డీ ఎత్తివేతకు విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 25:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులలో రైతులకిచ్చిన అన్నిరకాల ఋణాలపై యిప్పుడు వసూలు చేస్తున్న 12స్నర శాతం వడ్డీని వసూలు చేయరాదని, ఒకవేళ వసూలు చేసియున్నచో, రైతులు సక్రమముగా వారి వారి కంతులు డిసెంబరు 1 లోగా చెల్లించినచో ఆ వసూలు చేసిన మొత్తమును అసలుకు జమకట్టాలనికూడా ఆదేశములు జారీ చేశారు. ఎందులకో అభివృద్ధి బ్యాంకువారు ఆదేశములు పాటించక, రైతాంగ్రపకారమని మూడున్నర శాతం మాత్రం అపరాధపువడ్డీ తీసివేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది. రైతులు ఋణ విషయములో 12స్నర శాతము అపరాధపు వడ్డీని తీసి వేయాలని వసూలు చేసిన అపరాధపు వడ్డీని అసలుకు జమచేయాలని కోరుతున్నారు.

ఆయకట్టు అభివృద్ధి శాఖలో సన్నకారు చిన్నకారు రైతులకు సబ్సిడీ కలదు. ఈ సబ్సిడీ భూమి చదును చేయటానికిపంపు సెట్లు ఆయిలు ఇంజన్లు కొనుటకు సేద్యపు బావులు త్రవ్వుటకు యివ్వబడుతున్నది. ఈ అవకాశమును రైతులు ఉపయోగించుకోవలసినదిగాను దీర్ఘకాలిక ఋణాలు పొందవలసినదిగా డిప్యూటీ రిజిస్ట్రారు కోరారు.

టిబెట్ కాందిశీకుల సమస్య

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

భూటాన్‌లో ఉన్న దాదాపు ఐదువేల టిబెట్ శరణార్థులలో కొంతమందికి మన దేశంలో ఆశ్రయం ఇవ్వదాన్ని గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

మొత్తం టిబెట్ శరణార్థులకు ఆశ్రయమిచ్చే విధానాన్ని ప్రభుత్వం అంగీకరించబోదని ఆయన చెప్పారు. ఇటీవల భూటాన్ రాజు మన దేశంలో పర్యటించినప్పుడు టిబెట్ శరణార్థుల సమస్య గురించి ఆయన భారత ప్రభుత్వంతో చర్చలు జరిపారు. (హి. స.)

సి. పి. ఐ. జాతీయ సమితి సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రసంగిస్తున్న దృశ్యం.

చిన్న పిల్లల అదృశ్యం: ఎవరి మాయ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 24:

అభం శుభం తెలియని చిన్నపిల్లలు మాయమవుతున్న వార్తలు ఈ మధ్య రాష్ట్రంలోని పలుప్రాంతాల నుంచి వస్తున్నాయి. ఇలా మాయమవుతున్న పిల్లలలో ఎక్కువ మంది ఆడపిల్లలే కావడం గమనార్హంగా ఉంది.

పిల్లలు అందులోనూ ఆడపిల్లలు మాయంకావడానికి కారణమేమిటనే ప్రశ్న అందర్నీ వేధిస్తోంది. ఏదయినా ముఠా కావాలని ఈ పని చేస్తోందా అన్న అనుమానం ప్రజలలో కలుగుతోంది. విజయవాడనుంచి వెలువడే పత్రికలలో తెల్లవారే పాటికి అభం శుభం తెలియని యిద్దరు ఆడపిల్లలు కనిపించడం లేదన్న ప్రకటన చదివిన వారికి ఈ అనుమానం మరింత బలపడుతోంది.

విజయవాడ రైల్వేస్టేషనులో ప్లాట్ ఫారంమీద తల్లి, తండ్రి ప్రక్కన నిద్రపోతున్న పాప మాయమయిందని మరో వార్త వచ్చింది. నిజామాబాద్‌లో గత నెల 18న ఒక ప్రముఖుని కుమార్తె రేఖ జాడ ఇంతవరకు తెలియలేదు. అంతకు నాలుగు రోజుల క్రితం వో చిన్నబాలుడు అదే వూరిలో మాయమయ్యాడు. అక్కడ ప్రజలు తమ పిల్లల్ని, ముఖ్యంగా ఆడపిల్లల్నిబజారుకు, విద్యాసంస్థలకు పంపించడానికే భయపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయవాడలో ఆ మొన్న అదృశ్యమయిన పావల జాడ మద్రాసులో తెలిసిందన్న వార్త పావల తలిదండ్రులుకేకాక, మిగిలినవారందరికీ ఎంతో సంతోషాన్ని కలిగించింది. అయితే పలుచోట్ల ఇలా చిన్న పిల్లలు మాయం కావడానికిగల కారణాలను, వీటివెనుక ఏదయినాముఠాఉన్నదా అన్న అంశాన్ని నేరపరిశోధకశాఖ క్షుణ్ణంగా పరిశోధించి తమ భయాందోళనలను నివృత్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. 20 సాయంత్రంనుంచి కన్పించకుండా పోయారన్న ఎం. లక్ష్మీతులసి, ఎన్. కల్పవల్లి అనే 12 ఏళ్ల బాలికలు ఇప్పుడు మద్రాసు పోలీసు ఆదీనంలో ఉన్నట్లు ఇక్కడకు సమాచారం అందిందని క్రయిమ్ డి. ఎస్. పి. శ్రీ సత్యనారాయణ తెలియజేశారు. వారిని తీసుకొని వచ్చేందుకు కుటుంబ సభ్యులు వెళ్లారుట. ఆ బాలికలు ఎలా మద్రాసుకు వెళ్లారు? ఎవరైనా అపహరించి తీసుకొనిపోయారా? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు.

ఇలా ఉండగా, తెనాలి తాలూకా గురుడు పాలెంకు చెందిన పాలబుచ్చాలు, పాల ప్రభ అనే దంపతులు తమ నాలుగేళ్ల బాలిక శశిరేఖను ఇక్కడ 18 రాత్రి రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై నిద్రపోతుండగా ఆ బాలిక కన్పించకుండాపోయిందని తెలియవచ్చింది.

లేఖలు

విజ్ఞప్తి

భక్తమహాశయులారా,

ఈ కలియుగవములో ప్రత్యక్షదైవమగు శ్రీ వేంకటేశ్వరస్వామిమహత్యమును, దారిలీలలు అత్యద్భుతములు. శ్రీ వేంకటేశ్వరస్వామి అద్భుతమహిమలను ఒక పుస్తకరూపములో ప్రచురించి, భక్తకోటికి అందించదలిచితిమి. కావున శ్రీ వేంకటేశ్వరస్వామిని ఆరాధించి, అపదలనుండి రక్షించబడినట్టి, భక్తమహాశయులు తమకు, తమకుటుంబమునకు శ్రీ స్వామివారు ఏ విధముగాసహాయపడినది మొదలగు తమఅనుభవాలను, ఒక అర నాలు కాగితముపై క్లుప్తముగా ఒక ప్రక్క మాత్రమే చక్కగా వ్రాద [పూర్తి చిరునామాతోసహా] ఈ క్రింది అడ్రసుకు పదిహేను రోజులలోపలపంపగోరుతున్నాము. గ. వి అంకయ్య, సెహమ్మాలు గుంటూరుజిల్లా.

వి. అంకయ్య, తెలుగుశాఖ, పి. వి. ఎస్. కాలేజి, నిడుబ్రోలు [గుంటూరు.]

జై హింద్

ఆర్యా, మిత్రుడు నాగప్ప వ్యాసాలు, లేఖల సరళికి మెచ్చుకోవాలో, విచారించాలో తెలియడంలేదు. హిందూ శబ్ద నినాదం విడనాడాలి, ప్రత్యేక పదుపాయాలు బడుగు వర్గాలకుండాలి. వీరు ఏమతంలో కొనసాగుతున్నా, ఏ మంతతో ఉన్నా సహేయ కార్యక్రమాల్లో ఆటంకం కలిగించరాదంటూ ఏవేవో తోచినప్పుడల్లా మాచిస్తారు. ఈ క్షణిక ఆవేశ మాటల వల్ల తాత్కాలికమేలు కలుగవచ్చును, లేకపోవచ్చును గాని శాశ్వతంగా అశాంతిని పాదుబేసుకొనే ప్రమాదం లేకపోలేదు. మనము సమాజము కొరకు గాని, సమాజము మనకొరకు గాదనేది విస్మరించరాదు. గొప్ప మేధావులందరు ఉన్న తాశయాలకు అంకితమయిపోయినారు. నిర్మాణాత్మకమైన సమాజంలో అందరకు సేవా భాగ్యం లభించేటట్లు, అట్టి సంఘటిత సేవా ఫలితాలు ప్రతివారికి చెందేటటువంటి నిర్మాణాత్మకమయిన అలోచనల వైపు మరుం ఎదుగుతే అందరకు సమత్వం పంచబడుతుంది. ఈ సమత్వమును ఆదోర, విదోర విలాసాల ద్వారానే పొందాలని వర్గపరంగా, వ్యక్తిపరంగా తాపత్రయపడుతున్నారు. ఇది పొసగనిది, హింసా పోరాటాలతో ప్రగ్గేది మాత్రమే. శాశ్వతంగా అందరకు చేకూరదు. అశాంతిని మాత్రమే శాశ్వత ప్రతిపాదికపై ప్రసాదించును. పెద్దలు నూరించిన జ్ఞానపరంగా శాంతిని సాధించిన, శాశ్వత ప్రతిపాదికపై అహింసాయుత సమత్వము దర్శించవచ్చును. అట్టి శాంతి ప్రసాదించే సాధక భాగంగా జ్ఞానమును మలచుకొనుటకు ఆహార నియమాలను ఉపయోగిస్తూ అహింసావాదివైతే, నియమరహితమయిన హింసా పోరాటాలు నిష్క్రమిస్తాయి. ఈ తత్ చింతనా జ్ఞానమే ప్రజాసేకమును సుభుక్షమైనట్టి మూలాధార పద్దువని పెద్దలం నుడి విశ్వాసంగా ఆస్వాదించుదున్నాము.

వలస దేశము అన్నప్పుడు తత్ఖండం ఉంటుంది. అట్టి దేశములో ఇతర దేశీయులు, వర్గాలవారు ఉండవచ్చు, ఉంటారు. అలాగే ఇతర దేశీయులకు వాండ్ల దేశ శబ్ద నినాదాలు ఉంటాయి. వాండ్ల గౌరవమును ఆ శబ్దములో ఏ దేశములోనున్నా పొందుతూనే ఉంటారు ఇందులో పరోక్షంగాగాని, ప్రత్యక్షంగాగాని నిక్కడా లోటు లేదు. అట్లు కల్పించుకోడము భ్రమ మాత్రమే. మనము ఒక విషయమును బయటకు తీసేటప్పుడు సమయము వైపుకే దారితీయాలిగాని, వర్గపరంగా తావుండగూడదు స్వార్థమునకు పూర్వం ఏనాటో పెద్దలచే నిర్ణయించబడి వాడబడుచున్న జైహింద్ శబ్దానికి గౌరవము ఇస్తూ భిన్నత్వంలో ఏకత్వము దర్శించుదుము. జైహింద్!

బెజ్జంకి సింహాద్రి, అచ్చంపేట (పత్రినవల్లి).

ఆకాశవాణి

ఆర్యా, హైదరాబాద్, విజయవాడ, కడప, విశాఖపట్నం ఆకాశవాణి కేంద్రాలు ప్రతి దినం ఉన్నత పాటశాల విద్యార్థుల కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నాయి. కాని ఈ కార్యక్రమం విరుపయోగకరమైనదని చెప్పకతప్పదు ఎందుచేతనంటే ఈ కార్యక్రమం ఎవరి కోసమైతే ఉద్దేశించబడినదో వారు [విద్యార్థులు] ఆ కార్యక్రమ ప్రసార సమయంలో పాటశాలలయందుంటారు. ఈ కార్యక్రమం ప్రతి దినం ఉదయం గం. 11 45 లకు ప్రసారమవుతుంది సరిగ్గా ఈ సమయానికి విద్యార్థులంతా పాటశాలలయందుంటారని తెలిసి కూడా ఆకాశవాణి వారు అదే సమయంలో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయుటంలో గల ఆంతర్యమేమిటో అర్థం కాని విషయం. కావున ఇకనైనా ఈ కార్యక్రమ ప్రసార సమయాన్ని మార్చవలసిందిగా ఆకాశవాణి విజ్ఞప్తి చేయుచున్నాము. విద్యార్థుల కువయోగపడే విధంగా ఆ కార్యక్రమాన్ని సాయంకాలం గాని, రాత్రిగాని ప్రసారం చేయవలసిందిగా కోరుచున్నాము.

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు, అండలూరు—534240 [ప. గో.].

ఆకాశవాణిలో సూక్తులు

ఆర్యా, ఈ మధ్య ఆకాశవాణి కార్యక్రమాల మధ్యలో స్త్రీలపై అత్యాచారాల గురించి వినిపిస్తున్నసూక్తులు సమంజసంగా లేవు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలుంటారని, స్త్రీని గౌరవించని జాతి . . . గురించి వినిపిస్తున్నారు. భారతదేశ ప్రజలు స్త్రీని గౌరవించుటయే గాక దేశ రథ సారథ్యాన్ని స్త్రీకి అప్పగించి అంతర్జాతీయ ఖ్యాతి వహించారు. ఎక్కడో నూటికి, కోటికి స్త్రీలపై అత్యాచారాలు జరిపే దవుర్మార్గులు ఉంటే అందరికీ ఈ సూక్తులు వినిపించుట సమంజసంగాలేదు.

ఆలంగీర్ భాష, జయా ఇండస్ట్రీస్, తణుకు.

దినఫలం

26-10-80 ఆదివారం

జ శ సం 1902—కార్తీకం 4

మేషం : విశ్రాంతిగా కార్యాచరణ గావింపదగిన దినం. అన్ని విషయాలలో ప్రశాంతత చిక్కుతుంది. జాగ్రత్తగా మసలు కోవటం వలన మీకు మేలున్నది. క్రీడావనిలో విశేషాదరణ లభించే దినం.

వృషభం : గృహ వ్యవహారాలలో చికాకు కల్గుతుంది. పనుల పొగకుండా తలపని తలంపుగా ఏవో ఆటంకా లుండగలవు. అయిన వారు, పరాంబవారూ, మిమ్ములను యిబ్బందులకు గురి చేయగలరు.

మిధునం : ముందు ఆలోచించి, కార్యక్రమం నిర్వహించాలనే ప్రయత్నం సాగే మార్గంలేదు. అంతరాయా లుంటాయి. చాల మందికి, ఆటపాటల్లో ప్రవేశమున్న వారికి లాభించే దినమే.

కర్కాటకం : దూరదేశాన్నుండి బంధువులు రాగలరు. అధికంగా ఖర్చు లుండగలవు. మీ స్వంత వ్యవహారాలు చూచుకొనుటకు ఉత్తమ దినమే. ప్రయత్నించిన విఫలమైన విషయం కొనసాగే మార్గమున్నది.

సింహం : రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా ఉత్తమ ఫలాలు అశించదగిన దినం. పనుల వత్తిడివలన, మతిమరపువలన మీ వస్తువులు పోగొట్టుకుంటారేమో! జాగ్రత్త!

కన్య : రాకపోకల్లో ప్రమాదం సంభవించవచ్చు. అధిక జాగరూకత అవసరం. ధనం ఆశించరాని దినం. వ్యాపారంలోకూడా ఎంతో జాగ్రత్త పడదగిన దినం.

తులా: క్రీడావనిలో, సభాకార్యక్రమంలో మీకు జోక్యం ఉండగల దినం. విశ్రాంతికి ఏ మాత్రం అవకాశం లేదు. పనుల పాడవుడి అధికం, ఆశించిన ఫలితం అందే మార్గమున్నది.

వృశ్చికం : పన్ను సేకరణకు, దైవారాధనకు, ధనరాబడికి, కార్యక్రమం సాఫీగా జరుగుటకు, పెద్దలవలన, మిత్రుల వలన జరుగవలసిన కార్యాలు సజావుగాగా జరుగుటకు అనుకూల దినం.

ధనుస్సు : చాల మందికి క్రీడారంగంలో రాజకీయ వ్యవహారాలలో, పరులకు సహాయం చేయుటకు, అనుకూల వాతావరణం ఏర్పడగల మాచన గల గ్రహస్థితి గలదు. కృషి చేయండి.

మకరం ఎవరికి హామీ ఉండటం గాని, అగడిగినదే చాలునని అప్పులివ్వటం గాని, పరుల బాధ్యతలు నెత్తిన పెట్టుకోవడం గాని, ఎంత మాత్రం తగని దినం 'నిదానం [ప్రధానం' గ్రహించండి.

కుంభం రాశికి ఆశ్చర్యంలో గల గ్రహాలు, ముందుకు పోనీక, ఆటంకాలు కలుగ చేయగలవు ఎంత శాంతంగా ఉంటే అంత మంచిది. ఏ విషయంలో గూడా అత్యాశకు పోరాదుగదా!

మీనం : నల్గురలో కలసి మెలసి తిరుగుట, విశ్రాంతిగా కాలక్షేపం చేయుట, సాహిత్య కళారంగంలో చొరవ ఏర్పరచుకొనుట, క్రీడావనిలో చాకచక్యం చూపుట, ఒకవేళ బహూకృతులందుకోవటానికి అనువైన దినం కృషి చేయండి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

అరణ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

71 వ వర్ధ

ఏవ ముక్తస్తు రామేణ
వాక్యం దను రనుత్తమమ్ 26
ప్రోవాచకుశలో వక్తుం
వక్తార మసి రాఘవం

రాముని మాట ధర్మయుక్తముగా ఉన్నది. విన్నాడా రాక్షసుడు. చెప్పవలసిన మాటగా ఇలా అన్నాడు.

దివ్య మస్త్రమసే జ్ఞానం
నాభిజానామి మైథిలీమ్ 27
యస్త్వాం శాస్త్యతితం వక్షే
దగ్ధ స్సంరూప మాస్థితః
యోభిజానాతి తద్రక్ష
తద్యక్షే రామ! తత్పురమ్ 28

రామా! నా మాట విను. నాకిప్పుడు దివ్యజ్ఞానంలేదు. కనుక సీత సమాచారం చెప్పలేను. యీ శరీర దహనం అయి, నా నిజరూపం పొందిన తరువాత సీతను బంధించినవాణ్ణి, వాడిన తెలిసినవాణ్ణి చెప్పగలను.

అదగ్ధస్య హి విజ్ఞాతుం
శక్తిరస్తి నమే ప్రభో!
రాక్షసంతం మహావీర్యం సీతా
సీతా యేనహృతాతవ 29

యీ కలేబరమును దహించక యిప్పుడు వూహించడమునకైనా నాకు శక్తిలేనందువల్ల సీత నపహరించిన ఆ రాక్షసుని గూర్చి గాని, వాడి బలపరాక్రమాలను గూర్చి గాని చెప్పలేను.

విజ్ఞానం హిమమాభవ్యం
శాపదోషేణ రాఘవ!
స్వకృతేన మయా ప్రాప్తం
రూపంలోక విగర్హితమ్ 30

స్వయం కృతాపరాధం వల్ల మహర్షి శాపానికి గురి అయి లోకనింద్యమైన యీ వికారరూపం పొందిన దేవర్షాగ్రుడనయి పోయ

గోదావరి బేసిన్‌లో చమురు త్రవ్వకానికి అన్నీ విఘ్నాలే

న్యూఢిల్లీ, అక్టోబరు 25 :

గోదావరి బేసిన్‌లో చమురు త్రవ్వకం కార్యక్రమం వినాయకుడి పెళ్ళిలా తయారైంది. అనుకోని విఘ్నాలన్నీ వరసన క్యూలో విదురవుతున్నాయి.

తూర్పుగోదావరి జిల్లా నరసాపురం సమీపంలో నోం ప్రథమంగా రెండు సంవత్సరాల క్రితం చమురు బావి త్రవ్వకం మొదలైంది. బి. హెచ్. ఇ. ఎల్. ఎయిరూ దేసిన మొట్టమొదటి రిగ్‌తో త్రవ్వకం సాగిస్తున్న కారణాన నుంచి అట్టహాసంతో కార్యక్రమం మొదలైంది. మొదట 5 వేల మీటర్ల దాకా త్రవ్వదామనుకున్నారు. తీరా 4200 మీటర్లు త్రవ్వేసరికి గాసు దిగజిమ్మడంతో ఆ కార్యక్రమాన్నిలపు చేశారు. రిగ్గును మరమ్మత్తు చేసి మళ్ళీ అదేచోట త్రవ్వదామనుకున్నారు. డి. ఎన్. జి. సీ. (చమురు సహజ ఇంధనవాయు సంస్థ)వారు. కానీ సాంకేతికమైన లోపాల వల్ల ఈ పని ఇంకా ప్రారంభం కాలేదు. ఇది ఇలా వుంచి ఆ గాసు కథ, కమామిషు ఏమిటో ఇంకా తేలలేదు.

ఇక సముద్ర గర్భంలో త్రవ్వకం సాగించడానికి 'పెలెరిన్' నౌక వచ్చింది. ఇది ప్రపంచంలో అతి మంచి నౌకలలో ఒకటి. కంప్యూటర్ కంట్రోల్స్ గట్రా నుంబాయి దీనికి ఈ సంవత్సరం ఆరంభంలో 5000 మీటర్ల లోతు దాకా బావిని త్రవ్వే కార్యక్రమాన్ని ఈ నౌక ఆరంభించింది. 2 వేల మీటర్ల లోతున చమురు పొర తగిలింది. ప్రయోగ సమయంలో రోజుకి అక్కడ నించి 100 టన్నుల చమురు లభించింది. దీనితో అక్కడ పుష్కలంగా చమురు దొరుకుతుందనే ఆశాభావం దేశం అంతటా వ్యక్తమైంది. అయితే మార్చి ఏప్రిల్ నెలలో ప్రవాహం పురవడి ఎక్కువగా వున్న కారణాన నౌక అక్కడ నిలువలేకపోయింది. ప్రవాహం వేగం తగ్గాక మళ్ళీ త్రవ్వకం ఆరంభమైంది. అయితే మరో విఘ్నం.

బావి కేసింగ్ పైపుల మెడుక భాగాన పైపుల ద్వారా సిమెంటు మిశ్రమాన్ని నింపేటప్పుడు పంపులు పని చేయడం మానేశాయి. మొత్తం ఈ సిమెంటు మిశ్రమం అంతా డ్రిల్ పైపులలోను, కేసింగ్ పైపులలోను చేరడం మొదలు పెట్టింది. అక్కడ కూడా మొదట్లో 5000 మీటర్లు త్రవ్వదామనుకున్నారు. ఇది జరగడంతో 3200 మీటర్ల వరకూ జరిగిన త్రవ్వకం పనిని అక్కడితో ఆపేశారు.

పెలెరిన్ నౌక కెనడా వెళ్ళిపోయింది.

అతరువాత మరో నౌక వచ్చింది. దీని పేరు 'ఫెడరాక్స్ బర్గ్' మొదట త్రవ్విన గోటికి పక్కనే మరో రంధ్రం నేసి అన లక్ష్యం. చమురు ఎంతుందో తెలుసుకోదలిచారు. ఒ. ఎన్. జి. సి. వారు. ఈసారి కూడా 5 వేల మీటర్ల దాకా తవ్వదలుచుకున్నారు. ఈ నౌక పెలెరిన్ అంత అధునాతనమైనది కాకపోయినా ఏప్రిల్‌లో అండమాన్ ద్వీపాల వద్ద సముద్రంలో ఇది త్రవ్వకం జరిపేగానుని కనుగొన్నది.

అయితే అంతకుముందే విజయం వచ్చి చూసిన ఈ నౌకకు కూడా గోదావరి డెల్టాలో చిక్కు ఎదురైంది. సముద్ర గర్భంలో తొలిచిన రంధ్రాల గుండా పంపె పైపులన్నీ 'వెల్‌హెడ్' అనే దానిలో దిగబడతాయి. ఈసారి ఈ వెల్‌హెడ్‌లో లోపం వచ్చింది. దానికి వున్న సీళ్ళు బావిలో నీటివల్ల వచ్చే ఎత్తిడిని తట్టుకునేంత బలంగాలేవు. దీనిని సవరించడానికి చేయవలసిన పద్ధతిలో గాక మరో పద్ధతిలో ప్రయత్నాలు సాగించడంతో సమస్య మరింత క్లిష్టమై కూచుంది. దానితో అంతకుముందు రంధ్రంలోకి దించిన హౌసింగ్ పైపులు కూలిపోవడం మొదలు పెట్టాయి. విదేశాల నుంచి నిపుణులను అధుమేధాల మీద రప్పించారు. వారు ఇక ఆ బావి ఆశ వదులుకోవలసిందేనని ధృవ పరచారు. అప్పటికి త్రవ్వినది 2400 మీటర్లే.

ఇంతవరకూ అసంపూర్తిగా త్రవ్విన మూడు బావులకు 24 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఇందులో విదేశీ ద్రవ్యం వుంది చాలా.గోదావరి బేసిన్ ప్రాంతంలో పుష్కలంగా చమురు నిల్వలు వున్నాయని నివుణుల అంచనా. గల్ప్ దేశం నుండి చమురు ఎక్కువగా రాకపోవడం, ఇరాన్ ఇరాక్ యుద్ధం వల్ల సరఫరాలు మరింత తగ్గడం వంటి నాటి వల్ల దేశంలో చమురు అన్వేషణకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఒ. ఎన్. జి. సీ. ప్రయత్నాలకు ఇంకా ఇంకా ఇటువంటి విఘ్నాలు ఎదురవుతాయా అన్నదే అసలు ప్రశ్న.

4 చక్కెర ఫాక్టరీల నిర్మాణం పూర్తిచేయాలని కాసు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 25 :

కొత్త చక్కెర ఫాక్టరీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తున్న దృష్ట్యా, గురజాల, పాలేరు, తెనాలి, హనుమాన్ జంక్షన్‌లలో సహకార చక్కెర ఫాక్టరీల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేందుకు చర్యలు గైకొనవలసిందని, మాజీ దేశీయాంగశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యకు, ఆర్థిక, చక్కెర పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ జి. రాజారావుకు విజ్ఞప్తి చేశారు.

ఈ నాలుగు ఫాక్టరీల నిర్మాణానికి రైతులు ఇదివరకే వచ్చాయని, నిర్మాణం వివిధ స్థాయిలో వుందని, కేంద్రం కొత్తగా ప్రకటించిన ప్రోత్సాహక పథకం వల్ల, వీటికి ఇప్పుడు ఋణం సంపాదించడానికి ఆర్థిక సంస్థలలో సత్వరం చర్యలు ప్రారంభించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు ఋణం తిరిగి చెల్లించే స్థోమతు లేదనే నెపంతో ఈ ఫాక్టరీలకు ఆర్థిక సహాయ సంస్థలు లోగడ ఋణాలను మంజూరు చేయకపోవడం వల్ల వాటి పని నిలిచిపోయింది

సహకార రంగంలోకి వచ్చే ఈ నాలుగు ఫాక్టరీల నిర్మాణం కోసం రైతులు వాటా ధనం కింద లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత పెట్టుబడి పెట్టిందని శ్రీ బ్రహ్మానంద అన్నారు.

లైసెన్సులు పొంది 1—10—80 తర్వాత 30 మాసాల్లో ఉత్పత్తి ప్రారంభించగల ఫాక్టరీలు కేంద్రం ఇప్పుడు ప్రకటించిన పరపతి పథకం కిందకు వస్తాయని, ఈ నాలుగు ఫాక్టరీలు పెట్టుబడి సంపాదిస్తే, వచ్చే సీజన్ (1981 అక్టోబరు)లో ఉత్పత్తి ప్రారంభించగలవని ఆయన వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానమంత్రితోను, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రితోను లోగడ ఈ సమస్య చర్చించిన విధంగా, కేంద్ర ప్రభుత్వం కొత్త ఫాక్టరీల నిర్మాణం, పాత ఫాక్టరీల విస్తరణకు సంబంధించిన పరపతి విధానాన్ని నిర్ణయించింది. కావున గురజాల, పాలేరు, తెనాలి, హనుమాన్ జంక్షన్‌లలో సహకార చక్కెర ఫాక్టరీల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఫాక్టరీ ఒక్కొక్క దానికి రు. 7 కోట్లు ఖర్చు కాగలదు. వాటన్నిటికీ మొత్తం రు. 20 కోట్ల మేరకు పరపతి అవసరం వుంది.

కేంద్రం ప్రకటించిన కొత్త పరపతి పథకం వల్ల, కొత్తగా నిర్మించే చక్కెర ఫాక్టరీలకు లెవీ చక్కెరలోను, ఎక్సైజు సుంకంలోను రాయితీలు యివ్వబడతాయి.

దుర్భిక్ష పరిస్థితి

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు గాను, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత జరిపిన కేటాయింపుల పట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం వెలిబుచ్చి, ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యకు కృతజ్ఞత తెల్పారు. బాధితులకు సహాయం అందేట్లు చూడాలని ఆయన సూచించారు. తాము ప్రకాశం జిల్లాలో దుర్భిక్షానికి గురియైన ప్రాంతాల్లో పర్యటించినట్లు ఆయన తెల్పారు. 15 రోజుల తర్వాత పశుగ్రాసం లభించదని ఆయన చెప్పారు. పశుగ్రాసం బాంక్ నెలకొల్పి దుర్భిక్ష ప్రాంతాలకు సరఫరా చేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా జరగడానికి కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరించేందుకు, దుర్భిక్ష ప్రాంతాలలో డి. సి. సి. సమావేశాలు ఏర్పాటు చేయవలసిందని కోరుతూ పి.సి.సి.(ఐ)అధ్యక్షుడు శ్రీ అజీజుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి లేఖ వ్రాశారు.

ప్రజల ఆవేద సమయాల్లోనే వారిని పార్టీ కార్యకర్తలు ఆదుకోవలసి వుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పశుగ్రాసం విరాళంగా తీసుకొని దుర్భిక్ష ప్రాంతాలకు పంపాలని శ్రీ రెడ్డి కోరారు.

చిలకలూరిపేట, సంతమాగలూరు జూనియర్ కళాశాలల మంజూరు ఉత్తర్వును వెంటనే జారీ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజధానివార్తలు

సమితి దినోత్సవం వాయిదా

బ్యారాజ్యసమితి దినోత్సవ సందర్భంగా బ్యారాజ్య మితి సర్వప్రతినిధి సభ పద్మతిలో ఒక సభను ఏర్పాటు చేసే కార్యక్రమం నేటి నుండి 30 వ తేదీకి వాయిదా పడింది. ఇంతకుముందు ఇది జూబిలీహాల్‌లో జరుగుతుందని తెలుపబడింది. అలాగాక ఇప్పుడు ఆక్టోబరు 30 న రోజరీ కాన్వెంట్ హైస్కూల్ ఆవరణలో జరుగుతుంది.

మంత్రివర్గం ఏర్పాటు: వెనుకబడిన వర్గాలది గ్భాంతి

కొత్త మంత్రివర్గం ఏర్పాటు పట్ల, శాఖల కేటాయింపు పట్ల ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన వర్గాల సంఘం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ముఖ్యమైన శాఖలన్నీ అగ్ర వర్గాలకే ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో 80 శాతం వున్న వెనుకబడిన వర్గాలవారు మొత్తం 22 మంది మంత్రులలో 8 మంది మాత్రమేవని పేర్కొన్నది. విస్తరణలో వెనుకబడిన వర్గాల వారికి 90 శాతం ప్రాతినిధ్యం కల్పించగలరన్న ఆశాభావాన్ని ఈ సంఘం వ్యక్తం చేసింది.

అంజయ్యకు పెడ్యూల్డు కులాల అభినందన

షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘాల సమాన్య కన్వీనర్ శ్రీ కోట గురుమూర్తి నూతన ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యను అభినందించారు. బలహీన వర్గాల అభ్యున్నతికై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించిన అభ్యుదయ విధానాలు శ్రీ అంజయ్య నేతృత్వంలో బాగా అమలు జరుగగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శ్రీ కె. ప్రభాకరరెడ్డికి హోంమంత్రి పదవి ఇచ్చినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఆయనకు పారిజనులు, ఇతర బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలను అంతమొందించే సాహసం వున్నదన్నారు.

ఎలక్ట్రానిక్స్ ఎక్స్‌పో-80

హైదరాబాద్ ముకరంజాహి రోడ్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 24 నుండి 30 వ తేదీవరకూ జరుగుతోంది. దేశంలోని పెద్ద, చిన్న పరిశ్రమలన్నీ ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నట్లు ఒక పత్రికా ప్రకటన తెలిపింది. ఇంతపెద్దస్థాయిలో హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ జరుగడం ఇదే ప్రథమం.

ఈ ఎగ్జిబిషన్ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ హోబీ పోటీ కూడా జరుగుతుంది. వివరాలను ఎగ్జిబిషన్ సొసైటీ, ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాదు—500001 చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

నవంబరు 1 నదుకాణ సిబ్బందికి శలవు

నవంబరు 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా దుకాణాలు, సంస్థలు తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ప్రకటన చేసినట్లు ఆంధ్రప్రదేశ్ దుకాణ సిబ్బంది సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం, ఆంధ్రప్రదేశ్ అఖిల దుకాణ సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ తెలియజేశారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర మంతటా సమర్థంగా అమలుపరచవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

కవి సమ్మేళనం

మానస ఆర్ట్ థియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీ (కుక్కుడవల్లి)లో కవి సమ్మేళనం జరిగింది. స్థానిక పారిశ్రామిక వేత్త డాక్టర్ ఎస్. ఆర్. రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనంలో ఆచార్య తిరుమల, సుధామ, శేషం రామానుజాచార్యులు, తుంగతుర్తి, ఎస్. వెంకట రంగారెడ్డి, రఘుశ్రీ, వసంత కృష్ణ, డి. వై. గిరి, సంజీవరెడ్డి, కె. వి. లక్ష్మి, డాక్టర్ వాసా ప్రభావతి, జ్యోతిర్మయి, శ్రీమతి సీతా శరత్‌చంద్ర, కామర్సు సీతామహాలక్ష్మి ప్రభృతులు కావ్య గానం చేశారు.

శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇటీవల స్తబ్దత పొందిన సాహిత్య కార్యక్రమాలు మళ్ళీ బహుళంగా నిర్వహింపబడటం ముదావహమైన విషయమని నేటి యువతరంలో అనేక మంది లబ్ధప్రతిష్ఠులైన వారికంటే చక్కని కవిత్వాన్ని వ్రాస్తున్నారని అటువంటి హృదయస్పందన కలిగించే కవిత్వాన్ని ఆస్వాదించే అవకాశం ఈలాంటి కవి సమ్మేళనాల్లోనే లభిస్తుందని అన్నారు.

ముఖ్యఅతిథి డాక్టర్ ఎస్. ఆర్. రావు మాట్లాడుతూ యువ కవుల కవితా సంకలనాల ప్రచురణకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని, త్వరలోనే సంస్థ మినీ కవితా సంకలనం ప్రచురిస్తే బాగుంటుందని అన్నారు.

సంస్థ హితవరులు శ్రీ జె. బి. రాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యతను ప్రతిబింబించే సాహిత్యానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.

తొలుత రఘుశ్రీ స్వాగతం చెప్పగా, శ్రీ ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

బాలానందం పోటీలు వాయిదా

ఆంధ్రబాలానంద సంఘము వారిచే నిర్వహింపబడుతున్న బాలల నాటకోత్సవాల పోటీ తేదీలలో అనివార్య కారణాలవలన మార్పు చేయవలసి వచ్చినదని సంఘ కార్యదర్శి శ్రీ న్యాయపతి రాఘవరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. వివరాలకు సంఘ కార్యాలయము లో తెలియజేయబడును. ఫోను 61443.

యాదవ సంక్షేమ సమితి కార్యవర్గం

రాష్ట్ర యాదవ సంక్షేమ సమితి కార్యవర్గాన్ని ఎన్నుకొంది. అధ్యక్షులు: శ్రీ ఎం. అమృతరావు యాదవ్, ఉపాధ్యక్షులు: సర్వశ్రీ కుందేటి వీరరాఘవెయ్య (కృష్ణా), బమ్మిడి సన్యాసిరావు (విశాఖపట్నం), గొల్లవేంకటేశ్వర రావు (ఖమ్మం), ప్రధాన కార్యదర్శులు: శ్రీమతి లలితారావు యాదవ్, శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ ఇ. లక్ష్మయ్య, ఆలేం శ్రీనందయ్య, ఎం. పాండుయాదవ్, సంయుక్త కార్యదర్శులు: సర్వశ్రీ దేశా సత్యనారాయణ, పిల్లనగోళం కృష్ణయాదవ్, వై. నర్సింగరావు, బమ్మి అప్పలరాజు, బమ్మిడి కృష్ణారావు, కోశాధికారి: శ్రీ ఎ. పద్మనాభయ్య.

మలక్‌పేట జూ. కా. విద్యార్థుల గైర్‌హాజర్

మలక్‌పేట న్యూ గవర్నమెంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు గురువారంనాడు తరగతులను బహిష్కరించారు. తెలుగు, ఇంగ్లీషు, తెలుగు జూనియర్ లెక్చరర్లను వెంటనే నియమించాలని, భవనం, ఫర్నిచర్ కావాలని, వ్యాయామ క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు. అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం కనిపించలేదని కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. మల్లయ్య తెలియజేశారు.

ధన్వంతరి జయంతి సంఘం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధన్వంతరిజయంతి డా. ఆచంట లక్ష్మీపతి శత జయంతి ఉత్సవాల సంఘం ఏర్పాటైంది. ఈ సంఘానికి భారతీయ వైద్య, సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, అధికార భాషా సంఘాధ్యక్షులు శ్రీ వందేమాతరం రామచంద్రరావు పోషకులుగా వుంటారు.

అధ్యక్షుడు డా. డి. వి. సుబ్బారెడ్డి, నిర్వాహక అధ్యక్షుడు డా. రాం నివాస్ శర్మ.

డా. హెచ్. కిషన్‌సింగ్, డా. డి. ఎల్. నారాయణ, డా. పి. నారాయణరెడ్డి, డా. టి. శేషగిరిరావు, డా. డి. రాధాకృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగానూ, శ్రీ పి. బి. ఏ. వెంకటాచారి ప్రధాన కార్యదర్శిగానూ, డా. డి. శివానందం సమాచార ప్రసార కార్యదర్శిగాను, డా. వి.ఎస్. పాటిల్ (పరిశోధన) నిర్వహణ కార్యదర్శిగాను, డా. ఆ మ మూర్తి కార్యదర్శిగాను, డా. జె. సత్యనారాయణ కోశాధికారిగాను ఎన్నికైనారు.

డా. దివాకర్, డా. ఐ. సంజీవరావు, డా. ఐ. డి. శాస్త్రి, డా. బి. రామారావు, డా. పి. శేషిరెడ్డి, డా. పురుషోత్తందేవ్, డా. రాఘవాచారి, డా. వి. కృష్ణమూర్తి, డా. టి. శ్రీపతిరావు, డా. ఏ. ఎన్. రెడ్డి, డా. కాలిదాస్ కిస్తీ, డా. సోమయాజులు, డా. గాయ సత్యంరాజు, డా. వి.టి.వి. రంగాచార్యులు, డా. విద్యాసాగర్, డా. రాందేవ్, డా. దత్తాత్రేయరావు, డా. రమేష్ బాబు, డా. రేఖా కులకర్ణి, డా. ఎస్. పాను మంతరావు కార్యవర్గం సభ్యులు.

ముఖ్యమంత్రికి అసిస్టెంట్ సర్జన్ల శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం కార్య నిర్వాహకులు ముఖ్యమంత్రి డా. టి. అంజయ్యను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సమస్యలను, డిప్యూటీ సివిల్ సర్జన్ల సమస్యలను కొత్త ప్రభుత్వం పరిశీలించి త్వరలో పరిష్కరించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శ్రీ ఏ. మదన్‌మోహన్, శ్రీ జి. వెంకటస్వామి తిరిగి పూర్వపు శాఖలతోనే మంత్రులుగా చేరినందుకు కూడా ఈ సంఘం హర్షాన్ని వ్యక్తం చేసింది.

రాష్ట్ర విద్యార్థి యూనియన్ ఆశయాలు

ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ కె. జగదీశ్వర రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యను కలిసి తమ పార్టీ ఆశయాలను తెలియ చేశారు.

విద్యార్థుల యొక్క న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చటం, విద్యార్థులలో సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించుటకు సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయడం తమ పార్టీ యొక్క ఆశయాలు అని.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బహుశ 7,8 తారీఖులలో తిరుపతికి వచ్చి తమ సంస్థ ప్రారంభోత్సవం చేయవచ్చునని సంస్థగౌరవ అధ్యక్షుడు శ్రీ డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. జగదీశ్వరరెడ్డి విజయవాడలో పి. జి. సెంటరు పెటే ంచవలెనని, ఇంటర్ మీడియట్ పరీక్షా ఫీజు 50 రూ. తగ్గించవలెనని కోరారు.

సికింద్రాబాద్ రైల్వే కళాశాల బి. కాం. రెండవ సంవత్సరం విద్యార్థిని సార్జంట్ మేజర్ కువారి శ్రీవల్లి ఏంజెల్ మేయర్స్ (18)ను రాష్ట్ర ప్రతినిధిగా కెనడా పర్యటనకు ఎంపిక చేశారు. యూత్ ఎక్స్ఛేంజు కార్యక్రమం కింద కువారి ఏంజెల్ ఒకటి రెండు రోజులలో కెనడా వెడుతుంది. కెనడా పర్యటనకు ఈమెతోపాటు దేశంలోనుండి మరో ఐదుగురు ఎన్. సీ. సీ, బాలికలు ఎంపికయ్యారు. కువారి ఏంజెల్ వాయుసేనా విభాగంలో శిక్షణ పొందుతున్నారు. పైరింగ్, క్విజ్, డ్రిల్, టర్నవుట్ పోటీలలో ప్రథమురాలిగా నిల్చిన ఈమెను ఉత్తమ కేడెట్‌గా కూడా నిర్ణయించారు. ఈమె బొంబాయిలో జన్మించారు.

దేవరకొండ తాలూకాపోలీసులపై సి. పి. ఐ. నాయకుల ఆరోపణ

నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలోరని, వారిని అనేక హింసలకు గురి చేస్తున్నారనీ, అందులో కొంతమంది పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వారు పేర్కొన్నారు.

గత 28, 29 తేదీలలో టి. గౌరారం, కందుకూరు, ఖానాపురం, గొండబోయిన పల్లి గ్రామాలలో పోలీసులు దాడి జరిపి, పేద హరిజన స్త్రీల మెడలోని మంగళ సూత్రాలు, ఇతర చిన్న బంగారు ఆభరణాలను, లాక్కొని వెళ్ళారని వారు శ్రీ అంజయ్య దృష్టికి తెచ్చారు.

దొడ్డి కొమయ్య అనేక సి. పి. ఐ. కార్యకర్తను అమానుషంగా కొట్టగా ఆయన చేతులు విరిగిపోయాయని, బారు భాస్కర్ ఇంట్లో రవుడీలు పడి నమస్తం దోచుకొని పోగా పోలీసు రిపోర్టిస్తే ఏమీ పట్టనట్టు వూరుకున్నారని, నల్గొండ జిల్లా నుండి సి. పి. ఐ. వారు వెళ్ళిపోవ్రబిందిగా పోలీసు సూపరింటెండెంట్ బెదిరించారని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పూర్తిగా వైఫల్యం చెందారనివారు పేర్కొన్నారు.

జిల్లాలో శాంతిభద్రతలు, పోలీసుల జులుం పట్ల ముఖ్యమంత్రి తక్షణం జోక్యం కలిగించుకొని ఆగిన చర్య గైకొనాలని వారు విజ్ఞప్తి చేశారు. (హి.స.)

సూర్యాపేటలో లేడీ డాక్టరులేని ప్రభుత్వ ఆస్పత్రి

నల్గొండ జిల్లా సూర్యాపేటలోని తాలూకా ప్రభుత్వ ఆస్పత్రిలో గత రెండేండ్లుగా లేడీడాక్టరు లేనందు వల్ల స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

లేడీడాక్టరు లేనందు వల్ల ప్రయివేట్ ఆస్పత్రులు రద్దీగా వుంటున్నాయి. ఈ ఆస్పత్రులు కేవలం ధనికులకే పరిమితం కావున మధ్యతరగతి, పేద వర్గాలకు చెందిన స్త్రీలు ఇక్కట్లు పడుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వెంటనే లేడీ డాక్టరును నియమించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రా బాంకు చేరు 3.6 లక్షల రుణాలు పంపిణీ

ఆంధ్రా బాంకు భువనగిరి బ్రాంచివారు మెదపల్లి గ్రామాన్ని ఇటీవల దత్తత చేసుకున్నారు.

ఉపాధి కల్పనకు, గొర్రెల యూనిట్లు ఆరంభించేందుకు, కొత్త బావుల త్రవ్వకానికి గాను 38 మందికి బాంకువారు రు. 3.6 లక్షల రుణాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ పి. రమాకాంతరెడ్డి ప్రసంగిస్తూ, ఇందులో నిరుద్యోగులైన యువకులకు ఎక్కువగా రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

కోళ్ల యూనిట్లను ఆరంభించేకు గాను ఒక్కొక్కరికి రు. 20 వేల చొప్పున రుణాలు అందజేయడం జరిగిందన్నారు. ఎస్. ఎస్. డి. ఎ. నుండి ఈ కొత్త యూనిట్లకు రు. 3 వేల చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుందన్నారు. ఆంధ్రాబాంకు(వరంగల్) ప్రాంతీయ అధికారి శ్రీ జి. మూల కొండారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ కె. నరసింహారెడ్డి శ్రీ కె. నాగేందర్‌రావు ప్రభృతులు మాట్లాడారు. తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ సి. రామకృష్ణారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

కిరోసిన్ దొరకక ప్రజల ఇక్కట్లు

దేవరకొండ తాలూకాలో కిరోసిన్ దొరకక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తాలూకా హరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రాములు ఒక ప్రకటనలో తెలియజేశారు. కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌లో లీటరు 3 రూపాయలకు అమ్ముతున్నారని ఆయన తెలిపారు. కిరోసిన్ సక్రమంగా సరఫరా చేయాలని ఆయన అధికారులను కోరారు.

నల్గొండ జిల్లా

సూర్యాపేటలో పోస్టల్ డివిజన్‌కు ప్రారంభోత్సవం

సూర్యాపేటలో కొత్తగా ఏర్పాటు చేయబడిన పోస్టలు డివిజన్‌కు తపాలాశాఖ డైరెక్టరు శ్రీ వి. సైదులు ప్రారంభోత్సవం చేశారు.

మిర్యాలగూడ, సూర్యాపేట హెడ్‌పోస్టాఫీసులు నకిరేకల్, కోదాడు, హుజూర్ నగర్, తుంగతుర్తి తాలూకాల తపాలా కార్యాలయములు ఈ డివిజన్ క్రింద నల్గొండ డివిజన్‌తో సంబంధం లేకుండా స్వతంత్రంగా పని చేయగలవని ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన విలేఖరుల సమావేశములో ఆయన చెప్పారు.

తాము 70 బ్రాంచి పోస్టాఫీసుల స్థాయిని ఇ. డి. సబ్‌పోస్టాఫీసుల స్థాయికి పెంచనున్నటు ఈ కార్యక్రమాన్ని వచ్చే జనవరినాటికి పూర్తిచేయ నున్నటు ఆయన అన్నారు. తపాలా కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణము, అవసరమైన ప్రదేశములలో భవనాలకు మరమ్మతులు, ప్రాముఖ్యత గల పట్టణములలో సిబ్బందికి క్వార్టర్లు నిర్మించటానికి యోచిస్తున్నటు అందుకు స్థల సేకరణ, గృహముల నిర్మాణము నల గొండ, సూర్యాపేట, మిర్యాలగూడలో తీసుకొనుచున్నటు ఆయన తెలిపారు.

నల్గొండ జిల్లాలో 15 ఇ. డి. సబ్ పోస్టాఫీసులు పారిశ్రామికవాడలలో త్వరితగతిని అభివృద్ధి చెందుచున్న ప్రదేశాలలో నూతనముగా ప్రారంభించనున్నటు సూర్యాపేట వెంకటేశ్వర కళాశాలకు వెంకట్రాపురం, కొత్త బస్సుస్టాండులో, జమ్మిగడ్డలో మిర్యాలగూడ సిమెంటు కర్మాగారము గల ప్రదేశములోను, భువనగిరిలో ఇటువంటి ఇ. డి. సబ్ పోస్టాఫీసులు తెరువనున్నటు ఆయన చెప్పారు. నల గొండ జిలాలో వివిధ తాలూకా లనుండి జిలా కు, జిలా నుండి ముఖ్యమైన తాలూకాలకు ఉత్తరముల బట్వాడా క్రమబద్ధం చేయటానికి ప్రత్యేక మేల్ బ్యాగ్ సంపే ఏర్పాటు చేస్తున్నటు ఆయన అన్నారు. ఉత్తరాల బట్వాడాలో జాప్యం జరుగకుండ ఉండేందుకు సూర్యాపేట నుండి హైదరాబాద్, విజయవాడలకు డైరెక్టు మేల్ బ్యాగ్‌లు రోజూ రెండుసార్లు ఉదయం 7 గం. ముందుగా పోస్టు చేయబడిన ఉత్తరములు 10వగంటలకు హైదరాబాదు చేరునటు మ. 3 గం.లకు అదేరోజు బట్వాడాకు వీలు కలుగునటు ఏర్పాటు చేయనున్నటు ఆయన పేర్కొన్నారు.

అలస్య రుసుము (లేట్ ఫీ) 20 పైసా స్టాంపులు అదనముగా అంటించి పోస్టు చేయు సౌకర్యం ప్రతిరోజూసా. 6 నుండి 7 గం. వరకు, ఆదివారం 10 నుండి 12 మరియు 3 నుండి సా. 6 గం. లేట్

దసరా వేడుకలు

వరంగల్ జిల్లా హనుమకొండలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పండుగల్లో వరంగల్ సమైక్యతా సంఘంవారు జనూహాభారాలతో ఘనంగా జరిపారు.

ముఖ్యఅతిథిగా విచ్చిన సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ పొయ్యగీవారి ప్రసంగిస్తూ అన్ని పక్షాలవారు రాజకీయంతో కలసి మెలసి వుండాలని కోరారు. మతసామరస్య విషయంలో ఇతరులకు మార్గదర్శకులుగా వుంటున్నందుకు వరంగల్ ప్రజలను అయన కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన సమైక్యతా సంఘాధ్యక్షుడు శ్రీ కాలోజి రామేశ్వరరావు ప్రసంగిస్తూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సమైక్యతా సంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడు శ్రీ సోమసుందరం, సర్వశ్రీ అబ్దుల్ బాదర్, కృష్ణ జనార్దన రెడ్డి, నరసింహారావు భండారి, సదాశివరావు. రహమాన్ షరీఫ్ మౌల్వీలు అన్ని మతాల వారిలో సదవగాహన పెంపొందించేందుకు సమైక్యత సంఘం నిర్దిష్టమైన పాత్ర వహించాలన్నారు.

సమైక్యతా సంఘంలో కార్మిక నాయకులను చేర్చుకోవాలని సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ కళిదాసు విజ్ఞప్తి చేశారు. తొలుత శ్రీమతి హబీబానజీం ఇస్మాయిలి మతతరపున ఆహూతులకు స్వాగతం చెప్పారు. ఆల్. డి. వో. సంఘం కన్వీనర్ శ్రీ మనోహర్ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. అనంతరం అతిథులకు మిఠాయి పంచి పెట్టారు.

భద్రత కాళి దేవాలయంలో

వరంగల్ లోని భద్రకాళి దేవస్థానం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పట్టణ శివారులోని భద్రకాళిటాంక్ బండ్‌మీద గల దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమాలను వేలాది భక్తులు తిలకించారు.

హనుమకొండలోని సంగీత, నృత్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హనుమంతరావు హిందుస్థానీ గాత్రకచేరి చేశారు. శ్రీ షేక్‌చంద్ సాహెబ్ బృందం నాదస్వర కచేరి చేశారు. శ్రీ దివాకర్ల వేంకటావధాని 'సౌందర్యలహరి' ఉపన్యాసం చేశారు.

దేవస్థానం కమిటి వారు రు. 2.40 లక్షలతో దేవాయి జీర్ణోద్ధరణకార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు ప్రభుత్వం రు. 1,78,500 మంజూరు చేసింది. ప్రజా విరాళంగా రు. 60 వేలు సేకరించాలని దేవస్థానం కమిటీ నిర్ణయించింది.

పె. కులాలవారికి 238 ఇళ నిర్మాణం

పెద్దుల్లడుకులాలకు సంక్షేమ కార్యక్రమాల క్రింద పోచారం, మైలారం గ్రామాలలో 238 పక్కా ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం రు. 476000 మంజూరు చేసిందని పరకాల బా కు బి. డి. వో. శ్రీ డి. పాండురంగరాజు తెలియ జేశారు. ఇళ నిర్మాణ పని చురుకుగా సాగుతున్నదన్నారు. ఒక్కొక్క ఇంటికి రు. 2 వేలు వ్యయం అవుతుందని, ఇందులో షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ సంస్థ వెయ్యి రూపాయలు మంజూరు చేసిందని, ప్రభుత్వం రు. 400 సబ్సిడీ ఇచ్చిందని, మిగతా రు. 600 ఇంటి యజమానే భరించాలని ఆయన తెలిపారు.

నవంబరు 3 నుండి కాకతీయ యూనివర్సిటీ పి. జి. కోర్సులు

కాకతీయ విశ్వవిద్యాలయ ఎం. ఎ, ఎం. ఎస్. సి. ఎం. కాం. (ప్రీవియస్ ఫైనల్) తరగతులు తొలుత ప్రకటించిన విధంగా అక్టోబరు 27 నుండి కాక నవంబరు 3 నుండి ఆరంభమవుతాయి. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 1 నుండి హాస్టళ్లు తెరువ బడుతాయన్నారు.

బంజారా కుటుంబాలకు అభివృద్ధి పథకం

వరంగల్లు జిల్లాలోని 61 గ్రామాలలో ఉండే 1235 బంజారా కుటుంబాల వారి అభివృద్ధి నిమిత్తం రూ. 24.35 లక్షల ఖర్చు అయ్యే ఒక ప్రణాళికను సిద్ధంచేసినట్లు జిల్లా కలక్టరు శ్రీ తివారి సంఘటిత గిరిజన అభివృద్ధి ఏజెన్సీ సర్వసభ్య సమావేశంలో వెల్లడి చేశారు.

ఇందులో రూ. 11 లక్షలు జిల్లా సహకార కేంద్ర బాంకు అప్పులుగా ఇస్తుంది. పాడిపశువులు, ఎద్దు కొనుగోలుకి సబ్సిడీ లభిస్తుంది. ప్రాజక్టు అధికారి శ్రీ జి. జనార్దనరెడ్డి సాధించిన అభివృద్ధిపై ప్రసంగించారు. ఎం. జి. ఎం. ఆస్పత్రి సూపరింటెండెంటు శ్రీ కె. ఆర్. ప్రసాదరావు నేత్ర చికిత్స మొబైల్ యూనిట్ జిల్లాలో పర్యటన విశేషాలు తెల్పారు. శ్రీ పి. జనార్దనరెడ్డి లయన్సు సహకారం ఉంటుందని అన్నారు.

తెలంగాణా యన్. జి. ఓ. ల వరంగల్ యూనిట్

హనుమకొండలో తెలంగాణా యన్. జి. వో. ల యూనియన్, వరంగల్ తాలూకా యూనిట్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులు :— ప్రెసిడెంట్ : శ్రీ కె. ఎం. ఎ. రజాక్ (రెవెన్యూశాఖ) ఉపాధ్యక్షులు: శ్రీ టి. లక్ష్మి నారాయణరెడ్డి (కమర్షియల్ టాక్సు) శ్రీ యన్. ప్రభాకరరావు (మెడికల్ హెల్త్) సెక్రెటరీ : శ్రీ కె. సత్యనారాయణ చారి (ఎడ్యుకేషన్) జాయింట్ సెక్రటరీ: శ్రీ టి. ఆనందం (పి. డబ్ల్యు. డి.) ట్రెజరర్ శ్రీ ఇ. జగ్గారావు (అగ్రికల్చరల్). ఎన్నికల్లో యన్. జి. వోలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు చేశారు.



కర్నూలునుండి తడకనపల్లి బస్సుకు జిల్లా పోలీసు అధికారి శ్రీ ఎ. కె. శ్రీవత్సవ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో తీసిన చిత్రం. ఫోటోలో డివిజనల్ మేనేజరు శ్రీ బి. కృష్ణయ్య, డిపో మేనేజరు శ్రీ ఎస్. కె. బాషా వున్నారు.

వరంగల్ జిల్లా

ఖొర్రం షహర్‌ను పట్టుకున్నట్లు ఇరాక్ ప్రకటన: ఇరాన్ ఖండన

బాగ్దాద్, అక్టోబరు 25:

ఇరాన్ రేవుపట్టణం ఖొర్రం షహర్‌ను పూర్తిగా తమ సేనలు స్వాధీనం చేసుకున్నట్లు ఇరాక్ శుక్రవారంనాడు ప్రకటించింది. అయితే ఇరాన్ రక్షణమండలి ఈ వార్తను ఖండించింది.

తీవ్ర పోరాటానంతరం షాట్—అల్ అరబ్ నదిగల ఈ రేవు పట్టణం తమ వశమైందని టెలివిజన్ కార్యక్రమాలను ఆపు చేసి ఇరాక్ ప్రత్యేకంగా ప్రకటించింది. ఈ పోరాటంలో ఇరాన్ తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నది. అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌కు రక్షణమంత్రి అద్నాన్ కైర్లా పొగుచేసి ఈ వార్త తెలిపారని వివరించింది.

ఈ యుద్ధం ప్రారంభమై నమూడు రోజులకే ఖొర్రం షహర్ తన వశమైనట్లు ఇరాక్ సెప్టెంబరు 25న ఒకసారి ప్రకటించింది. ఆతరువాత ఇలాంటి ప్రకటనలు మరో రెండు కూడా వెలువడ్డాయి.

భీషణ సంగ్రామంలో ఇరాకీ సేనలు ఇరానియన్ సేనలను పూర్తిగా తుడిచిపెట్టాయని ఇరాక్ సేనాని ఒకరు ఇవాళ తెలియచేశారు.

కరేన్ నదిమీద కీలకమైన వంతెనను పట్టుకోడంతో ఇరాన్ సేనలు ఎదిరించడం నిలిచిపోయిందని, ఖొర్రం షహర్ గవర్నరేట్ తమ వశమైందని ఇరాక్ తెలియ చేసింది.

అబదాన్‌కు పోయేదారి ఈ వంతెన మీదుగానే ఉంది. అంటే ఈ వంతెన ఇరాక్‌వశం కావడంతో అన్నివైపులనుంచి అబడాన్ దిగ్బంధించబడిందన్నమాట.

ఖొర్రంషహర్ పూర్తిగా తమవశమైందని ఇరాక్ నుంచి వెలువడిన వార్తలుపూర్తిగా అబద్ధమైనవని 'ఏజన్సీ ఫ్రాన్సు' వార్తా సంస్థకు ఇరాన్ రక్షణమండలి ప్రతినిధి ఒకరు తెలియచేశారు. నాలుగురోజులక్రితం ఖొర్రంషహర్‌కు ఇరాన్ ఖూనీషహర్ అని నామకరణం చేసింది.

ఇరాన్—ఇరాక్ మధ్య సాగుతున్న గల్ఫ్ యుద్ధాన్ని స్వప్రయోజనాలకు వాడుకోడానికి ప్రయత్నించవద్దని రష్యాను చైనా హెచ్చరించింది.

ఇరాన్—ఇరాక్ మధ్య పోరాటం ఆ రెండు దేశాల ప్రజలకు, వారి మిత్రులకు విచారం కలిగిస్తాయనడం నిస్సందేహమని, అయితే అది వారి శత్రువులకు సంతోషకారణంగా కనిపిస్తాందని నవమైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

సిద్దిపేట తాలూకాలో తీవ్ర అనావృష్టి

సిద్దిపేట అక్టోబరు 25:

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకాలో తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడుటంతో ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. గత మాసం నుండి ఎండలు మండిపోతున్నాయి. వేసవి కాలంలో కూడా ఇంత తీవ్రంగా ఎండలు లేవని ప్రజలు అంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడక చెరువులో నీరు లేదు. వర్షాలు పడక కుంటలలో నీరు లేకపోవటంవలన రైతులు చాలా తక్కువ స్థాయిలో వరిసాగు చేస్తున్నారు.

సిద్దిపేట తాలూకాలో గత పదిహేను రోజుల నుండి విద్యుచ్ఛక్తి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నందున వరిసాగులకు సైతం నీటి సరఫరా కాకపోవటంతో వరి పైరులు ఎండిపోతున్నాయి. వర్షాలు లేక రైతులు తీవ్రతముగా ఆందోళన చెందుతున్న సమయంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నందుకు రైతులు చాల నిరాశ చెందుతున్నారు. విద్యుచ్ఛక్తి తక్కువ వోల్టేజి రావటంవలనను అంతరాయం కలుగుతున్నందుకు తక్కువ వోల్టేజీ వస్తున్నందున కరెంటు మోటర్‌లు చాల కాలిపోవుచున్నవని రైతులు ఫిర్యాదు చేశారు. తాలూకాలో డీజల్ కొరతవల్ల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ తాలూకా రాజగోపాల్ పేట రెవెన్యూ వర్కిల్ గ్రామాలలో గత ఆరుసంవత్సరాల నుండి అనావృష్టికి గురి అవుతున్నారు.

సిద్దిపేట తాలుకాను కరువు ప్రాంతంగా ప్రకటించి యుద్ధప్రాతిపదికపై కరువు నివారణ పనులు చేపట్టవలసిందిగా సిద్దిపేట తాలుకా ప్రజలు ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు.

సిద్దిపేటలో 1298 లీటర్ల కిరోసిన్ పట్టివేత

మెదక్ జిల్లా సిద్దిపేటలో తాసిల్దారు వై. బాపురెడ్డి, డిప్యూటీ తాసిల్దారు డి. వెంకటరావు ఆక్రమముగా నిల్వచేసిన 1298 లీటర్ల కిరోసిన్ ఆయిల్ ను పట్టుకొన్నారు. ఆనందం వద్ద నుండి 326 లీటర్లు, అయిత రాచయ్య వద్ద నుండి 972 లీటర్లు పట్టుకొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు

సిద్దిపేట శిలా పారిశ్రామిక సంఘంచే నిర్మింపబడిన శ్రీ 'మహారేణుకాదేవి ఆలయంలో ఈ నెల 10 వ తేదీ నుండి 18 వరకుదేవీ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి.

శ్రీ రేణుకాదేవి మంత్రానుష్ఠానం, ఆవరణ పూజలు, శక్తిన్యాసము, కల్పోక్త విధానం మొదలగునవి శాస్త్రోక్తంగా జరిగాయి.

ఈ నవరాత్రులలో మమారు 10 వేల [illegible] యాన్ని సందర్శించారు.

సిద్దిపేటలో బతకమ్మ, దసరా పండగలను హిందువులు, బక్రీద్ పండగను ముస్లింలు అమితోత్సాహంతో జరుపుకున్నారు.

ఈ పండగల సందర్భంగా హిందువులు, ముస్లిమ్‌లు పరస్పర పండగ శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. (హి.స.)

తార్తూలో కూడా—

సోవియెట్ యూనియన్ లోని ఎస్తోనియా రిపబ్లిక్‌లో తార్తూ అనే నగరం ఉంది. ఇక్కడ సుమారు 1000 మంది కార్మికులు అక్టోబరు 1, 2 తేదీలలో సమ్మె చేసినట్లు స్వీడన్‌లో ఉంటున్న కొందరు ఎస్తోనియావారు అంటున్నారు. ఉత్పత్తి ప్రమాణాలు పెంచినందుకూ, ఉత్పత్తి బోనస్ చెల్లింపుకోసమూ సమ్మె జరిగిందిట. అధికారులు ఉత్పత్తి ప్రమాణాలని తగ్గించారు. బోనస్ సంవత్సరం చివర ఇస్తామని చెప్పి రాజీ చేసుకున్నారు. అంతేకాకుండా, బోనస్‌చెల్లింపుని అక్టోబరు 8 నాటికే చేశారుట.

(ఎ. ఎస్. సి. వార్త.)

దసరా పందిరిలోనే ఈద్ ప్రార్థనలు

కలకత్తా, అక్టోబరు 25:

దేశంలో మత సౌహార్దం లేదనుకోవడం పొరపాటని నిరూపించారు ఇక్కడి ప్రజలు.

ఏక్‌బల్‌పూర్ పాఠశాలలో ఈద్ ప్రార్థనలు జరుపుకోడానికి భారీ వర్షాలు పడటం వల్ల వీలు లేకపోయింది. ఈద్ ప్రార్థనా సంఘం దసరా పూజాసంఘంవారిని దసరా పూజలు జరిగిన పందిరిలో ప్రార్థనలు జరుపుకోనిమ్మని కోరింది. వారు అంగీకరించారు. నాలుగు రోజులపాటు హిందువులు దసరా ఉత్సవాలు జరుపుకున్న అదే పందిట్లో ముస్లింలు ఈద్ ప్రార్థనలు జరుపుకున్నారు.

రూపాయి విలువ తగ్గింపు

బొంబాయి, అక్టోబరు 25:

పౌండు స్టెర్లింగుతోమారకంలోరూపాయి విలువను 0.54 శాతం తగ్గిస్తూ రిజర్వు బాంకు ఒక ప్రకటన జారీ చేసింది. క్రొత్త రేట్లు ఇలా వుంటాయి.

కొనుగోలు: రు. 100 లకు పౌండు స్టెర్లింగు 5.3191. అనగా స్టెర్లింగుకు రు. 18.80 పై.

అమ్మకం:— రు. 100 లకు పౌండు స్టెర్లింగు 5.2910, అనగా స్టెర్లింగుకు రు. 18.90 పై.

ప్రతిపక్షాల ఆందోళనల్లోని కుతంత్రాలు: ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

కాంగ్రెసేతర ప్రభుత్వాల హయాంలో బాగా దెబ్బతిన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని మరమ్మతు చేసే పనిలో తమ ప్రభుత్వం నిమగ్నమై వుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

వాల్మీకి మహర్షి జయంత్యుత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ప్రజల ముఖ్యసమస్యలను తీర్చడానికి ఉత్పత్తిని అధికం చేయటానికి తగు వాతావరణం సృష్టించేందుకు ప్రజలు, ముఖ్యంగా పేదలు సహకరించాలని అభ్యర్థించారు.

తమ ప్రభుత్వం మందంగా సాగుతున్న మాట నిజమేనని, ప్రతిపక్షాలవారు సామ్యవాదానికీ, పేదలకూ, హరిజనులకూ వ్యతిరేకంగా ఆందోళనలూ, ప్రచారాలూ సాగించినా తమ ప్రభుత్వం ప్రజలనుండి సుహృద్భావం లభిస్తే ఈ పరిస్థితిని అధిగమించగలదనీ ఆమె అన్నారు.

తమ రాజకీయ ప్రత్యర్థులు పేదలపక్షాన కంకణం అనే ముసుగులో కుతంత్రాలు పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. "వారు అధికారంలో వున్న మూడేళ్ళలో ఆర్థిక వృద్ధినూ, జాతీయ స్వరూపాన్నీ ధ్వంసంచేశారు. అగ్ర వర్ణాలు, పై తరగతులవారి శ్రేయస్సు పెంచటంకోసం కృషి చేశారు. పరిస్థితిని చక్కదిద్దటానికి యిప్పుడు మేము చేయవలసింది ఎంతో వుంది. ఇందుకు సమయం కావాలి. పని ప్రారంభమైంది. అయితే మెల్లగా ముందుకు సాగుతున్నదనుకోండి. ఇటీవలికాలంలో కొందరు పారిశ్రామికులు మరింత ధనికులైన మాట నిజమే. అవసరవస్తువుల ఉత్పత్తి దేశంలో తగ్గిపోవడమే దీని ప్రధాని విమర్శించారు.

ఎం.ఎస్. రావ్‌కు యూత్ కాంగ్రెస్ వ్యవహారాలు అప్పగింత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

ఇందిరాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. సత్యనారాయణరావు పదవీ బాధ్యత స్వీకరించారు. యువజన కాంగ్రెస్ వ్యవహారాలను చూడవలసిందిగా ఆయనను పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి కోరారు.

శ్రీమతిగాంధి పార్టీ ప్రధాన కార్యదర్శులు అర్గురీనీ నమూనేత పరచి వ్యవస్థకు సంబంధించిన వివిధ పనులను వారికి కేటాయించారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులైన ఆంధ్రులలో శ్రీ సత్యనారాయణరావు ఆరవ వారు. రాజకీయాలలో ప్రవేశించినప్పటినుంచీ యువజన కాంగ్రెస్ కార్యకలాపాలతో ఆయనకు సన్నిహిత సంబంధం వుంది.

ఇదివరలో కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులైన ఆంధ్రులలో కలనల్ దుగ్గిరాలగోపాలకృష్ణయ్య, కాళావెంకటరావు, అల్లూరి సత్యనారాయణరాజు, పి. వి. నరసింహారావు, వి. బి. రాజు ఉన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి పార్టీ అధ్యక్షురాలుగా ఉండగా ప్రధానకార్యదర్శి అయిన ఆంధ్రులలో శ్రీ సత్యనారాయణరాజు రెండవ వారు. 1959లో శ్రీమతిగాంధి పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

ఉద్యమానికి చర్చలకు సమాన ప్రాముఖ్యం

గౌహతి, అక్టోబరు 25:

విదేశీయుల సమస్యపై అందరకు ఆమోదయోగ్యమయిన పరిష్కారం రూపొందించడానికి జరుగవలసిన చర్చలకు, ఉద్యమానికి సమాన ప్రాముఖ్యం ఇస్తున్నామని అస్సాం విద్యార్థి యూనియన్ ప్రకటించింది.

చర్చలు దీర్ఘకాలం సాగించడం ద్వారా ప్రభుత్వం ప్రజల మనోనిబ్బరాన్ని బలహీనపరచాలని చూస్తున్నట్లు ఆరోపించింది. ఉద్యమాన్ని అణచడానికి చర్చలను సాధనంగాఉపయోగిస్తున్నట్లు తెలిపింది.

విశాఖలో ప్రత్యేక రాడర్

అలహాబాద్, అక్టోబరు 25:

ఆసియాలో ఎక్కడా లేని ఒక ప్రత్యేక తరగతి రాడార్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్మించారు.

భూమి వాతావరణంలో ప్రవేశించే ప్రతి ఉల్కను కనిపెట్టే సామర్థ్యం ఈ రాడార్‌కు ఉంది. జాతీయ శాస్త్ర విజ్ఞాన అకాడమీ సమావేశంలో విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ రామచంద్రరావు ఈ విషయం వెల్లడించారు.

మామూలుగా కంటికి కనిపించని ఉల్కలను కూడా ఈ రాడార్ కనిపెట్టగలదని ఆయన అన్నారు. అంతరిక్ష శాస్త్రవిజ్ఞానంలో సాధించిన విజయాలు అనే అంశంపై ఏర్పాటైన సదస్సులో అధ్యక్షోపన్యాసం చేస్తూ, భూమి వాతావరణ పరిధి మధ్యలో జరిగే మార్పులను కొలవడానికి కూడా ఈ ఆటోమేటిక్ రాడార్ ఉపయోగించగలదని ఆయన అన్నారు.

జపాన్ నుంచి ప్రపంచానికి వ్యాపిస్తున్న పిల్లల వ్యాధి

జపాన్ పిల్లలలో ప్రారంభమైన "కావసాకి వ్యాధి" ఇప్పుడు ప్రపంచం అంతటా వ్యాపిస్తోంది. ఈ వ్యాధిని 1961లో జపాన్‌పిల్లలలోటోక్యోలోని రెడ్‌క్రాస్ చికిత్సా కేంద్రంలో డైరెక్టర్. డాక్టర్ టామిసాకు కావసాకి కనుగొన్నారు. అందుచేత ఈ వ్యాధికి ఆయన పేరు పెట్టారు. 1978 వరకు ఈ వ్యాధికి 20 వేల మంది పిల్లలు గురి అయ్యారు.

వాతావరణ కాలుష్యంవల ఈ వ్యాధి వస్తున్నదని జపాన్‌వారు భావిస్తున్నారు ఈ వ్యాధి టోక్యో అభాతం ప్రక్కన ఉన్న పారిశ్రామిక ప్రాంతంలో బాగా అధికంగా ఉండడమే ఇందుకు కారణం. ఈ వ్యాధికి అసలు కారణం ఏమిటో స్పష్టంగా తెలియడంలేదు కాని ఇది నెమ్మదిగా జపాన్ అంతటా వ్యాపించింది. తర్వాత ఇప్పుడు ఇతర దేశాలకు ప్రాకింది.

ఈ వ్యాధి ప్రతి లక్షమంది పిల్లలలోను ఇరవై మందికిపై గా సోకినట్లు కనుగొన్నారు. ఇది బాలికలలో కన్నా బాలురలో హెచ్చుగా ఉంది.





ధర్మవరంలో లయన్స్‌క్లబ్ వారు 'చెవిటి మూగ' ఉచిత చికిత్సా శిబిరాన్ని నిర్వహించినప్పుడు తీసిన చిత్రం.

జెహాద్ అంటే...

21-8-80న ఆంధ్రపత్రికలో శ్రీ నాగప్పగారివ్యాసం 'జెహాద్ నిలపాలి' ప్రచురితమైంది. అందులో వారు జెహాద్ అనే నినాదానికి అభ్యంతరం తెలిపారు.

'జెహాద్' పదము ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో పరిశీలించిన పిమ్మట అది ఉచితమైనదో కాదో చెప్పటం సమంజసంగా ఉంటుంది. ఆర్య వావర్తము, భారత దేశము, హిందూ దేశము ప్రపంచ మంతటా సమానార్థకాలుగా ఉపయోగింపబడుతూ ఉన్నవి. హిందూ ముస్లిమ్ వివాదాన్ని పెంచి పోషించిన వారు భారత దేశాన్ని పాలించే రోజుల్లో కూడ మన పాటశాలలో ఉపయోగించిన అట్లాసులో 'హిందూ దేశము నైసర్గిక స్వరూపము' హిందూ దేశ చరిత్ర అని పాఠ్య గ్రంథాలలో ఉండేది. అప్పుడు మన దేశంలో ఉన్న ముస్లిములు, క్రైస్తవులు, లౌకికవాదులు ఎవ్వరూ అభ్యంతరము చెప్పినట్లు కనుపించదు. దానికి కారణం అది వారికి [illegible] స్థాన్ రేడియోలో భారత దేశాన్ని 'హిందూస్థాన్' అని పిలవడం కనుపిస్తుంది. హిందూకుష్ పర్వత శ్రేణి, హిందూ మహా సముద్రం వంటి పేర్లు స్థిరపడిపోయినవి. మేదినీకోశము, బార్హస్పత్యము మొదలైన గ్రంథాలలో "హిమాలయాలనుంచి హిందూ మహా సముద్రము వరకు వ్యాపించియున్న దేశాన్ని హిందూ దేశము అంటారు" అని యున్నది. భరతుడు పాలించిన దేశం కావడం వల్ల భారత దేశం అయింది.

1947లో స్వాతంత్ర్యం రావడానికి పూర్వం హిందూ దేశము, హిందుస్థాన్ అనే పేరే ఎక్కువ ప్రచారంలో ఉండేది. నేతాజి సుభాస్ నిర్మించిన సైన్యం 'ఆజాద్ హిందూ ఫౌజ్' అనే పేరుతో ఉండేది. దాని కమాండర్లలో ఒకరు శ్రీ షానవాజ్ ఖాన్. ఆయనకు పేరులో ఎటువంటి అవాచిత్యము కనుబడలేదు. హిందూ మహాస్మృతీయ ఐక్యత కోసం పాటుబడ్డ జాతిపిత మహాత్మాగాంధి, సోషలిస్ భావాలను ఆకళింపు చేసుకొన్న పండిత నెహ్రూ, [illegible] జయ ఘోషను చేసిన వారే. శ్రీ నెహ్రూ పాలనలో స్థాపించబడినవే హిందూస్థాన్ ఏరోనాటిక్స్, హిందూస్థాన్ మెషీన్ టూల్స్, హిందూస్థాన్ షిప్పింగ్, జాగర్ఫ సిద్ధి చెందిన సంస్థలు. ఆ పేరకు నారు, నేడు ఎవ్వరూ అభ్యంతరం చెప్పడంలేదు. ఎందువల ?

హిందూ శబ్దం విస్తృతమైన అర్థంలో వాడబడుతున్నది. అది కేవలం ఒక ప్రత్యేకమైన ఆరాధనా విధానాన్ని సూచించేది కాదు. అందువల్లనే హిందూ శబ్దాన్ని నిర్వచించడం కష్టమైంది. హిందూ శబ్దాన్ని విన్నప్పుడెలా క్రైస్తవులు, మహమ్మదీయులపంగతేమిటని అడగడం జరుగుతున్నది. హిందూ శబ్దం మతపరమైనది కాదు. జాతి పరమైనది. హిందువు, ఇండియన్, భారతీయుడు సమానార్థకాలు. ఈ చారిత్రిక సత్యాన్ని దృష్టి లో పెట్టుకొన్నప్పుడు హిందూ శబ్దంలో మనకు సంకుచితమైన అర్థమేదీ కనుపించదు. అంతేగాక 'జెహాద్' అనే జయఘోష మనకు ఉత్తేజాన్ని గొలిపేదిగాను, స్వాభిమానాన్ని తట్టి లేపేదిగాను ఉన్నది.

—కె. శ్రీనివాసమూర్తి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna. - Phones; 36992, 35867

ఆంధ్రపత్రిక
ఆదివారం అనుబంధం

నూనె ఉత్పత్తి దేశాల ధరల విధానం

'ఒపెక్' ఉద్యమానికి బలం

సౌదీ అరేబియా తన నూనె (పెట్రోల్) ధరను బారెల్‌కు రెండు బారెల్స్ వంతున పెంచింది. 'ఒపెక్' నూనె సాధారణ ధర బారెల్ 35 డాలర్ల నుంచి 30 డాలర్‌లకు తగ్గింది. అంటె ధరల మధ్య ఒక రకం సంబంధం వున్నదన్నమాట. 'ఒపెక్' దేశాలు చేసే యిలాంటి నిర్ణయాలను ప్రతి ఒక్కరూ కనిపెట్టి చూస్తూం టారు. పెద్దపెద్ద నూనె కంపెనీల దుందుడుకు చర్యల నుంచి ఆత్మరక్షణ కలిపించే సంస్థగా మాత్రమే ఒపెక్ ఇరువది సంవత్సరాల కిందట ప్రారంభ మయింది. 1960 సెప్టెంబరులో బాగ్దాద్‌లో 'ఒపెక్' యేర్పాటయినప్పుడు 'బహు దేశాలుండే' సంస్థల (సభ్యు లుగా) నుంచి రక్షణ కలిపించగల సంస్థను యేర్పాటు చేసుకున్నామయని నూనెను ఉత్పత్తి చేసే దేశాలు భావిం చాయి. కానీ 'ఒపెక్' ఒక రూపం దాల్చి పని ప్రారంభించడానికి మరి 13 సంవత్స రాలు పట్టింది.

పలుకుబడి గల నూనె సంస్థలు క్రూడ్ ఆయిల్ బారెల్ ధర ఒక డాలర్‌గా నిర్ణయించగా ఇరువది సంవత్సరాల కిందటు నూనెను ఉత్పత్తి చేసే దేశాలు ఏర్పాటు చేశాయి.

1959, 1960 లలో నిలకడ ధరను రెండు సార్లు తగ్గించారు. వివిధ దేశాలు భాగస్థులుగా వుండిన సంస్థల చర్యల ఫలితంగా "నూనెను ఉత్పత్తి చేసే దేశాలు" సంస్థను యేర్పాటు చేసే ఆలోచన వచ్చింది. స్థిర ధరలో సగం నూనెను ఉత్పత్తి చేసే దేశాలకు ఆ రోజులలో లభించేది. ఏయిన పేర్కొన్న రెండు కోతల పర్యవసానంగా సౌదీ అరేబియా నూనె ధర బారల్‌కు 2.12 డాలర్ల నుంచి 1.94 డాలర్‌లకూ ఆ తర్వాత 1.84 డాలర్‌కూ తగ్గింది. దీని పర్యవసానంగా సౌదీ అరేబియా నూనె ధర పన్నెండు సంవత్సరాలలో 17 శాతం తగ్గింది. లిబియా నైజీరియాలలో కొత్తగా నూనెను కనిపెట్టిన ఫలితంగా యీ ధరల తగ్గింపులు సాధ్యమయాయి, ఇది ఆఖరు దెబ్బ అయింది. బహు దేశాలు వాటాదార్లుగా వుండిన సంస్థలు కాకపోతే మరొకరు ఇలాగే వ్యవహరించి వుండేవారు కాబట్టి 'ఒపెక్' యీ పరిణామానికి పూర్తి బాధ్యత వహించాలనటం సరికాదు.

ముడి నూనె అవశ్యకత

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ముడినూనెమీద అనాటికానాటికి ఇంకా యింకా ఎక్కువగా ఆధారపడు తున్న సంగతిని నూనెను ఉత్పత్తి చేసే దేశాలు ఇతోధికంగా అర్థంచేసుకొంటు న్నాయి. నూనెను ఉత్పత్తి చేసే వెనిజులా, ఇరాన్, కువైట్, సౌదీ అరే బియా దేశాల సమావేశాన్ని ఇరాక్ ప్రభుత్వం 1960 సెప్టెంబరులో యేర్పాటుచేసింది. బాగ్దాద్‌లో జరిగిన ఆ సమావేశం ఫలితం — నూనె ఎగు మతి చేసే దేశాల సంస్థ యేర్పాటు నిబంధనలూ, బడ్జెట్, సంస్థస్వరూపం, నిర్వహణ వివరాలపై చర్చలలో తొలి సమావేశాలు నిమగ్నమయాయి. సంస్థ అసలు లక్ష్యం యింకా చాలా దూరం గానే ఉండినవి. కాకపోతే వాగ్వివాదాలు జరిగాయి.

'ఒపెక్' 1971 వరకూ కాలం వృథా చేసింది. అయితే అలోగా చాలా తీర్మానాలు జరిగాయి. అధ్యయనాలు జరిగాయి, సభలు జరిగాయి, చర్చలు అనర్గళంగా జరిగాయి, ప్రకటనలు వెలువడినాయి. అసలు సమస్య నూనె ధర. 1973 ప్రారంభం నాటికి అది బారెల్‌కు 2.97 డాలర్‌లకు పెరిగింది. నూనెను ఉత్పత్తి చేసే మరికొన్ని దేశాలు ఆ పరిణామాలను గమనించు తూండినవి. కొంచెం ఆసక్తి కలిగించినా ప్రోత్సాహకరంగా మాత్రం లేవు ఆ పరిణామాలు.

క్వటార్ 1961 లోనూ, ఇండో నేషియా, లిబియా 1962 లోనూ, అబూదుబాయ్ 1967 లోనూ, అల్జీ రియా 1969 లోనూ, నైజీరియా 1971 లోనూ యీ సంస్థలో చేరాయి. ఈక్వెడార్, గాబన్, యునై టెడ్ యారబ్ ఎమిరేట్స్ 1974 లో చేరడంతో 'ఒపెక్' నిర్మాణం పూర్త యింది.

నూనె ధరలు తెలుపుతాయి

నూనె ధర పెరుగుదలల దృష్ట్యా, 'ఒపెక్' పరిణామాన్ని సులభంగా గ్రహించవచ్చు. 1960 నుంచి 1973 వరకూ నెమ్మదిగా పెరిగింది. 1973 నుంచి సంభ్రమం కలిగించేంతగా పెరి గిందని మనం గ్రహించాం. ఒక బారల్ నూనె ధర 60—73 సంవత్సరాల మధ్యకాలంలో 1.80 నుంచి 3 డాలర్ లకు పెరిగింది. దీన్నిబట్టి 'ఒపెక్' పేరు ఎలా వుంటే బాగుంటుందో గ్రహించలేమా ?

సౌదీ అరేబియా వంటి మితవాద రాజకీయ వ్యవస్థలున్న దేశాలకూ, అతి వాద రాజకీయ వ్యవస్థలు అమలులో వున్న అల్జీరియా, లిబియా, ఇరాక్ వంటి దేశాల మధ్య ఘర్షణల పర్యవ సానంగా నూనె ధర విషయంలో యేమి చేయడానికీ సాధ్యపడకుండాపోయింది.

అక్టోబరులో ఇజ్రేల్‌తో యుద్ధం జరగడంతో యారబ్‌ల తరపున మిత వాదులు పనిచేయ నారంభించారు. బలం గల 'శక్తిగా' 'ఒపెక్' రూపొందినది. నూనె సంస్థలను ఆయా దేశాల ప్రభు త్వాలు స్వాధీనపరచుకొనడంతో ముడి నూనె ధర ఇంత అని నిర్ణయించే అధి కారం ఆయా సంస్థలున్న దేశాల ప్రభుత్వాలకు లభించాయి. ఉత్పత్తిని తగ్గించి ఇజ్రేల్ దానిలో చేతులు కలిపే దేశాలకు నూనె ఎగుమతిని నిషే ధించారు.

'ఒపెక్' యీ విధంగా ఇజ్రేల్ మీద రాజకీయ ఒత్తిడిని కొనిరావడమే కాకుండా నూనెకు బ్రహ్మాండమైన గిరాకీ కల్పించింది. 1973—74 మధ్య నూనె ధర మూడు రెట్లు పెరిగింది. బారల్ ధర పది డాలర్‌లు దాటింది.

సంస్థ స్వరూపంలో మార్పులు

కొమగోలుదారు చెప్పినట్టు అమ్మే అంగడిగా కాకుండా అమ్మేవారు చెప్పే ధరకు కొనవలసిన పరిస్థితి యేర్పడేట్టు కొన్ని మార్పులు చేయటం వల్ల ఇది

| మిగతా 8 వ పేజీలో |

భారత రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి మాస్కో పర్యటనకోసం సెప్టెంబరు 24 న మాస్కోలో విమానం దిగినప్పుడు—వారికి వారి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మగారికి శ్రీ బ్రెజ్నేవ్ తదితర సోవియట్ నాయకులు విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం చెప్పిన దృశ్యం.

వీధి బాగోతాలు నేర్చిన అమెరికన్ యువకుడు

"రాజా వెడలె రవితేజము లలరగ
రాజా వెడలె
కుడి ఎడమల డాల్ కత్తులు మెరయగ
రాజా వెడలె..." అంటూ రాజాగారు సపరివారంగా—వాయిద్యగాళ్లతో సహా—తెరవెడలిరాగ గ్రామీణ ప్రేక్షకజనం ఉత్తేజంతో ఉల్లాసంతో ఈలలువేస్తూ చప్పట్లు చరుస్తారు.

కొన్ని దశాబ్దాల క్రితం వరకు — అంటే నేటి సినిమాలు అంతగా విస్త రించక ముందు — గ్రామీణులను అల రించిన వీధి భాగోతాల దృశ్యం ఇది. వీధి నాటకాలు నేడు దాదాపు కనుమరు గైనాయి. ఆనాడు ఆ గ్రామీణ కళను గ్రామీణులే పోషించేవారు. ఒక ఊరిలో మకాంవేసిన ఈ కళాకారులకు ఊరి ప్రజలే తిండితిప్పలు చూచేవారు. నాట కాలు ముగిసిన తరువాత గ్రామంలో ప్రతి కుటుంబమూ తృణమో, ఫణమో, గింజో గిట్రో ఇచ్చి పంపేవారు. ఆ గుడిసవాసులు (వీరిలో హెచ్చుమంది అస్తులు పోగొట్టుకొని పొట్టకోసం నగరాలకు వచ్చి మురికివాడలలో నివ సిస్తున్న ప్రజలు) నివసించేచోట పండగ నాటి ప్రతిరాత్రి "కూత్తాటవ్" వేస్తుం టారు. ఈ కూత్తాటవ్‌ని తమిళ నాడులో "తెరుకుత్తు" అనికూడా అంటారు. తెరు అంటే వీధి, కూత్తు అంటే నాటకం. నేటికీ తమిళనాడు గ్రామాలలో మాసూళ్ళులయిన తరువాత రాత్రి వెన్నలలో తెరుకూత్తు వేస్తుం టారు.

ఈ వీధినాటకాలవల్ల ఒకఅమెరికన్ యువకుడు మోజు పడ్డాడు. మోజు పడటమే తడవుగా వీధి భాగోతాలు ఆడటం నేర్చుకొనటం ప్రారంభించాడు. ఈ యువకుని పేరు రివర్ ఫ్రాస్కా, వయసు 33 సంవత్సరాలు, అమెరికన్ ప్రాచీన నగరాలలో ఒకటైన బాస్టన్ నివాసి ఈయన.

గత కొన్నేళ్లుగా ఈ యువకుడు మరుగున పడిన ఈ దక్షిణాది ప్రాచీన కళను అత్యంత దీక్షతో పరిశీలిస్తూ వచ్చాడు. పరిశీలించటమేగాదు — ఒక వీధి నాటకం బృందంలో చేరి ఈ కళను అభ్యసించాడు కూడా.

ఒకనాటి సాయంత్రం ఈ అమెరికన్ యువకునితోపాటు ఒక వీధి భాగోతపు బృందం--నేషలు వేసికొని మదరాసులోని అమెరికన్ సెంటర్‌లో ప్రత్యక్షమై అందర్నీ ఆశ్చర్యంలో ముంచివేశారు.

శ్రీ ఫ్రాస్కా, టఫ్ట్స్ యూనివర్సిటీకి

| మిగతా 8 వ పేజీలో |

తెరుకూత్తు కళపై పరిశోధన జరుపు తున్న అమెరికన్ యువకుడు రివర్ట్ ఆర్మండ్ ఫ్రాస్కా ఆ ప్రాచీన కళను ప్రదర్శిస్తున్న దృశ్యం.

"కర్ణమోక్షం" తెరుకూత్తు (వీధినాటకం) ప్రదర్శనలో ఒక ఘట్టం.
మరణశయ్యమీద ఉన్న కర్ణుని చిత్రించే ఘట్టమిది.

ప్రపంచ దృష్టి నాకర్షించిన రామప్ప దేవాలయ శిల్పం

ఓరుగల్లును పరిపాలించిన కాకతీయ రాజుల శిల్ప కళాభిమానానికి, దైవ భక్తికి ప్రబల తార్కాణంగా రామప్ప దేవాలయం ప్రసిద్ధి చెందింది. ఈ ఆల యానికి సమీపంలోనే రామప్ప చెరువు వున్నది. ఈ ఆలయం, చెరువు రెండూ అనాటి సుప్రసిద్ధ శిల్ప రామప్ప పేర వెలిశాయి.

రామప్ప ఆంధ్రప్రదేశ్‌లోని వరం గల్ పట్టణానికి సుమారు నలభైమైళ్ల దూరంలో పాలంపేటకు సమీపంలో వుంది. దీని నిర్మాణం క్రీ.శ.1213లో జరిగినట్లు, అప్పుడీ ప్రాంతం జన సంకీర్ణమైన పట్టణంగా విరాజిల్లినట్లు ఇక్కడి శాసనం ద్వారా తెలుస్తున్నది.

అయితే ఇప్పుడీ ప్రాంతం నిర్జన ప్రదేశంగా ప్రకృతి శోభతో విరాజిల్లు తున్నది.

ఎనిమిది మైళ్ల వైశాల్యంగల రామప్ప చెరువు మూడు ప్రక్కల కొండ లతో చుట్టబడి ఉత్తరంలో ఎత్తైన ఆనకట్టలో బంధింపబడి వుంది. ఈ ఆనకట్ట నిర్మాణంలో అనాటి ఇంజనీర్లు మహిత ప్రతిభ ప్రస్ఫుటమవుతూన్నది. కాకతీయరాజులు చేపట్టిన ఉత్తమ నీటి పారుదల విధానానికి రామప్ప చెరువు చక్కని నిదర్శనమని చెప్పక తప్పదు.

ఈ చెరువుకు సమీపంలో నిర్మించిన రామప్ప దేవాలయం అతిలోక రమణీయ మైంది. దీనిలోని వాస్తు శిల్పకళా విన్యాసం అత్యద్భుతం, అమోఘం.

ఈ దేవాలయం ప్రపంచ ప్రజల దృష్టిని నాకర్షించి కళాభిమానులకు, కళారాధకులకు యాత్రా స్థలంగా ప్రసిద్ధి గాంచినది.

ఈ ఆలయం ఒక పెద్ద వేదికపై నక్షత్రాకారంలో నిర్మించబడింది. ఈ ఆలయం ద్వారమండపాల కిరుప్రక్కలా సుందర స్త్రీ విగ్రహాలు సజీవంగా వున్నట్లు కనిపిస్తాయి. ఆలయం బాహ్య స్తంభాల భుజాలపై కన్పించే ఈ యక్షిణీ విగ్రహాల శిల్ప విన్యాసం మూలంగా ఈ ఆలయం ప్రపంచ ప్రసిద్ధి గాంచింది.

ఈ విగ్రహాలలో ఒక ప్రత్యేక శిల్ప నిర్మాణం గోచరిస్తుంది. బరువును వీలై నంతవరకు తగ్గించడానికి ఈ ఆలయ శిఖరాన్ని లేతైన ఇటుకలతో నిర్మిం చారు. దీనికి ఉపయోగించిన ఇటుకలు నీటిలో తేలుతాయి. ఈ ఆలయాన్ని దర్శించిన విదేశీయులు ఇక్కడ ఇటికల నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యపడ్డారు. దీనిని ప్రపంచంలో కెల్ల వింతైన నిర్మాణంగా భావించారు.

గర్భాలయాన్ని చేరడానికి చిత్ర విచిత్రాలైన శిల్ప నిర్మాణం గల ద్వార బంధాలను దాటవలసి వుంటుంది.

గర్భాలయంలో 18 అడుగుల పొడ వున్న ఎత్తైన లింగం అమర్చబడింది. మనోహరమైన స్తంభాల నిర్మాణం కప్పులోపలి భాగాన్ని పెక్కు విధాలుగా



రామప్ప దేవాలయం శిల్పం

చేసింది. స్తంభాలపై అమర్చబడిన చేతుల్లో సర్పరాజముంది. శిలాఫలకాలపై చిత్రలేఖనం అత్యద్భు తంగా వుంది.

రామప్ప దేవాలయ విగ్రహాలను మల చిన విధం కాకతీయుల నాటి శిల్పకళ పరాకాష్ఠను చాటుతూన్నది. నల్ల రాతిపై చెక్కిన పన్నెండు యక్షిణీ విగ్రహాలు సజీవంగా కనిపిస్తాయి. వీటి వంపుసొంపులు హావ, భావ ప్రకటనలు అత్యంత సుందరంగా వున్నాయి. విగ్ర హాలలో యవ్వనం, సోయగం అట్టే ఉట్టిపడతాయి.

పొంగువారుతున్న యవ్వన సౌంద ర్యాన్ని చాటే నగ్నసుందరి విగ్రహం అందరినీ సంభ్రమాశ్చర్యాలలో ముంచి వేస్తుంది. పడుచుదనంతో ఉట్టి పడుతూన్న మత్తకాశిని, నాగిని. పొంకమైన ఈ నాగిని పొదాలు నిడువుగా సాగి ఒయ్యారాన్ని ఒలక పోస్తున్నట్లు కనిపిస్తుంది. వక్షోభాగం ప్రాంతం ప్రస్ఫుటంగా కనిపించడానికి ఈ విగ్రహం చేతులు పైకెత్తబడి నట్లు నుంచినారు ఆనాటి శిల్పులు. ఈ ఆలయంలో నిలువెత్తుకంటే ఎక్కువఎత్తులో బసవేశ్వరుడున్నాడు. నల్లరాతిలో అతిరమణీయంగా తొలచిన నందీశ్వరుడు. దీనిమెరుగు నేటికీ మాసిపోలేదు. అద్దంలో లాగే దీంట్లో మున ప్రతిబింబం కనిపిస్తుంది. దీనిని ఎత్తైన శిలాఫలకం మీద అమర్చారు. చీలిన గిట్టలనుండి ప్రతిఅవయవం స్పష్టంగా కనిపిస్తుంది. ఎత్తైన దీని మూపురంచుట్టూ వ్రేలాడే రాతిగొలుసు అచ్చం ఇనుప గొలుసులాగే కనిపిస్తుంది.

గర్భగుడి ద్వారంమీద అష్టకోణా కృతిలో తీర్చిదిద్దిన రాతిఫలకంలో జల్లెడలో నుండే చిల్లుల్లాగా ఎన్నో రంధ్రాలు కటావ్ పద్ధతిలో తీర్చిదిద్ది నారు. స్తంభాలకు నాలుగువైపులా చతురాకృతులుగల గుబ్బలు తీర్చిదిద్ద బడ్డాయి. ఈ గుబ్బలకింద బొమ్మలు, కొన్నిస్తంభాలపై దంపతుల లీలలు చిత్రవిచిత్రంగా తీర్చబడ్డాయి.

ఆలయంలోపలి గోడలపై రామాయణ భారత గాథలలోని వివిధ ఘట్టాలు అతిమనోహరంగా తీర్చిదిద్ది నారు. శ్రీకృష్ణుని మురళీమోహన విగ్రహం అతిరమణీయంగా తీర్చి దిద్దారు శిల్పులు.

ఇంకా ఇక్కడ వాద్యగత్తెలు, వాద్య ధారిణులు, మండలాకృతిగా నున్నవారు అంతా స్తంభాలమండి ఉద్భవించినట్లే కనిపిస్తారు. ప్రతి కళాఖండంలో అవయవసొంపు, లావణ్యం, దరహాసం, ప్రతిచిన్నరేఖ స్పష్టంగా కనిపిస్తాయి. మద్దెలను బిగించేత్రాళ్లు, కండ్లకాటుక రేఖల కొసతీర్పులు సహితం స్పష్టంగా కనిపిస్తాయి.

అన్నివిధాలా అత్యంత మనోహరంగా తీర్చిదిద్దిన ఆలయ శిల్పనైపుణ్యం వర్ణనాతీతం.

వూరికి వెలుపల ప్రశాంతమైన వాతావరణంలో మహోన్నత శిల్పకళతో అలరారే ఈ ఆలయం తప్పకుండా చూడదగింది. రాష్ట్రంలోని ముఖ్య ప్రదేశాలనుండి ఇక్కడికి ఆర్. టి.సి. బస్‌ల సౌకర్యం కూడా వుంది. ఈనాడి దొక ప్రముఖ యాత్రాస్థలంగా రూపొందింది.

—ఏ. పండరినాథ్



రామప్ప దేవాలయం

ఎప్పటి కథే

నిండుపున్నమి రోజున
నీటిలో మల్లెం
చిరునవ్వులు చిందిస్తూ
మామనేసిన
వెండి జలతారుచీర
ఒంటినిండా
కప్పుకుంది భూమి
సంతోషంతో సంబరంతో
కళ్లు కుట్టేసిన మేఘం
కుళ్లుకుంది ఒంటిమన్ను
నల్లని మాసిన చీరను
మాటిమాటికి చూసుకుంటూ
భోరుబోరున ఏడ్చింది
కాటుక కంటి
కన్నీటి ధారల
నింగిని నేలను
ఏకం చేస్తూ—
బురదలో మునిగాయి
భూదేవి పుట్టాలు
మట్టిలో కలిసాయి
మల్లెల నవ్వులు

— కోడూరి లీలావతీదేవి

ఆంధ్రపత్రిక వారపత్రిక

కథలు :
నమ్మలేని నిజం
మనుషులు - విలువలు
దోములు

సీరియల్స్ :
ప్రేమతీర్థం
స్పందన (ప్రారంభం)
మువ్వల మురళి

చిత్రం :
కథాకళి తళాకారుడు

మిగతా మామూలు శీర్షిక లన్నింటితో వెలువడినది.

(గత సంచిత తరువాయి)

హఠాత్తుగా బాబుకి ఒకవిషయం గుర్తుకు వచ్చింది.

మొట్టమొదటి మానవుడు తుంగభద్రా నదీ తీరానే జీవించాడనడానికి వెక్కు నిదర్శనాలున్నాయని ఆ మధ్య ఒక శాస్త్రజ్ఞుడన్నాడు. పరిణామ సూత్రాన్ని బట్టి మానవుడు వానరాల మధ్య ఉద్భవించాడు. వానర రాజ్యం తుంగభద్రా నదీ తీరాన్నే ఉన్నది. రామాయణ కావ్యంలో ఇందుకు సాక్ష్యమున్నది...

న్యూయార్క్ మహానగరంలో మానవ శాస్త్రవేత్తల మహాసభ దిగ్విజయంగా ముగిశాయి.

అక్కడ అనేక సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఉపన్యాసాలు ఇవ్వవలసిందిగా బాబును ఆహ్వానించాయి. వెళ్లిన ప్రతిచోటా బాబుకి హార్దిక స్వాగతం లభించింది. ఆలోచనలు రేకెత్తించే బాబు ఉపన్యాసాలు మేధావుల నాకర్షించాయి. సభాధ్యక్షులన్నీకరతాళధ్వనులతో మార్మోగాయి.

కొలంబియా యూనివర్సిటీ బాబుకి ప్రత్యేక ఆహ్వానం పంపింది. వారి కోరికపై బాబు మార్గరెట్‌మెడ్‌ను గూర్చి ఆనర్గళంగా ఉపన్యసించాడు.

మార్గరెట్‌మెడ్ 1901 లో ఫిలడెల్ఫియాలో జన్మించింది. బర్నార్డ్ కాలేజీలో చదివి, అక్కడే బియే పట్టాపుచ్చుకొంది. కొలంబియా యూనివర్సిటీలో యంఏ చదివి అక్కడే యాంత్రసాలజీలో పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాపొందింది. అమెరికన్ మ్యూజియమ్ ఆఫ్ నాచురల్ హిస్టరీలో ఎత్నాలజీ క్యూరేటర్‌గానూ, కొలంబియా యూనివర్సిటీలో ఎడ్జంక్ట్ ప్రొఫెసర్‌గానూ, సిన్సినాటి స్కూల్ ఆఫ్ సైకియాట్రీ యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసరుగానూ పని చేసింది. కమింగ్ ఆఫ్ ఏజ్ ఇన్ శమోయా' 'మ్యాలైన్స్ ఫర్ వోల్డ్. కంటిన్యుటీస్ ఇన్ కల్చరల్ ఎనల్యూషన్' ఆన్ గ్రంథాలు రచించి ప్రఖ్యాతి చెందింది. ఫసిఫిక్ ప్రాంతంలో నివసించే ఏడు రకాల జాతి ప్రజలను గూర్చి పరిశోధించడానికి తొమ్మిదిసార్లు యాత్రలు చేసింది. ఒక రెడ్ ఇండియన్ జాతిని గూర్చి గూడా ఈమె పరిశీలన జరిపింది. సమకాలీన సంస్కృతిని గూర్చి ఈమె చేసిన పరిశోధనలు అనుపమానములు. యుయస్ ఏ గ్రేట్‌బ్రిటన్, రష్యా దేశాల సంస్కృతులను డా. మెడ్ అనుశీలించింది. న్యూగినియా సంస్కృతిని గూర్చి పరిశీలన సాగిస్తూ ఈ మధ్యే డా. మెడ్ కీర్తి శేషురాలైంది.

'ఆమె నిజంగా అద్భుతవ్యక్తి. మానవ శాస్త్ర పరిశోధనంకే తన తనువును త్యాగం అర్పించింది. భావికాలపు మానవ శాస్త్ర పరిశోధకులకు డా. మెడ్ మార్గదర్శకురాలనడంలో సందేహంలేదు!'' అని బాబు తన ఉపన్యాసం ముగించాడు.

ఒక భారతీయ యువకుడు ఇంత ప్రజ్ఞతో పాశ్చాత్యులను గూడా తన ఉపన్యాసాలతో ఉర్రూత లూపడం చూచి అక్కడ విద్యావేత్తలు ఆశ్చర్య చకితులయ్యారు. కొలంబియా యూనివర్సిటీ బాబుకి గౌరవ డాక్టరేట్ నిచ్చి సన్మానించింది.

తరువాత బాబు న్యూయార్క్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను, విద్యానిధానాలను పరిశీలింప సాగాడు. కొన్ని అంకెలను విన్నప్పుడు అతడు ఆశ్చర్యపడ్డాడు. ఆల్ ఫ్రెడ్ యూనివర్సిటీలో 2,100 మంది విద్యార్థులున్నారు. అధ్యాపకుల సంఖ్య 180. కొలంబియా యూనివర్సిటీ 1754లో స్థాపింపబడింది. విద్యార్థుల సంఖ్య 14,475 మంది కాగా అధ్యాపకులు 6.000 మంది ఉన్నారు. కార్నెల్ యూనివర్సిటీలో 17,407 మంది విద్యార్థులూ, 1,733 మంది అధ్యాపకులూ ఉన్నారు. బ్రూక్లిన్‌లో నెలకొన్న లాంగ్ ఐలండ్ యూనివర్సిటీలో విద్యార్థులు 7,000 మంది అధ్యాపకులు 418 మంది. న్యూయార్క్ సిటీ యూనివర్సిటీ 1847 లో స్థాపింపబడింది. విద్యార్థుల సంఖ్య 2.69,929 అధ్యాపకులుల సంఖ్య 15,116. ఇక న్యూయార్క్ యూనివర్సిటీ విద్యార్థులు మొత్తం 41,000 అధ్యాపకులు 5,500.

బాబుకి భారతదేశంలోని విద్యాలయాలు గుర్తుకు వచ్చాయి. ఎన్నోచోట్ల అసలు ఉపాధ్యాయులే ఉండరు. ఎప్పుడూ వాళ్లు ట్రాన్స్‌ఫర్ గొడవలో మునిగి ఉంటారు. వాళ్లకిష్టం లేనిచోటికి బదిలీ చేసిన మరుక్షణమే సెలవు పెడతారు. నెలల తరబడి ఉపాధ్యాయుడు లేకుండానే విద్యా సంవత్సరం ముగుస్తుంది. చాలా కళాశాలల్లో క్లాసుకి అరవై నుండి నూట ఇరవై మంది దాకా విద్యార్థులుంటారు. చాలీ చాలని జీతాలతో ఉపాధ్యాయులు పనిచేస్తుంటారు. మూడు సంవత్సరాలు జీతాలు లేని పాఠశాలలు గూడా భారతదేశంలో ఉన్నాయంటే అక్కడ విద్యకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తోంది స్పష్టమవుతోంది. ఇంకో ముఖ్య విషయం. ఈ పాశ్చాత్య విశ్వవిద్యాలయాల్లో పదిమందికి ఒక అధ్యాపకుడుండగా, భారత దేశంలో వందమందికి ఒక దుండటం రివాజు!

మానవ నాగరికతకు పరాకాష్ఠ అనదగిన న్యూయార్క్ నగర విశేషాలను బాబు చకితుడై చూడసాగాడు.

న్యూయార్క్ దగ్గర లిబర్టీ అయిలెండ్ అనే చిన్న ద్వీపం ఉంది. దాని మీదనే బ్రహ్మాండమైన లిబర్టీ విగ్రహం ఉంది. న్యూయార్క్ సిటీ హార్బరు సముద్రద్వారం మొదట్లో ఈ విగ్రహం పెద్ద కాంక్రీటు దిమ్మపై ప్రతిష్ఠించబడి ఉంది. 1886లో దీన్నిక్కడ స్థాపించారు. ఫ్రెంచి ప్రజలు చందాలు వేసుకొని, వచ్చిన సొమ్ముతో ఈ విగ్రహాన్ని తయారు చేయించి అమెరికా స్వాతంత్ర్య శత సంవత్సరోత్సవ సంద

ర్భంగా బహూకరించారు. ఇది 151 అడుగుల ఎత్తున్నది. ఈ బ్రహ్మాండమైన రాగి విగ్రహాన్ని డిజైను చేసినవాడు ఫెడిరిక్‌బార్తోల్డి. ఈ విగ్రహం లోపలున్న ఇనుప ఊచల ఆధార నిర్మాణాన్ని డిజైన్ చేసినాయన ఐఫిల్! ఆ విగ్రహ వేదికపై వ్రాసిన వాక్యాలను చదివి బాబు భావోద్వేగం పొందాడు. 'స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వాంఛించే వారికి పేదసాదలకు అభయ జ్యోతి చూపుతాను'' అని దానిపై ఉన్నది. ఎమ్మాలాజరస్ అనే కవయిత్రి వ్రాసిన పద్యం దానిపై లిఖింపబడి ఉంది.

లిబర్టీ విగ్రహం చేతిలో వెలుగులు విరజిమ్మే దీపం పొడుగు 29 అడుగులు. విగ్రహం ఎడమ చేతిలో స్వాతంత్ర్య పత్రటనకు చిహ్నమైన ఫలకం ఉంది. కుడి చేయి పొడుగు 42 అడుగులు. మూపుదు నేలు పొడుగు 12 అడుగులు. దాస్య శృంఖలాలను త్రెంపుకొని స్వేచ్ఛా జ్యోతులలో వెలుగులు నింపుకొనే జాతులకు ప్రతిబింబప్రాయంగా ఈ అద్భుత శిల్పం అచట నిలచి ఉంది. ఇప్పటికీ అజ్ఞానాంధకారంలో, దానినత్వపు చీకట్లలో మగ్గిపోతున్న జాతులు గుర్తుకు వచ్చి బాబు గాఢంగా నిశ్వసించాడు.

చైతన్య చకచ్చకితమైన మహానగరం న్యూయార్క్. ప్రపంచంలో అత్యధిక జనాభా నివసిస్తున్న నగరాల్లో ఇది ఒకటి. కానీ ఆకాశహర్మ్యాలున్న నగరాల్లో ఇది మొదటిది. నిజానికి న్యూయార్క్ అనేది మాన్ హటన్, బ్రూక్లిన్, బ్రాంక్స్, క్వీన్స్, రిచ్మండ్ అనే అయిదు ఊళ్ల సమ్మేళనం. అనేక జాతుల ప్రజలకు ఆ వాసస్థలం.

బాబు అతి మనోహరంగా తీర్చిదిద్దబడ్డ క్రిస్లర్ భవనాన్ని తిలకించాడు. ఇది 77 అంతస్తులుంది. 1930 లో రోబ్లింగ్. ఇతడే తరువాత ఆ బ్రిడ్జి నిర్మాణంలో చీఫ్ ఇంజినీరు అయ్యాడు. నిర్మాణ సమయంలో ఇతడికి ప్రమాదం జరిగి మంచం పట్టాడు. మంచంపైన ఉండే పన్నెండేళ్ల పాటు బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలిస్తూ కన్నుమూశాడు. చివరికి అది 1883లో పూర్తయింది.

ఇప్పుడు ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకునే వాళ్లు ఆ బ్రిడ్జిమీద నుండే క్రిందికి దూకి ప్రాణాలు కోల్పోతున్నారు!''

బాబుకి భారతదేశంలో మనవాళ్ల నమ్మకాలు గుర్తుకు వచ్చాయి. మన వాళ్లు కూడా కొన్ని ప్రాంతాలను గూర్చి ఇటువంటి కథలే చెబుతుంటారు. చదువుకున్న వాళ్ల కవి మూఢనమ్మకాలుగా గోచరిస్తాయి. మరి ఇదేమిటి? అత్యాధునిక నాగరకతా విలసనం కలిగిన న్యూయార్క్‌లో దుర దృష్టహేతువైన ప్రాంతం స్పష్టంగా కనబడుతోందేం! చిత్రం!!

బాబు మనసు ఆలోచనలతో నిండిపోయింది.

[ఇంకా వుంది]

బల్గేరియా అధ్యక్షుడు శ్రీ తోడోర్, భారత పెట్రోలియం మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌కు, డా. సుదీర్‌రెడ్డి, శ్రీమతి నిర్మలారెడ్డికి సోఫియా విమానాశ్రయంలో అక్టోబరు 10 న స్వాగతం చెబుతున్న దృశ్యం.

సరిదగ్రజా!

స్మర మాత్ర దోషఘ్న! సరిదగ్రజా!
నీవు సర్వ తీర్థములకు జనని వేట
ఋషివర్యతములు లోకహితాంక్షియేమ మ
న్త్రకమునదాల్చిరి నమ్యమేని
నమ్యజలై నీవు, సాగర పర్యంత
సీమను తీర్థముల్ జేసినావు
ఈవుండ, నమృతమ్మనేల? యంచు
పవిత్రు
భావమ్ము వినుగొల్చు భక్తవరులు
వేదమండలిలోన బుగ్వేదమట్లు
తీర్థములలోన నీవు కీర్తింపబడుదు
వైన తేయువిభ్రమకి పర్వములు వోతి
పాపసంఘమ్ము త్రుటిసేటా పంచలగుదు.

—పైడిపాటి సుబ్బరామశాస్త్రి.

విధి భాగోతాలు నేర్చిన అమెరికన్ యువకుడు

(7వ పేజీ తరువాయి)

చెందిన ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ ఇంజనీరు. 1968–72 సంవత్సరాలలో ఈయన శాంతిదళం కార్యకర్తగా తమిళనాడులో పని చేసినప్పుడు, తమిళ సాహిత్యం, దక్షిణాది నృత్య, నాటక కళలపట్ల ఆసక్తి పెంచుకొన్నాడు. అప్పట్లో ఈ యువకుడు మద్రాసు ఇంగ్లీషు భాషాబోధన కార్యక్రమం క్రింద ఇంగ్లీషుటీచర్లకు ఇంగ్లీషుబోధనలో శిక్షణ ఇస్తుండేవారు. మదురై దగ్గిర మెటూర్‌లోనూ, కూనూరు, కడలూరు లోనూ ఉన్న టీచర్ ట్రెయినింగు స్కూళ్లల్లో పనిచేశారు.

ఆ నాలుగేళ్లలో ఈయన తమిళం బాగా నేర్చుకొన్నాడు. తమిళంలో ధారాళంగా మాట్లాడటం, చదవటం, వ్రాయటం ఫ్రాస్కాకి బాగా అబ్బినవి. అమెరికా వెళ్లిన తరువాత ఈయన కాలిఫోర్నియా యూనివర్సిటీ దక్షిణాసియా, ఆగ్నేయాసియా అధ్యయన విభాగంలో చేరి తమిళ సాహిత్యంపై కృషి చేశాడు. తమిళ సాహిత్యంలో ఎం. ఏ. డిగ్రీ పొందాడు. తమిళ సాహిత్యం, సంస్కృత సాహిత్యం, దక్షిణ భారత చరిత్ర, ఈయన అధ్యయన అంశాలు.

ప్రస్తుతం ఫ్రాస్కా తమిళ సాహిత్యంలో పిహెచ్. డి. డిగ్రీ కోసం కృషి చేస్తున్నాడు. ఇప్పటికే ఈయన తమిళ నాటకం, సంస్కృత ఇతిహాసం, భారతీయ నాటక కళ, అనే అంశాలపై సిద్ధాంతాలు సమర్పించి డాక్టరేటు పరీక్షలో ఉత్తీర్ణుడైనాడు. తరువాత 'తెరుకూత్తు' కళపై పరిశోధనలు గావించటానికి భారతీయ అధ్యయనాల అమెరికన్ సంస్థ ఈయనకు ఒక గ్రాంటు మంజూరు చేసింది. 1977 నుంచి ఈ రంగంలో ఫ్రాస్కా పరిశోధన చేస్తున్నాడు.

వీధి భాగోతం ఆడే వివిధ ప్రక్రియలను, గ్రామీణ కృతువులలో, సంప్రదాయాలలో ఈ కళకు గల ప్రాముఖ్యతను కనుగొనటం తన పరిశోధన ప్రధాన లక్ష్యం అని ఈ యువకుడు అన్నాడు. ''ఇందుకోసం నేను గ్రంథాలయాలపై ఎక్కువగా ఆధారపడటం లేదు. ఆయా ప్రాంతాలలో వివిధ 'తెరుకూత్తు' బృందాలు ఇచ్చే ప్రదర్శనలను ప్రత్యక్షంగా చూడటం ఈ పరిశోధనలో ప్రధానంగా పెట్టుకొన్నారు'' అని అంటాడాయన.

ఈ కృషిలో ఫ్రాస్కా ఎన్నో గ్రామాలు సందర్శించాడు. ఎన్నో వీధి భాగోతపు బృందాలను కలుసుకొన్నాడు. వీరితో మాట్లాడే కారుండా ఈయన ప్రేక్షకులతో కూడా మాట్లాడి ఈ ప్రదర్శనలపట్ల వారి అభిప్రాయాలను తెలుసుకొన్నాడు. ''గత నేనవి కాలమంతా నేను కుంభకోణంలో, తంజావూరులో, చెయ్యార్‌లో తెరుకూత్తు ప్రదర్శనలు చూస్తూ గడిపాను. ఎక్కడ వీధిభాగోతం వేస్తున్నారో అక్కడికి వెళ్లి, దొరికినది తిని రాత్రంతా ప్రదర్శన చూస్తూ గడిపేవాణ్ణి'' అని చెప్పాడు ఫ్రాస్కా.

ప్రఖ్యాత తెరుకూత్తు కళాకారుడు పురునై కన్నప్పతంబిరాన్ వద్ద ఈ యువకుడు తెరుకూత్తు నృత్యపద్ధతులు నేర్చుకొన్నాడు. విల్లుపుత్తూరు మహాభారతం ఆధారంగా తయారైన తెరుకూత్తు ప్రక్రియలపై ఈయన పిహెచ్. డి. సిద్ధాంతం వ్రాస్తున్నాడు. ఈ ప్రక్రియ ఉత్తర ఆర్కాటు మండలంలో విశిష్టంగా కనబడుతుందని చెప్పాడాయన. ఈ పద్ధతిలో 'కర్ణ మోక్షం', 'ద్రౌపది వస్త్రాపహరణ' వంటి ప్రసిద్ధ మహాభారత కథలను వీధి నాటకాలుగా కూర్చారు. ఈ ప్రాంతంలో సంవత్సరానికొకసారి 'ద్రౌపది అమ్మన్ తిరునాళ్ళు' జరుగుతుంది. ఈ తిరునాళ్ల సందర్భంలో ఈ ప్రదర్శనలు ఇస్తారు. ఈ ప్రదర్శనలు వరుసగా 18 రాత్రులు జరుగుతాయి.

ఈ భాగవత కళాకారుల సామర్థ్యాన్ని ఫ్రాస్కా శ్లాఘించారు. ఏ ''పాత్రనైనా, అతి నైపుణ్యంతో, శాస్త్రయుక్తంగా నిర్వహించటంలో వీరు సమర్థులు'' అని అన్నారీయన.

సాంప్రదాయక తమిళనాటక కళలో ఇప్పటికి మిగిలి ఉన్నది 'తెరుకూత్తు' ఒక్కటే. ఈ దక్షిణ భారత ప్రాచీన కళమీద సరైన గ్రంథాలు లేకపోటం దురదృష్టకరం. దీనికి పైవారి ఆదరణ తక్కువ. యక్షగానం (కర్నాటక) జాత్ర (బెంగాల్) వంటి ప్రాచీన భారతీయ కళలకు ఉన్న ప్రోత్సాహం ఈ ప్రజా కళకు లేదు'' అని ఫ్రాస్కా విచారం వెల్లడించాడు.

''తెరుకూత్తు సంగీతల వీనుల విందు గొలుపుతుంది. దీనిలో సాహిత్య సరసత కనబడుతుంది. క్షణ క్షణమూ హాస్యం ఉట్టిపడుతుంది. అన్ని రసాలు సమపాళ్లలో ఉండి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుంది'' అని అంటారు ఫ్రాస్కా.

ఈ బాస్టన్ ఇంజనీరు వీధి భాగోతాలలో ఆగిపోలేదు. కవిదైన కురిచి మహాదేవ భాగవతార్ శిష్యరికంలో కర్నాటక సంగీతం, వి. పి. ధనంజయం, ఆయన సతీమణి శాంతవద్ద భరతనాట్యం, కుంబకోణం రాజప్ప అయ్యర్ వద్ద మృదంగం అభ్యసిస్తున్నాడు.

—కె. వి. సుబ్బయ్య

విద్యారంగం నేటి సమస్య

ఉత్తర ప్రత్యుత్తర విద్యా విధానం

ఈనాడు కళాశాలల ద్వారానేగాక ఉత్తర ప్రత్యుత్తర విద్యావిధానం (కరస్పాండెన్స్ కోర్సెస్) ద్వారా కూడా ఉత్తమ విద్యను అభ్యసించవచ్చునని ఇటు విద్యార్థులు, నేర్పవచ్చునని విశ్వవిద్యాలయాధికారులు గుర్తించినారు. ఇందుకు నిదర్శనమ్గా ఆంధ్ర విశ్వవిద్యాలయము ఉ. వి. వి. శాఖ ఈ రకపు విద్యాబోధనలో గీటురాయిగా నిలిచినది. కాని ఈ విద్యా విధానంలో విద్యార్థులు కొన్ని సమస్యల నెదుర్కొనవలసి వచ్చుచున్నది. అవే మనగా ఈ స్కూలులో చేరిన విద్యార్థులకు అక్టోబరు నెలవరకు పాఠములు ప్రారంభమగుటలేదు. విద్యార్థులు ప్రతి సబ్జక్టులోను ఎక్కువ సంఖ్యలో పాఠములను ఒకేసారి అందుకొనుటవలన అవి సకాలములో చదివి సమాధానములు వ్రాయుట కష్టమగుచున్నది. మరియు పాఠములను దపదఫాలుగా పంపునపుడు ప్రతీదఫాకు మధ్య నిర్ణీతవ్యవధి ఉండుట లేదు. ఈ పాఠములపై విద్యార్థులు వ్రాసి పంపిన సమాధానములను అధికారులు సకాలములో దిద్ది, పంపుట లేదు. కొన్ని సందర్భములలో అసలు పంపక పోవుటయు జరుగుచున్నది. అసలే పోస్టు ఖర్చులు అధికముగానున్న ఈ రోజులో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి విద్యార్థులు ఉపాధ్యాయుల యొక్క అమూల్యాభిప్రాయమునకై పంపిన పాఠములను తిప్పి పంపకపోవుట విచారకరమైన విషయం. ఇవియేకాక కొన్ని పాఠములలో ఒక్కొక్క పేజీపై పాఠము ముద్రింపబడకపోవుట, ఒక్కొక్కసారి ఒకే పాఠము రెండు కాపీలు పంపుట లేదా ఒక్కొక్కసారి పాఠము అసలు పంపకపోవుట అనెడి చిన్న చిన్న లోపములు కూడా జరుగుచున్నవి. ఇటువంటి లోపములను అధిగమించిన నాడు ఈ విద్యా విధానమునకు తిరుగులేదని వా అభిప్రాయము.

జి. వివేకానంద,
నెల్లూరు వీధి, టెక్కలి,
(శ్రీకాకుళం) 532201

'ఒపెక్' ఉద్యమానికి బలం

(7 వ పేజీ తరువాయి)

సాధ్యపడినది.

నూనె ధరను కొనుగోలుదార్ల మార్కెట్ తగ్గించగా అమ్మకందార్ల మార్కెట్ దాన్ని అధికంగా పెంచింది, ఏదో కనీసం లాభం సంపాదించాలనే మాత్రం ప్రకారం కాక ముడినూనె కొరత పరిస్థితిని 'ఒపెక్' తనకు ప్రయోజనం కలిగేట్టు ఉపయోగించుకుని ధరను పెంచింది. 1974 నుంచి 1978 వరకూ నూనె ధర పెరిగి బారల్ 13.30 డాలర్ల స్థాయికి చేరింది. ఆ పరిస్థితిలో 'ఒపెక్' కొంత నిగ్రహంగా వ్యవహరించింది. నిజధరలను పరిశీలిస్తే యీ సంగతి అర్థమవుతుంది.

1974 నూనె ధర బారెల్ 10 డాలర్లు (అరేబియన్ లైట్‌కు) ప్రతి పదికన ధరలను పరిశీలించి ద్రవ్యోల్బణం వల్ల పెరుగుదలను తీసివేస్తే 1975 బారల్ నూనె ధర 8.44 డాలర్‌లని తేలుతుంది. 1976 లో 9.09 డాలర్లు, 1977 లో 9.07 1978 లో 8.38, 1979 లో 7.33 డాలర్లు. కాలేజ్గ్రి విశ్వవిద్యాలయ వారి సూచనల ప్రాతిపదికన యీ మదింపు జరిగింది.

'ఒపెక్' నిర్ణయించుతున్న మూడు దీర్ఘకాలిక కోరికలలో పైన పేర్కొనబడిన వివరాల వల్ల కనీసం నెరవేరాయని తెలుస్తుంది. మొదటిది– ద్రవ్యోల్బణం ప్రకారం డాలర్ రేట్‌ను సవరించారు. రెండు–ఇతర దేశాల కరెన్సీలతో పోల్చుకుని డాలర్‌ను (లెక్కకడదుతా) చూస్తూంటారు.

పారిశ్రామిక దేశాలలోని మొత్తం జాతీయోత్పత్తి దామాషాన నూనె ధరల పెరుగుదలను కుదించాలనే మూడవ కోరిక యీ వ్యూహం వల్ల నెరవేరలేదు. గతంలో జరిగిన 'ఒపెక్' ధరల నిర్ణయ సమావేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం రేట్లు వంటివాటికి మాత్రమే పరిమితమయాయి.

ప్రస్తుతపు ద్రవ్యమాంద్య స్థితిని నూనెను ఉత్పత్తిచేసే దేశాలు శ్రద్ధగా పరిశీలిస్తున్నాయి. వారి ధరల విధానం యీ స్థితికి చాలా కొద్ది కారణం. ప్రపంచవ్యాప్తమయిన ఆర్థిక మాంద్యం నుంచి కోలుకోవడానికి పారిశ్రామిక దేశాలకు కొంత 'ఒపెక్' కొంత వ్యవధి ఇచ్చింది.

అయితే నూనె కొరత వల్ల వచ్చిన విపరీతాలు అలాగే వున్నాయి. స్వార్థరహితమైన సంస్థ కాదనుకోండి – 'ఒపెక్' వారి వాణిజ్య ప్రయోజనాల ఆధారంగా వారి విధానాలు రూపొందుతాయి. అమ్మదలచే యే సంస్థ అయినా తన కొనుగోలుదారులు దివాలా తీయాలని కోరుకుంటుందా?

1978 ఆఖరుకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి అద్భుతంగావుండినా డాలర్‌ను పటిష్ఠం చేయడానికి వీలుగా అమెరికా చర్యలు గైకొనలేదు. ఆ పరిస్థితులలో నూనె ధర విపరీతంగా పెరిగే రోజులు రానున్నాయని పారిశ్రామిక దేశాలకు హెచ్చరిక చేసి వుండవలసింది.

కడచిన 18 నెలలలో 'ఒపెక్' నూనె ధరను (మూడు నుల్కిసిల్స్‌కు) పెంచింది. ఈ కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్ళీ దెబ్బతిన్నది. క్లిష్ట స్థితి దాటిపోయిందో, ఇకముందు రాబోతున్నదో ఎవరూ చెప్పజాలరు.

ఈ పరిణామాల వల్ల నూనెను ఉత్పత్తిచేయు వర్తమాన దేశాలు బాగా దెబ్బతింటున్నాయి. వారివద్ద విదేశీ ద్రవ్యం నిల్వలంటూ యేమైనా వుంటే అవి 'ఒపెక్' బొక్కసాలలోకి పోతున్నాయి.

'ఒపెక్' దేశాలకు యీ సంగతి తెలుసు కానీ పట్టించుకొనవు. 'ఒపెక్' అభివృద్ధి నిధి 1980 వసంతంలో యేర్పాటయింది. అది 2.4 మిలియన్ డాలర్ల నిధివి సంతరించగలిగింది. ఇదొక ఘనవిజయమా? 'ఒపెక్'దేశాల దృష్టిలో వాణిజ్యం వేరూ, ధర్మం వేరూ.

వారిలో వారికి కలతలు

నూనెల ధరలవల్ల వచ్చే ఆర్థిక మాంద్యం గురించి పారిశ్రామిక దేశాల వారూ, వర్తమాన దేశాలవారూ, 'ఒపెక్' నిపుణులూ కూడా కలవరపడుతున్నారు. ఈ అంశం గురించి 'ఒపెక్' దేశాల నిపుణులలో భిన్నాభిప్రాయాలున్నాయి. గ్రూప్‌లు ఏర్పడినాయి. ఇక అయిదు సంవత్సరాలలో జరగబోయే 'ఒపెక్' రజతోత్సవాలను గురించి సంబరపడాలో లేదో అనేటంత ఎక్కువగా భిన్నాభిప్రాయాలూ, గ్రూప్‌లూ 'ఒపెక్' లో వున్నాయి. ప్రస్తుత ఆర్థిక స్థితులలో 'ఒపెక్' ధరలను నిలిపి, వేచిచూచే విధానం అనుసరించే సూచనలున్నాయి.

ఇక్కడ ఒక చిక్కేమిటంటే పారిశ్రామిక దేశాలు సహేతుకమైన అభివృద్ధిని సాధించిన అంకెలను చూపించినంత వరకూ 'ఒపెక్' అందులో తన వాటాకోసం అడుగుతూనే వుంటుంది. నూనె లేకుండా రోజ్లో కాల్చవలసినదిగా కోరే విధానాన్ని 'ఒపెక్' అనుసరించితే యేమి సమంజసంగా వుంటుంది. ఈ సలహా పారిశ్రామికదేశాలు చాలా ఖర్చులకు దోవతీసేదన్న సంగతి యారబ్ దేశాలలోని షేక్‌లకు తెలుసు. పోన్ నూనెకు బదులు ప్రత్యామ్నాయ ఇంధనాన్ని కనిపెడదామంటే కొంతకాలం తర్వాత అదికూడా ఇలాంటి చిక్కులనే విదుర్కొనక తప్పదు–పారిశ్రామిక దేశాలలో విధానాలను నిర్ణయించే నిపుణులకు సమస్య అర్థమయింది. వృథా అయిన కాలాన్ని కలుపుకు రావడానికి వారు యత్నిస్తున్నారు.

పరిణామాల దృష్ట్యా కొన్ని సాంకేతిక పద్ధతులు చిక్కులతో కూడినవే. కొన్ని సందర్భాలలో ప్రయోజనాలకంటే గౌరవ ప్రతిష్ఠలకు అధిక ప్రాముఖ్యం యిస్తారు. అయినా రాబోయే ముప్పది సంవత్సరాలలో ప్రపంచంలోని నూనె వనరులన్నీ ఖాళీ కావచ్చునన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని విమర్శకులు కొంత నిగ్రహం చూపడమవసరం.

('జర్మన్ ట్రిబ్యూన్' సౌజన్యంతో)

—వి. ఎస్. అవధాని

భారతి

అక్టోబరు 1980

నిర్యాణ గీతి — డా. యు. ఎ. నరసింహమూర్తి
ఇదే నమస్కారభావన!
ఇదే సమరస జీవనం!!
మళ్లీ పాతపాటే — డా. బొడ్డుపల్లి పురుషోత్తం
ఎవరు తాళ్లపాక అన్నమాచార్యులు? — శ్రీ రామిగిరి శివకుమారశర్మ
విష్ణుపర్వతుని పెదచెఱుకూరు శిలాశాసనము — శ్రీ మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యము
ఛాయస — శ్రీ కొల్లూరు సూర్యనారాయణ
బాసో కథలు : ఒక పరిశీలన — శ్రీ ఎస్. హన్మంతరావు
అపూర్వ కాకలి — శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం
గ్రేహమ్ గ్రీన్ – మోద శాత్త్వికదృష్టి — ఆచార్య డా. యస్వీ. జోగారావు
వైరుధ్యం — డా. వి. వి. బి. రామారావు
రెక్కలులేని పక్షి — శ్రీ కొడవంటి లీలామోహనరావు
రాత్రిమేల్కొన్న ప్రసన్నత — శ్రీ జెట్టిగుండ్ల రఘునాథరెడ్డి
ఎవరున్నువ్వు? — శ్రీ కె. దినకర
క్లూ! — శ్రీ రంధి సోమరాజు
జీవితం! — శ్రీ వరిగొండ కాంతారావు
ఆ రాత్రి! — శ్రీ డా. వా. శా. శాస్త్రి
నాలో అలజడి — శ్రీ చక్రవర్తి రంగస్వామి
రెండవపులకేశి ఆంధ్రదేశాన్ని ఎప్పుడుజయించాడు? — శ్రీ డా. జా. వి. మిరాశీ
కాలంతో కయ్యం — శ్రీ సూరం శ్రీనివాసులు
అరణ్యంలో కోలాహలం — ప్రత్యూష
కొరకోడు తామ్రశాసనం – పరిశీలన — శ్రీ చలపాటి ఆనందనరసింహులు
ఉత్తపాళీ
పునఃప్రాప్త్యస్త్యం — శ్రీ వి. పంపత్కుమారాచార్య
వంకర చూపులు — శ్రీ వివివమూర్తి
రాజమరాళి — శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం
కథలు – [illegible] — డా. తంగిరాల వెంకటసుబ్బారావు
[illegible] గజపతి రుద్రదేవుల [illegible]

వెల రూ 2.00

హస్త ప్రయోగము • నపుంసకత్వము
సెక్సు హాస్పిటల్
మరణాలకు ఆస్తి కాంపత్య కలహాలకు సభ్యసమాజం లేనివారు వెంటనే సంప్రతించండి!
డా. వీర పద్మరావు
M.B.B.S. (Hons) D.T.C.D. (Lon) D.V.D. (Lon) D.S.D. (Lon) D.S.D. (Cal)
మధుమేహవ్యాధులకు ప్రత్యేక చికిత్స

26-10-1980 ఆదివారం మొ॥ 1-11-1980 శనివారం వరకు.

మేషం:— [అశ్వని, భరణి, కృత్తిక 1 పా]
ఇది అదృష్టకాలమే. వారం ఉత్తమఫల దాయకమే. శనివారం నాడు అప్రయత్న ధన లబ్ధి గలదు. వ్యాపార రీత్యా లాభమున్నది. వ్యవహారాలు సుముఖంగా నెరవేరుతాయి. సుఖశాంతులు గల వారం. స్థిరాస్తి విషయములో ఆలోచనలు చేయనున్నారు.-అది అభివృద్ధినందగలది. నవంబరు 1 తా. పర్వోత్తమప్రదాయక దినం.

* వృషభం:— [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.]
ఇటీవల కాలంలో మీకు గల విఘ్నాలు క్రమంగా నెరవేరుతాయి. ఉత్తరాలమూలాన అనేక విషయాలు తెలిసికోగలరు. వ్యాపార నిమిత్తమై ప్రయాణాలు కూడా చేయ గలరు. మీ దైనందిన కార్యక్రమం సక్రమంగా సాగుతుంది. వ్యాపారం తృప్తికరంగా సాగుతుంది. మిత్రాదరణ సంభవం. 26, 27 తా. లు మీకు ఆదాయమున్నది. చాల మందికి క్రీడారంగంలో అవకాశాలంటాయి.

* మిథునం:— [మృగశిర 3, 4 పా, ఆరు, పునర్వసు 1, 2, 3 పా.]
బంధుమిత్రులతో మీకు ఘర్షణ జరుగుచుండే సూచన గలదు. చాల కాలంగా విడివడిపోయిన మిత్రులు ఆకస్మికంగా యిల్లు చేరగలరు. పరోపకారపనీ, సంఘ సేవ అని ప్రాకులాడినందున మీకేమి లాభ మనుంటుంది? పంతాలు పట్టింపులతో కాలం వ్యయించకండి. భూముల వలన, ఇండ్ల మూలాన మీకు ఆదాయాభివృద్ధి గలదు. 27 తా. లో మీకు ధనాదాయం చెప్పవచ్చు.

* కర్కాటకం:—[పునర్వసు 4 పా, పుష్య, ఆశ్లేష]
చాలమంది మిమ్మల్నను మోసగించారని అపవాదు పడకండి. మీ తాలూకు వస్తువులు పోయాయని బాధ పడకండి. మాట్లాడిన వారితో జగడాలు సంభవించగలవు. మిత్రులకు సహాయం చేయాలని తాపత్రయ పడతారు. మీ ధైర్య సాహసాలు కిది పరీక్షా సమయం, రచనా వ్యాసంగం ఫలించనున్నది.

* సింహం:— పుష్య, పూ. ఫ. ఉ. ఫ. 1 పా.]
ఆప్తమ బంధువులు, అభిమానులు ప్రేమపాత్రులైన వారి ఆరోగ్యవిషయంలో అందోళన కనిపిస్తుంది. మీ ఆరోగ్యం కూడా. అంత తృప్తి కరంగా ఉండదు. ఒక వేళ అజీర్ణ వ్యాధితో చాలమంది బాధ పడగలరు, జాగ్రత్త! వ్యాపారానికి, ఉద్యోగాభివృద్ధికి 28, 29 దినాలు ఉత్తమమైనవి.

* కన్య:— (ఉ.ఫ. 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా]
వివాహవయస్కు వచ్చినస్త్రీ పురుషులకు అనేక రకములైన అవకాశాలుండగలవు.



మీరు యత్నించిన గృహ విస్తరణ కార్యం సఫలం కాగలదు. మీ సంతానం మిమ్మల్ను విసిగించనున్నది. మీ పరిస్థితులలో కొంతలో కొంత మేలుగా ఉండగల దినాలు 27, 28, 29 తా. లుగా గ్రహించండి.

* తులా:— [చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా]
ఈ వారంలో మొదటి రెండు దినాలు ఉత్తమ కాలం. ఉద్యోగ వృత్తులందు మీకు అనుకూలత చెప్పతగియున్నది. మీకుటుంబ పభ్యులతో, వివాదాలుండగలవు. మీరు తాపత్రయ పడుతున్న విషయంలో శుభ వార్తాశ్రవణం సంభవం. ఉద్యోగాభివృద్ధి గలవారం. 30, 1 వ తారీకులలో అప్రయత్నంగా ధనాదాయముండ వచ్చు.

* వృశ్చికం:— [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ]
ఈ వారంలో మీ బంధువుల ప్రాబల్యం మీ మీద అధికంగా పడనున్నది. మీకు అండగా బంధువులుండ గలరు. పక్షంగా వారి మూలాన మీ పనులు నెరవేర్చుకోండి. మీ సంతాన విషయంలో అధిక శ్రద్ధ చూపించవలసి వస్తుంది. సంఘసేవలో మంచి పేరు లభ్యమవుతుంది. సభా గౌరవం, సన్మాన సత్కారాలు చాల మంది విషయంలో చెప్పదగి యున్నవి.

1 తా. ఉత్తమం.

* ధనుస్సు:— (మూల, పూ.షాడ, ఉ.షా 1 పా.)
మూలా నక్షత్ర జాతకులకు, యితరుల కన్నా అన్ని విధాలా శ్రేయోదాయకమైన వారం. మీ వ్యాపారంలో ఏమి, మీరు చేసే వృత్తిలో నేమి, మీరు గావించే కృషిలో నేమి, ఆదాయం అధికంగానే ఉన్నా వ్యయం కూడా సంభవమే. స్త్రీత్రాతమైన ఆస్థిని గూర్చిన పేచీలు చాలమంది విషయంలో చెప్పదగిన వారం. 30 తా. యత్నించాలి గాని కార్యసఫలత సంభవం.

* మకరం:— (ఉ. షా.2,3, 4, పా, శ్రవ, ధనిష్ట 1, 2 పా)
మీరు ఆశించిన దానికన్న ఎక్కువ లబ్ధి పొందగల వారం. భూముల విషయంగా, యిండ్ల మూలాన మీకు ఆదాయమున్నది. ఏ రంగంలో వారికైనా తమ ప్రయత్నాలు ఫలింపనున్నాయి. అనేక నూతన విషయాలు తెలిసికొనే అవకాశమున్నది. చిత్ర విచిత్రాను భూతులు పొందగల కాలం. వారమంతా యోగదాయకమన్నా పొరపాటు లేదు. ఆశించిన లబ్ధి 30 తా. న సంభవం.

* కుంభం:— (ధనిష్ట 3, 4, పా, శత, పూ. భా. 1, 2, 3 పా)
సంఘ కార్యాలలో మీకు మంచి పేరు ప్రతిష్ఠలుంటాయి. ఇతరులకు సహాయం చేయటం మీ లక్షణమని ఋజువు కాగలదు. సాహిత్య కళారంగంలో మీకు అభివృద్ధి కనిపించగలదు. ఉద్యోగంలో వృద్ధిని సూచించే వారమే. 30 తా. న యత్నించిన కార్యంలో జయమున్నది.

* మీనం:— (పూ. భా 4 పా, ఉ. భా., రేవతి)
ఈ వారం మీ సంతాన మూలముగా ఆనందం కనిపిస్తుంది. మీరు బహుముఖంగా అభివృద్ధి పొందే అవకాశం గల వారం. చాలమంది ప్రయాణం గావింపనున్నారు. ఉత్తరాల మూలాన ముఖ్య కార్యాలను గూర్చి, ఆచరణను గూర్చి వివరంగా తెలిసికోగలరు. ధనాదాయానికి ఉత్తమ దినాలు 29, 30 తా. లుగా భావించండి. కృషి చేయండి.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

1982 ఆసియా క్రీడోత్సవములకై నూతన కమిటీ

ప్రస్తుతము యున్న ఆసియా క్రీడల నిర్వాహక కమిటీ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ మలహోత్రను తొలగించి నూతన కమిటీ కేంద్ర హోం సరఫరా మంత్రి శ్రీ వి. సి. శుక్లా అధ్యక్షతన ఏర్పరచుటతో 1982 ఆసియా క్రీడల నిర్వహణలో మరొక మలుపు తిరిగినది. నాలుగేళ్ళకితం ఆసియా క్రీడలు మన దేశములో జరుపవలెనను నిర్ణయము తీసుకొన్నప్పటినుండి నేటివరకు ఏదో ఒక ఆటంకము వచ్చుచున్నది.

1951 లో ప్రారంభ ఆసియా క్రీడలు ఢిల్లీలో జరిగినవి. ఆ తర్వాత మనీలా (1954), టోక్యో(1958), జకర్తా (1962), బాంగ్‌కాక్ (1966), బాంగ్‌కాక్ (1970), టెహరాన్ (1974), బాంగ్‌కాక్ (1978) లలో జరిగినవి. 1982లో రెండవసారి ఢిల్లీ ఆసియా క్రీడలకు ఆతిథ్యము వహించవలసియున్నది.

నాలుగేళ్ళకితం శ్రీమతి ఇందిరా గాంధి ప్రధానిగా యుండగా ఢిల్లీలో తొమ్మిదవ ఆసియా క్రీడోత్సవములు నిర్వహించవలెనను నిర్ణయము చేయబడినది. దేశ రాజకీయ మార్పులవలన జనతా ప్రభుత్వము శ్రీ మొరార్జీ ప్రధాని అయారు. అప్పుడు ఆసియా క్రీడలు నిర్వహించుటకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సలహాపై జనతా నాయకుడు శ్రీ విజయకుమార్ మలహోత్ర అధ్యక్షునిగా ఒక కమిటీ ఏర్పడినది. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన శ్రీ చరణ్‌సింగ్ ఆసియా క్రీడలకు సుముఖతగా లేరు. శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి ప్రధాని అగుట, ఆసియా క్రీడలు నిర్వహించవలసిన సమయము దగ్గర అగుటతో శ్రీకారణములలో సంబలనం మళ్లీ ప్రారంభమయినది. జనతా నాయకుడు శ్రీ మలహోత్ర అధ్యక్షతన యున్న కమిటీతో కాంగ్రెసు(ఐ) సంప్రదింపులు జరుపుటకు అంతగా సుముఖత చూపలేదు. అట్టి స్థితిలో యీ ఏడు మే 5 న ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సమావేశమై ఆసియా క్రీడల నిర్వాహక సంఘ అధ్యక్షులైన శ్రీ మలహోత్రను ప్రశంసించుచు తీర్మానము చేసినది. దీనితో పరిస్థితులు యింకా అధ్వాన్నము అయినవి. ఆసియా క్రీడల నిర్వహణకు ప్రభుత్వ సహకారము అందు పరిస్థితి కనిపించలేదు. మన దేశము ఒలింపిక్ సమాఖ్య తన అసామర్థ్యము తెలుపవలసిన పరిస్థితి ఏర్పడినది. దీనితో ఒలింపిక్ సమాఖ్య అధ్యక్షులు రాజభలేంద్రసింగ్ పరిస్థితులు చేయి జారకముందే మేల్కొని సెప్టెంబర్ 6న ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సమావేశ పరచి శ్రీ వి.సి. శుక్లా అధ్యక్షతన నూతన నిర్వాహణ సంఘం ఏర్పరచిరి.

మే 5న తనను ప్రశంసించుచూ తీర్మానించిన మన ఒలింపిక్ సమాఖ్య సెప్టెంబర్ 6న తన అధ్యక్షతన నున్న సంఘం గుర్తింపు నిరాకరించి శ్రీ వి.సి. శుక్లా అధ్యక్షతన నూతన సంఘం ఏర్పరచుటను శ్రీ మలహోత్ర ప్రతిఘటించిరి. కాని కొత్త కమిటీ 67–8 మెజారిటీతో ఏర్పడినది. ఆసియా క్రీడల ఫెడరేషన్ నిబంధనముల ప్రకారం ఆతిథ్యము వహించు దేశ ఒలింపిక్ సమాఖ్య ఆసియా క్రీడల నిర్వాహణకై వేరుగా ఒక సంఘం ఏర్పాటు చేసుకొనవచ్చు. ఆ సంఘం ఉత్తర ప్రత్యుత్తరములు నేరుగా ఆసియా క్రీడల ఫెడరేషన్‌తో జరపవచ్చు. అట్టి నిబంధనముల ప్రకారం మనదేశములో ఆసియా క్రీడల నిర్వాహణ సంఘం ఏర్పడినది.

కాని శ్రీ విజయకుమార్ మలహోత్ర వాదన ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తన అధ్యక్షతన యున్న సంఘ గుర్తింపు ఉపసంహరించుకొన్నది గాని రద్దు చేయలేదు. కాన తాను నడవలో కొనసాగుచున్నట్లు ప్రకటించారు. రాజకీయములకు క్రీడారంగము దూరముగా యుండాలి. రాజకీయవేత్తలకు లొంగరాదని వారు తిరుగుబాటు చేసారు కాని శ్రీ మలహోత్ర జనతా నాయకుడు. జనతా ప్రభుత్వము అధికారములో యుండగా వారికి యీపదవి లభించినది. ప్రభుత్వములు మారినపుడు వివిధ సంఘ అధ్యక్షులు మారుట సహజము. కాంగ్రెసు (ఐ) ప్రభుత్వము జనతా నాయకుడు అధ్యక్షునిగా యున్న సంఘం ద్వారా 49, 50 కోట్లు వ్యయపరచుటకు యిష్టపడకపోవుట అతిశయోక్తి కాదు. ఇది మనదేశ రాజకీయరంగములో సహజము. అందుకే కేంద్ర ప్రభుత్వము నిన్నటివరకు ఆసియా క్రీడల నిర్వహణలో అంతగా ఆసక్తి చూపలేదు. ముందుచూపు గల శ్రీ రాజా భలేంద్ర సింగ్ పరిస్థితులను అవగాహన చేసుకొని ధైర్యముగా అధ్యక్షుని మార్పు నిర్ణయము గైకొన్నారు. ఆసియా క్రీడలు నిర్వహించవలసిన బాధ్యత ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌కు గలదు. తన విధి నిర్వహణలో సహాయముకై ఏషియన్ గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పరచుకొన్నారు. ప్రభుత్వము ఆ కమిటీతో మాట్లాడుటకు యిష్టపడకపోవుటచే మార్పుచేసుకొనుట తప్పలేదు. శ్రీ మలహోత్ర యీ నిర్ణయమునకు వ్యతిరేకి. నేడు తీసుకున్న నిర్ణయములు రేపు నిబంధనములుగా మారవచ్చునని వారి వాదన.

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎయిర్‌వైస్ మార్షల్ సి. యల్. మెహతా విలేఖరుల సమావేశములో మాట్లాడుతూ ప్రస్తుత నిర్వాహణ సంఘం గుర్తింపులేదని, ఆసియా క్రీడల ఫెడరేషన్ నిబంధనల అతిక్రమించలేదని తెల్పిరి. ఇండియన్ ఒలింపిక్ సంఘ అధ్యక్షులు శ్రీ రాజా భలేంద్రసింగ్ కోరిక మన్నించి నిర్వాహణ-సంఘ సభ్యులు అందరు శ్రీ మలహోత్రను మినహాయించి రాజీనామా చేసి నూతన కమిటీ ఏర్పరచుటకు తోడ్పడిరి. నూతన కమిటీ అధ్యక్షులుగా కేంద్ర హోం సరఫరా మంత్రి శ్రీ వి. సి. శుక్లా, అమెచూర్ ఎథిలిటి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ భూటాసింగ్ ఉపాధ్యక్షులు. సెక్రటరీ జనరల్ నియమాకం జరగలేదు. తర్వాత శ్రీ శుక్లా, శ్రీ భలేంద్ర సింగ్ నిర్ణయము చేస్తారు. ఇదివరకటి సంఘ సెక్రటరీ జనరల్ శ్రీ అశ్వనీ కుమార్‌నకు పదోన్నతి లభించినది. శ్రీ మలహోత్రకు స్థానములేదు.

నూతన సంఘ కార్యాలయము ఢిల్లీలోని నేషనల్ స్టేడియంలో ఏర్పరచబడినది. ఆప్పుడే 30 లక్షల ఆర్థిక సహాయము అందినది. కర్నాటక ప్రభుత్వము 5 లక్షలు, కేరళ ప్రభుత్వము లక్ష రూపాయలు అందించినవి.

1982 అక్టోబర్‌లో ఈ పోటీలు జరపాలి అని తాత్కాలిక నిర్ణయము చేయబడినది. వ్యవధికొద్దిగా యున్నది. చేయవలసిన కార్యక్రమము చాలాగలదు. క్రీడాంగణములు, క్రీడావాసములగ్రామము యితర నిర్మాణములు జరగాలి. రెండు సంవత్సరముల కాలం నిరంతర కృషి సల్పిన మనము ఈ పోటీలు దిగ్విజయముగా నిర్వహించగలము. నూతన కమిటీ అధ్యక్షులు శ్రీ శుక్లాకు ప్రభుత్వములో పలుకుబడికలదు. వారిని సరిగా వినియోగించుకోవాలి.

— ముకరమ్

నాగార్జున జిల్లా కావాలి

రాష్ట్ర ప్రభుత్వము తక్షణం విజయపురిని జిల్లా కేంద్రముగా క్రొత్తగా "నాగార్జున జిల్లా"ను ఏర్పాటు చేయటం సమంజసము.

ఈ "నాగార్జున జిల్లా" రాయలసీమలోని (1) మార్కాపురం తాలూకా (2) యర్రగొండపాలెం తాలూకా; సర్కారు జిల్లాలోని (3) వినుకొండ తాలూకా (4) ఈపూరు తాలూకా (5) పిడుగురాళ్ల తాలూకా (6) గురజాల తాలూకా (7) మాచర్ల తాలూకా తెలంగాణాలోని (8) పెద్దపూర తాలూకా (9) మిరియాలగూడెం తాలూకా(10) హుజూరునగర్ తాలూకా (11)కోదాడు తాలూకాలతో క్రొత్త జిల్లాను ఏర్పాటు చేయటం వలన మూడు ప్రాంతాలను కలుపు సంగమ జిల్లాగా ఏర్పడును గాన ప్రాంతీయ తత్వాలకు అతీతంగా యుండును. మూడు ప్రాంతాల వారిని కలపు వారధిగాను ఉండును.

మరియు నాగార్జునజిల్లా ఏర్పాటు వలన రాష్ట్ర ప్రాచీన నాగరికతా వంస్కృతులను నెలపి; నాగార్జునాచార్యుని పేరుతో క్రొత్తజిల్లాను ఏర్పరచుటవలన నాగార్జునాచార్యుని గూర్చిని, నాగార్జునకొండ చరిత్రను గూర్చియు, భవిష్యత్ కాలములోను జ్ఞాపకము చేయటం జరుగుతుంది. ఆంధ్రులను ప్రాచీన నాగరికతా వైభవముకు చిహ్నముగా నిలుస్తుంది. కాన రాష్ట్రప్రభుత్వం ఈ విషయములను దృష్టిలో యుంచుకొని విస్తృత భావముతో ఆలోచించి "నాగార్జునజిల్లా"ను విజయపురి జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినది.

ఈ జిల్లా జనాభా కనీసం పదిహేను లక్షలు వరకు యుండును; సుమారు 176538 చ. మైళ్ల విస్తీర్ణము యుండును; సుమారు 628 గ్రామాదుల వరకు యుండును.

జిల్లా కేంద్రముగా విజయపురి ఆధునిక కట్టడములతో ఆధునిక పట్టణముగా తీర్చిదిద్దియున్నది కనుక విజయపురి అన్ని విధముల జిల్లా కేంద్రముగా ఉపయోగపడుతుంది. మరియు రెండువేల సం. ల నాటి చరిత్ర కల్గిన పట్టణము, కనుక పూర్వపు చరిత్ర ఔన్నత్యమును మరల పునరావృతము ఔతుంది. విజయపురిని రాజధాని కేంద్రమైన హైదరాబాదుతో కలుపాలంటే మాచర్ల నుండి విజయపురి, మల్లేపల్లి ల మీదుగా హైదరాబాద్‌కు రైల్వేలైను నిర్మించవలసియుంటుంది. అట్లాగే మిరియాలగూడెం, విజయపురిని రైల్వేలైనుతో కలుపుటకు సదుపాయము ఉంది. అలాగే వినుకొండ నుండి నడికూడికు రైల్వేలైను నిర్మించినచో అగ్నిగుండాల మీదుగా నాగార్జున జిల్లా అన్ని విధముల రైల్వేసదుపాయములు కల్గియుంటుంది. అలాగే ఆర్. టి. సి. బస్ డిపోను ఒక దానిని విజయపురిలోను, దాచేపల్లిలో మరొక ఆర్. టి. సి. డిపోను ఏర్పాటు చేసినచో ఈ క్రొత్తజిల్లాకు బస్సురవాణా సదుపాయములును కలుగును. ఆర్.టి.సి. బస్సుల విస్తరణతో పాటు ఈ క్రొత్త జిల్లాలో కొన్ని కొత్త రోడ్లను కూడా ఏర్పాట్లు చేయవలసియుంది.

కొత్తగా రోడ్డు రవాణా సదుపాయములను కల్పించుటలో భాగంగా ముఖ్యంగా కృష్ణానది మీద విజయపురిలో గతంలో 1964 వ సంవత్సరములో వడిపోయిన రోడ్ బ్రిడ్జి పునరుద్ధరించటంఎంతైనా అవసరం ఈరోడ్ బ్రిడ్జి పునరుద్ధవలన డాంబ్రిడ్జిపై రవాణా వత్తిడి చాలవరకు తగ్గిపోతుంది. మరియు ప్రయాణవసతులు మెరుగుపడును. ఇదేవిధంగా కృష్ణానదిపై ఒడపల్లి, పొందుగుల,మధ్య రోడ్ బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేయటం ఎంతైన అవసరం. ఈ బ్రిడ్జి నిర్మాణ మువలన హైద్రాబాద్, మద్రాసుల మధ్య దూరం చాలవరకు కలసివస్తుంది. ఇదే విధంగా కృష్ణా నదిపై దిగువ పల్నాడును, తెలంగాణా ఏరియాలను కలపాలంటే రేగులగడ్డ వద్ద రోడ్‌బ్రిడ్జి నిర్మాణం అవసరం. ఎందుకనసింగ రుట్లవద్ద సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుచున్నదిగాన తెలంగాణా ప్రాంతాలకు రవాణా సదుపాయములు త్వరగా జరుగుటకును, దూరమును తగ్గించుటకు ఈబ్రిడ్జి ఉపకరించుతుంది.

ఈ క్రొత్తజిల్లాలో అనేకరకములైన పారిశ్రామిక పనరులను ఏర్పాటు చేయుట ద్వారా క్రొత్తజిల్లాకు ఆర్థిక వనరులు కల్పించవచ్చును. ఇందు భాగంగా మాచర్లలో ఒక చిన్నతరహా దుక్కు ఇనుప కర్మాగారమును నిర్మించవచ్చును. ఈదుక్కు ఇనుపకర్మాగారమునకు కావలసిన ముడిరాయిని తుమ్మకోట ప్రాంతాలనుండి సేకరించవచ్చును. కారంపూడివద్ద గాజుఫ్యాక్టరీ నిర్మాణం చేయుటవలన అచ్చట ఉపయోగపడు పట్టిని ఆ ఫ్యాటరీ ముడిసరుకుగా ఉపయోగించుకొనవచ్చును.

— కోలా లక్ష్మారెడ్డి



గ్రంథసమీక్షలు

నగరాల జాతిచరిత్ర

రచయిత : ముదిలి వెంకటేశ్వరరావు, ముదిలి జగన్నాథలీలి, విజయవాడ — 520001.

నాగమల్లి వారమల్లు నగరాల జాతి. గాజుల కాపులు, కొప్పెర వెలమలే నగరాలొక శాఖ అనే వాదన కూడా ఉన్నది. ఇంతే కాదు. తీర ముస్లిం జాతిలో నాగమల్లిక అనేశాఖ ఉన్నది.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం(ఒరిస్సాలోని) గంజాం ప్రాంతాల నుంచి వచ్చారని చరిత్రతో రూఢి అయినది. అయితే నగరాలు ఒక కులమా లేక జాతియా? ఏవరయినా నగరాలు నగరాలే' నివసించినందున 'రోనా లకు నగరాలనే పేరు వచ్చినదని కొందరు విజ్ఞుల అభిప్రాయం. నగరాలు, భగటాలు, రోనాలలో ఉన పేదాలున్నాయి. మహారోన, కొట్టియ నగరాలలో నగరాలు. కచ్చల నగరాలు భాగాలని యీ రచయిత వివరించారు. జగ్గాల చరిత్రను కూలంకషంగా కాకపోయినా క్లుంతపరిచయం ఏర్పరచుకొనడానికి ఈ చిన్న పుస్తకం ఉపయోగపడుతుంది. ఈ రచయిత కృషి ప్రశంసనీయం.

బిక్కక్షణం కొలాన్ని వెనక్కి త్రిప్పిచూస్తే (ఆత్మకథ)

రచన : ఆడవికొలను పార్వతి, మూల్యం : రు 8.50, ప్రచురణ : అర్జా పబ్లికేషన్స్, గాంధినగర్, కాకినాడ—4.

పద్దెంచిన విస్తరి వంటి జీవితం గడిపిన వారు ఉత్తమ సాహిత్యం సృష్టించగలరన దానికి యీ రచయిత్రి వ్రాసిన కవితలు, కథలూ, నవలలూ, వ్యాసాలూ నిదర్శనాలు, సమకాలీన రచయితలలో అడవి కొలను పార్వతిగారికి ప్రత్యేక స్థానం ఉన్నది. ఈమె పుజనాత్మక రచయిత్రి. అందువల్ల యీ ఆత్మకథను పార్వజనీకంగా ఆమె వ్రాయగలిగారు. కేవలం తన గొడవ చెప్పినట్లు కాకుండా స్వాతంత్ర్యోద్యమ సారథులతో, సాహితీ వరులతో తన పరిచయాలను వ్యాసంగాలను సందర్భోచితంగా పార్వతిగారు వ్రాశారు. ఆమె తండ్రి స్వర్గీయ రెబ్బా ప్రగడ మందేశ్వరశర్మగారు దేశభక్తులు, మేధావి, స్వాతంత్ర్య సమరయోధులు, నిర్మాణ కార్యక్రమ దీక్షాదక్కులు. ఆయన సంస్కారం ప్రభావం పార్వతిగారి మీద చాలా ఉన్నదని యీ ఆత్మకథ విశదం చేస్తుంది. స్వాతంత్ర్యోద్యమానికి ఆ తరం రచయితలకూ సంబంధం ఉండేది. మహిళలు వ్రాసిన ఆత్మకథలలో ఇదే మొదటి దేమో! పార్వతిగారు వ్రాసిన గీతికలలో కొన్ని ఆంగ్లంలోకి అనూదితమయ్యాయి. ఈ ఆత్మకథలో 89 శీర్షికలున్నాయి. పార్వతిగారి మొట్టమొదటి రచన ఆంధ్రసచిత్ర వారపత్రిక (18—5—1952)లో ప్రచురితమయినది. అప్పటి నుంచీ ఆమె చాలా రచనలు చేశారు. ఈ ఆత్మకథ కూడా ఒక నవలలాగే ఉన్నది. దేశ భక్తులను సంస్మరించవలసిన విధానం. ప్రకృతి వైద్యం, ఆరోగ్య సంరక్షణ, వా మొదటిఉపన్యాసం, వ్యసనపరులై అన్నిని పోడు చేసుకున్నవారిని గూర్చిన కథ, పాలేరు వాటకం వంటి శీర్షికలను యీ రచయిత్రి హృద్యంగా వ్రాశారు. కాలక్షేపంగా కాకుండా ఒక దీక్షగా యీమె సారస్వత సేవ చేస్తున్నారు. అందుకొక ఉదాహరణ —శ్రీ శంకరరావుగారి సూత్రభాష్యము గురించి యీ రచయిత్రి వ్రాసిన వ్యాసం. పెక్కు సంపన్న కుటుంబాలలో పార్వతిగారి పుట్టింటివారికీ, అత్తింటివారికి కూడా పరిచయ సంబంధాలున్నాయి. ఆత్మకథ వ్రాయడమంటే సమకాలీన సాంఘిక, రాజకీయ చరిత్రనూ వ్రాయడం అనేనిర్వచనంకూడా ఈపుస్తకానికి చక్కగా వర్తిస్తుంది. చాలా మంది రచయిత్రులు పత్రికలలో కథల వంటి వాటిని ప్రచురిస్తున్నారు. వారుకూడా ఆత్మకథలను ప్రయోజనకరంగా వ్రాస్తే ఎంత బాగుంటుంది!

జాషువ జీవిత కవితా ప్రస్థానం

రచన : డాక్టర్ బి. భాస్కర వౌదరి, వెంకటరు రూపాయలు, ప్రచురణ : సమతా పబ్లికేషన్స్, 20—11—36/1,శైల్‌భావీధి.

జాషువా కవిత్వం గురించీ, జీవితం గురించీ యిటీవలి కాలంలో పెక్కు పరిశీలనలూ, అనుశీలనలూ, జరుగుతున్నాయి. చాలా పుస్తకాలు వెలువడుతున్నాయి. అలాంటిమంచిపుస్తకాలలో ఇదొకటి. జాషువా జీవితప్రస్థానం. జాషువా కవితా ప్రస్థానం యీ పుస్తకంలోని ప్రధాన భాగాలు. వాటిలో పెక్కు ఉప శీర్షికలున్నాయి. జాషువ ప్రధానంగా జాతీయకవి. కనుకనే తన జన్మస్థలమయిన వినుకొండను జాషువా కుశల ప్రశ్నలు వేసివరామర్శించాడు 'నాకథ'లో. ఇది ఆత్మకథాధిమర్శనమే గానీ, ముదిరిపోయిన జన్మభూమాహ పటిమకు విదర్శనం కాదు. వినుకొండ శ్మశానవాటికలో సమాధి చేయబడిన వ్యక్తుల గాథలను విని చలించిన కవి మానవతా దృక్పథంగల కవియే గానీ జన్మభూమి మీద మోహం మితిమీరిన కవి కాదు— కాజాలడు. జాషువా విశాల హృదయానికీ, విశాల దృష్టికి ప్రబల నిదర్శనం పంచమ జాతిలో ఇరు తెగల వారి మ్యానతాధిక్యాలకై పెనుగులాట పట్ల ఆయనకున్న విశ్వజనతా దృష్టి. అందుకనే తరుగు లేదు విశ్వ వరుడ నేను అన్నాడు కవి కోకిల.

ఈ పుస్తకంలోని జనవిజనకులు, బాల్యం విద్యాభ్యాసం, కవితా పరిశ్రమ వృథా ఘట్టములు నేటి తరం యువ కవులు తప్పక చదువతగినవి. ఒక జాషువ దాంపత్య జీవితం—కుటుంబంఆయనవ్యక్తిత్వాన్నివిశదంచేస్తుంది.

భావ కవిత్వం, ఖండ కావ్య నిర్మాణం, అభ్యుదయ కవిత్వం, జాషువా దృక్పథం అనే ఉప శీర్షికలలో అనకిత్తకల వారు చర్చించదగు అంశాలు అనేకం ఉన్నాయి. చిన్న పుస్తకమే అయినా ఇది మంచి పుస్తకం.

—వి. ఎన్. అవధాని

బాపురెడ్డి కవితాత్మ

రచన: బి.రామమోహనరావు, ప్రచురణ: భాషాకుటీరం, వేంకటేశ్వర కాలనీ. నారాయణగూడ,హైదరాబాద్—500029, పేజీలు: 64, వెల : అయిదు రూపాయలు.

డా. రావురు సత్యనారాయణరావు [అధ్యక్షుడు, భాషాకుటీరం] ముందు మాటలో ఇలా అన్నారు : బాపురెడ్డిగారు ఆధునికాంధ్ర సాహిత్యాకాశంలో ప్రకాశిస్తున్న ఒక ఉజ్వల తార, పద్యంతోనూ, గేయంతోనూ, వచన కవితలోనూ, సీర్ష పద్యాలు, శ్రవ్య దృశ్య కావ్య ప్రక్రియలను నిర్వహించినటంతో నవ్య సాచులు . . . .

ఈ పుస్తకం శ్రీ బాపురెడ్డిగారి కవితల మీద సమీక్ష. మొదటి పేజీలో కవి పరిచయం ఉంది. ఈ పరిచయంలో పాటకులు ఆయన వ్యక్తిత్వాన్ని దర్శించగలరు. శ్రీ బాపురెడ్డి కవితలను భావగీతి కలు— ప్రణయ గీత, వైజ్ఞానిక దృష్టి, ప్రకృతి దర్శనము, సామాజిక స్పృహ,సమైక్యతా కాంక్ష, స్మృతి గీతికలు, ప్రగతి ప్రస్థానము, స్వేచ్ఛాచింతన, సమూహారము, అనే శీర్షికలలో విడివిగా సమీక్షించడం జరిగింది.

కవుల గ్రంథాలకే మార్కెట్టు లేని ఈ రోజుల్లో ఒక కవి కవితా హృదయాన్ని సమీక్షించిన రచనను ప్రచురించడం నిజంగా సాహిత్య సేవ అనక తప్పదు. భాషా కుటీరం అభినందించ తగ్గది.

—బాలు

శ్రీ తులసీ రామాయణము

అనువాదకులు : శ్రీ మిట్టపల్లి అదినారాయణ, ప్రాప్తిస్థానం : నవరంగ్ సిల్క్‌హౌస్, గాంధిపార్కు ఎదుట : గుంటూరు—3, మూల్యము : 12 రూపాయలు.

వాల్మీకానికి ఎంత పేరు ఉందో (సార్వత్రికంగా) ఉత్తరాన శ్రీ తులసీ రామాయణానికి అంత పేరు ఉంది. తులసీదాసు రచనను చాలా కాలం క్రితం శ్రీ భగవతుల నరసింహంగారు చేసుకున్న గ్రంథ మాల నుంచి, పద్య కావ్యముగా అనువదించి ప్రకటించారు. పద్య రూపముగా వెలువడిన అనువాదాలలో శర్మగారిది తలమానికం— ఇటీవల వచన రూపముగా కొందరు అనువదించారు. అవీ బాగానే ఉన్నాయి. ఈ అనువాదం కూడా అందరిచే ఆదరంగా చదివించి తలా పూపించే రచనగా రూపొందింది. ఆదినారాయణగారి భక్తి మంచి పని చేయించినది. చిన్న చిన్న మాటలలో సులువుగా సాగింది అనువాదం— అనువాదం అనే కన్న స్వతంత్ర రచన అని అనడం సముచితంగా ఉంటుందని నా అభిప్రాయం. సచిత్రమైన ఈ పవిత్ర రచన సర్వులకూ పఠన యోగ్యం.

శ్రీ భగవద్గీతా సందేశము

రచయిత : శ్రీ డి, బాబన్నయాదవ,ప్రాప్తిస్థానం : శ్రీ కృష్ణదేవరాయ గ్రంథమాల హిందూపురం—515201.వెల:రు.4.00.

సిద్ధాంత భాగము, అన్వయ ప్రకరణము, అజ్ఞానావరణము అని మూడు భాగాలుగా భగవద్గీతా విషయం చర్చించి వివరించారు రచయిత. అక్కడక్కడ నారాయణ పండితుల పద్యాలు, ఆది పూడి వారి పద్యాలూ ఉదహరించారు.

సాంఖ్య వివరణ 12 జ్ఞాన సూత్రాలు అనే భాగం ప్రముఖంగా చదవవలసినది. అలాగే సాధన సంపత్తికి బాబన్నగారిచ్చిన మార్గాలు మరి గమనీయమైనవి.

భగవద్గీతపై ఎన్ని రచనలో వస్తున్నాయి. వస్తాయి. ఇది పులుముడు లేకుండా అంతర్యమును తేట తెల్లముగా తెలిపే రచన కనుక గీతా విషయమును సులభముగా తెలుసుకోగోరువారికి పర ప్రసాదం వంటిదని నిస్సంకోచముగా చెప్పవచ్చు. అధ్యాత్మికతత్వమును అందరికీ అందుబాటుగా బోధించిన ప్రతిభ.

—యామిజాల పద్మనాభస్వామి

మార్క్సిసమ్ - ప్రాణివారసత్వ సిద్ధాంతం

ప్రాణిపుట్టుక వారసత్వంపై కొన్ని శతాబ్దాలుగా రాద్ధాంతం సాగుతూంది. పెద్దవండితులు, శాస్త్రజ్ఞులు ఈ విషయమై తీరని వివాదంలో తగులుకొన్నారు. ఇంద్

మద్రాసు సినీ డైరీ

దాసరి కథ, స్క్రీన్‌ప్లే - దుర్గా దర్శకత్వంలో

"సీలాబు" చిత్రానికి బదులుగా ఒక విశిష్టమైన ఇతివృత్తాన్ని మణియన్ ఫిలిమ్స్‌వారు నవంబర్‌లో ప్రారంభిస్తారు. దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చారు. జయసుధ, మురళీమోహన్, మోహన్‌బాబు ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. జనవరికి షూటింగ్ పూర్తవుతుంది. నిర్మాతలు : మణియన్, విద్యాస్ లక్ష్మణన్. దర్శకత్వం : దుర్గా నాగేశ్వరరావు. నవంబర్‌లో విడుదలయ్యే ఉదయం ప్రొడక్షన్స్ "స్వర్గం" చిత్రానికి పని చేసిన సాంకేతిక నిపుణులే ఈ చిత్రానికీ పనిచేస్తారు.

తల్పహ ఆర్ట్ పిక్చర్స్

జి. కె. మూర్తి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో మోహబూబ్ బాషా నిర్మించే చిత్రం అక్టోబర్ 19 న భాగ్యనగర్ స్టూడియోలో సెట్స్‌కు వెళ్లింది. మురళీమోహన్, నరసింహరాజు, రంగనాథ్‌బాబు, దీప, వై. విజయ, కొత్తనటుడు గిరిధర్ నటిస్తున్నారు. డిసెంబర్‌లో గూడూరు వద్ద చివరి షెడ్యూల్ జరుగుతుంది. సంగీతం : ఎస్. రాజేశ్వరరావు. ఛాయ : సాయి ప్రసాద్. శిల్పం : పి. బి. రెడ్డి.

గోలవాగమ్మలో సత్యనారాయణ.

కూర్పు : పీహెచ్. సుబ్బారావు. నిర్వహణ : మాంధాత. సహ దర్శకుడు : చంద్ర.

నవతరం పిక్చర్స్

"యువతరం కదిలింది" అనంతరం నటుడు మాదాల రంగారావు నిర్మాణ

స్వప్నలో స్వప్న.

సారథ్యంలో ప్రారంభమయ్యే ద్వితీయ చిత్రం "ఎర్రమల్లెలు". నవంబర్‌లో పాటలు రికార్డవుతాయి. డిసెంబర్‌లో ఒంగోలులో ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణ పూర్తిచేసుకుంటుంది.

అనిల్ ప్రొడక్షన్స్

"ఆశాజ్యోతి" చిత్రానికిగాను దర్శక నిర్మాత తాతినేని ప్రకాశరావు అక్టోబర్ 1 నుంచి 7 వరకు ఊటీ పరిసర ప్రాంతాలలో మూడు పాటలు చిత్రీకరించారు. బొటానికల్ గార్డన్స్, ముదుమలై ఫారెస్ట్, మైసూరురోడ్‌లో "కొత్తగున్నది పాత కోయిల" అనే వేటూరి గీతాన్ని సుజాతమీద, సిమ్సన్ పార్క్, పైకారా జలపాతం వద్ద "ఒక మౌనం రాగమై ఎగిసింది" అనే సి. నారాయణరెడ్డి గీతాన్ని మురళీమోహన్ – సుజాతమీద, "ఏరెల్లిపోతున్నా నీరుండిపోయింది" అనే వేటూరి గీతాన్ని సుజాతమీద చిత్రీకరించారు. డబ్బింగ్, రీరికార్డింగ్ పూర్తిచేసుకొని త్వరలో విడుదలయ్యే ఈ చిత్రానికి మాటలు : జంధ్యాల. గీతాలు : వేటూరి, సి. నారాయణరెడ్డి. సంగీతం : రమేష్‌నాయుడు. ఛాయ : విన్సెంట్. శిల్పం : తోట. కూర్పు : కణ్ణన్. నిర్వహణ: ఐ. కృష్ణమూర్తి. సహాదర్శకుడు : యు.ఎస్.ని. పాణి. సమర్పణ : టి.ఎల్.ని, ప్రసాద్.

చిరంజీవి చిత్ర

కృష్ణతో బొడ్డులూరి రామారావు సమర్పణలో నటుడు హరనాథ్ నిర్మించిన "మా ఇంటి దేవత" చిత్రం అక్టోబర్ 30న విడుదలవుతుంది. జమున, రామకృష్ణ, సత్యనారాయణ, మోహన్‌బాబు, జయమాలిని, పద్మప్రియ, శాంతకుమారి, హరనాథ్ పాల్గొన్నారు. మాటలు : భమిడిపాటి. సంగీతం : మాస్టర్ వేణు. ఛాయ : జె. సత్యనారాయణ. శిల్పం: మూర్తి, చలం. కూర్పు: సురేంద్రనాథరెడ్డి. నిర్వహణ:లక్ష్మీరెడ్డి

గ్రహణం విడిచిందిలో కవిత.

నిర్మాతలు: మహ్మద్ రంజాన్ ఆలీ, మహ్మద్ ఖుద్దుస్ ఆలీ. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:పద్మనాభం. "కాజల్" హిందీ చిత్రం ఆధారంగాతయారైంది చిత్రం.

వీరరాణి ఎంటర్ ప్రైజెస్

ఎ. ఎస్. ఆర్. హీరోగా దాసరి

బంగారు అక్కీలో చంద్రమోహన్, జయసుధ.

నారాయణరావు రచన, దర్శకత్వంలో తారకప్రభు ఫిలిమ్స్ సమర్పించే చిత్రాన్ని కొడాలి బోసుబాబు నిర్మిస్తారు.

హేరంబ చిత్రమందిర్

వి. మధుసూదనరావు దర్శకత్వంలో నాడు శేషగిరిరావు నిర్మించిన "పులిబిడ్డ" చిత్రం నవంబర్ చివరి వారంలో విడుదలవుతుంది. కృష్ణంరాజు, శ్రీదేవి, జానకి, అంజలీదేవి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, భీమరాజు, సిలోన్ మనోహర్ ప్రభృత నటవర్గం. మాటలు: డి. వి. నరసరాజు. గీతాలు : ఆత్రేయ, వేటూరి. సంగీతం: చక్రవర్తి. శిల్పం : భాస్కరరాజు. కూర్పు : డి. వెంకటరత్నం. ఛాయ : వి. ఎస్. ఆర్. స్వామి.

శ్రీ రత్నా ఇంటర్నేషనల్

బాపు శిష్యుడు ఎమ్మెల్ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎస్. వెంకట్రావు నిర్మించే "లవ్‌బర్డ్స్" మూడవ షెడ్యూల్ అక్టోబర్ 17 నుంచి మద్రాసు పరిసరాలలో జరుగుతోంది. నవంబర్‌తో షూటింగ్ పూర్తవుతుంది. కుమార్‌బాబు, సువర్ణ, హరిప్రసాద్, గీత, పి. ఎల్. నారాయణ, విజయ్‌బాబు, రాళ్ళపల్లి, కె. వి. చలం, ముక్కామల, ప్రసాదరావు, ఎస్. వరలక్ష్మి. పి. ఆర్. వరలక్ష్మి, నిర్మల, విజయవాణి, సుమంగళి పాల్గొంటున్నారు. కథ : తోటకూర ఆశాలత. సంగీతం : పుహళేంది. ఛాయ : ఉదయరాజు. కూర్పు : ఆత్మా. శిల్పం : భాస్కరరాజు. నృత్యం: రణధీర్. నిర్వహణ : హాన్సేన్. సహ దర్శకుడు : శ్రీనివాసరెడ్డి.

శ్రీవరలక్ష్మీ నారాయణ పిక్చర్స్

జి. వి. రాయుడు సమర్పించే "శారదబాబు" చిత్రంలో శరత్‌బాబు, విక్రం, రాజన్‌బాబు, సీమ, జయమాలిని, మీరా, నవిత, సుందర లక్ష్మి పాత్రధారులు. మాటలు, పాటలు : వేటూరి. సంగీతం : శంకర్ గణేశ్, కృష్ణప్రసాద్. నిర్వహణ : ప్రకాశం వంతులు. నిర్మాతలు : పి. రాప్, ఎం. ఎస్. హనీఫ్. దర్శకత్వం : దొర్రై.

—జి. వి. జి.

ప్రేక్షకుల తీర్పు

"జాణ కృష్ణ—హలోరాధ" చిత్రం బాగుంది. అమెరికా దృశ్యాలు అందంగా ఉన్నాయి. కృష్ణ పైట్సు బ్రహ్మాండంగా ఉన్నాయి. శ్రీప్రియ నటన సూపర్బ్. సంగీతం వీనుల విందుగా ఉంది.

కోట రామప్రసాద్, తణుకు.

* * *

"హరేకృష్ణ—హలోరాధ" చిత్రం అవసరమైన సన్నివేశాలతో అడుగడుగునా బోరు కొట్టించింది. అమెరికాలో చిత్రించిన కొన్ని సన్నివేశాలు సూపర్బ్‌గా ఉన్నాయి. పాటలు చెప్పుకోదగ్గట్టుగా లేవు. స్టంట్స్ బాగా చిత్రీకరించారు. కథలో కొత్తదనం ఏమీలేదు.

పి. లక్ష్మీనారాయణ, అనంతపురం.

* * *

"హరేకృష్ణ—హలోరాధ" చిత్రంలో కృష్ణంగారు బాగా నటించారు. సినిమా చూసినంత సేపు అమెరికాలో విహరించినట్లు అనిపించింది. శ్రీప్రియ బాగా నటించింది. కాని తన పాత్రకు అంతగా జీవం పోయలేదని చెప్పవచ్చు. పాటలు గ్రేట్ చాలా బాగావుంది.

టైన లక్ష్మీనర్సయ్య, నిజామాబాద్

* * *

'గోపాలరావుగారి అమ్మాయి' చిత్రం బాగుంది. చంద్రమోహన్, జయసుధ హుషారుగా నటించారు. రావుగోపాలరావు నటన రసవత్తరంగా ఉంది.

యెలిసెట్టి శంకరరావు, విజయనగరం

* * *

"గోపాలరావుగారిఅమ్మాయి"గా జయసుధ బాగా నటించింది. చంద్రమోహన్ బాగా నటించాడు. సినిమా వో మాదిరిగా ఉంది. కథలో పటుత్వంలేదు. కె. వాసు దర్శకత్వంలో కొద్ది లోపాలు లేకపోలేదు. చక్రవర్తి నటన భళేగా ఉంది.

చంద్రశేఖర్ దేశాయ్, ఆదోని.

* * *

'గోపాలరావుగారి అమ్మాయి' చిత్రం బాగా నచ్చింది. జోక్స్ ప్రేక్షకులను ఆనంద పరచుచున్నవి. మంచి విషాదాత్మక చిత్రం. రావుగోపాలరావు డైలాగ్స్ బాగున్నవి. జయసుధ నటన పర్వాలేదు.

జి. జయశ్రీ, ఉప్పల్.

* * *

"మేనత్తకూతురు" చిత్రంలో "మాధవి" నటన పర్వాలేదు. రంగనాథ్ నటన బాగానే ఉన్నది. కథ మాదిరిగా ఉన్నది. రెండు పాటలు బాగానే ఉన్నవి. దర్శకత్వం ప్రతిభ అంతగా కనిపించలేదు.

ఆర్. రామభద్రరావు, గుత్తినదీవి.

* * *

"మంగళగౌరి" చిత్రంలో శారద నటన ఉత్తమంగా ఉంది. మురళీమోహన్ నటన బోత్తిగా కరువైంది. దర్శకత్వంలో లోపాలులేవు. పాటలు బోరుగా ఉన్నాయి.

ఎస్. ఎస్. మూర్తి, జగన్నాథపురం.

* * *

"మంగళగౌరి" చిత్రం బాగుంది. శారద నటన చాలా బాగుంది. మురళీమోహన్ నటనపరవాలేదు. పాటలు ఒకటి, రెండు బాగున్నాయి. రాజబాబు నటన నవ్వులజల్లుకురిపించింది. సంగీతంబాగుంది.

ఆర్. ప్రభావతి, గుంటూరు.

* * *

"మేనత్తకూతురు" చిత్రంలో కథానాయకి మాధవి బాగా యాక్ట్ చేసినది. 'చండి' 'చాముండి'ల (పాములు) సాహసాలు కొత్త తరహాగా ఉన్నాయి. పాటలన్నీ బాగున్నాయి. రంగనాథ్, తంబళ్ల రావుల నటన పర్వాలేదు.

ఎస్. రంగయ్య, పెనుగొండ.

ఈ వారం ప్రచురించిన ప్రేక్షకుల తీర్పు ఒక్కొక్కదానికి రు. 7-50 చొప్పున పారితోషికం పంపుతాము.

ప్రేక్షకుల తీర్పు శీర్షికకు ఈ వారంలో విడుదలయిన సినిమాల గురించి వ్రాసి పంపడం మానివేసి. అభిప్రాయాలు కార్డుమీద తెలుగులో వ్రాసి పంపాలి. ప్రచురించిన వాటికి పారితోషికం ఉంటుంది. పంపేదకంటే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

విజయవాడ సినిమా వార్తలు

'రచయిత్రి' చిత్రానికి డాక్టర్ భానుమతి దర్శకత్వం

భరణి పిక్చర్స్ వర్ణచిత్రం 'రచయిత్రి' తయారైనది. ఈ చిత్రానికి ప్రముఖ నటి డాక్టర్ భానుమతి కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం సమకూర్చడంలో పాటు టైటిల్ పాత్రను పోషించారు. రచయిత్రి చిత్రం రొటీన్ చిత్రాలకు భిన్నంగా రోజూ మనం చూసే పాత్రలకు సహజత్వానికి చేరువగా కనిపించుతుందట. ఏ పాత్రను పోషించినా దానికొక ప్రత్యేకతను సంతరించే ప్రతిభావంతురాలైన నటి డాక్టర్ భానుమతి. బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆమె సారథ్యంలో

వంశవృక్షంలో జ్యోతి

రానున్న 'రచయిత్రి' చిత్రం అభిరుచిగల ప్రేక్షకులకు చక్కని కానుక కాగలదట. శరత్‌బాబు, చక్రపాణి, అల్లు రామలింగయ్య, రాజీ, రమాప్రభ, అత్తిలి లక్ష్మి తదితరులు కూడా యీ చిత్రంలో నటించారు.

భాగ్యలక్ష్మి క్రియేషన్స్

భాగ్యలక్ష్మి క్రియేషన్స్ పతాకంపై నన్నపనేని సుధాకర్ నిర్మిస్తున్న చిత్రానికి దాసరి నారాయణరావు కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ముగ్గురు మిత్రుల మధ్య వున్న ప్రేమను స్నేహమేరా జీవితం అన్నట్టు చూపించుతుంటడం యీ చిత్రం. ఈ చిత్రంలో [illegible]

మోహన్, మోహన్‌బాబుఆప్తమిత్రులు. వారిరో శోభన్‌బాబుకు మొదటగా జయప్రదలాంటి సౌందర్యవతితో వివాహం జరిగింది. శోభనం నాటి రాత్రి వారికి తోడెవరూ లేరు. ఆ శుభకార్యం జరిపించేందుకు ముత్తైదువలు లేరు. మిగతా యిద్దరు స్నేహితులు ఆడవేషాలు వేసుకుని మిత్రుడి భార్యను శోభనానికి పంపారు. ఆడ గొంతుతో పాటపాడి ప్రియమిత్రుని శోభనం జరిపించారు. ఈ చిత్రానికి సంగీతం చక్రవర్తి. ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, జయచిత్ర, దీప, శివరంజిని, సూర్యకాంతం తదితరులు కూడా యీ చిత్రంలో నటించారు.

'స్వర్గం'

తమిళ రచయితలూ, నిర్మాతలూ అయిన మణియన్, విద్యాస్ లక్ష్మణన్ ఉదయం ప్రొడక్షన్స్ పతాకంపై "స్వర్గం" అనే చిత్రాన్ని నిర్మించారు. ఒక హిందీ చిత్రం ఆధారంగా నిర్మించిన ఈ చిత్రంలో జయసుధ, చంద్రమోహన్, సత్యనారాయణ, భూపాల్, అరుణ్‌కుమార్, శ్యామ్‌సుందర్, హేమచందర్ తదితరులు యీ చిత్రంలో నటిస్తున్నారు. దర్శకత్వం — దుర్గా నాగేశ్వరరావు. రచన—రాజశ్రీ. ఛాయ—హరి.

రాకేష్ ఆర్ట్ పిక్చర్స్

రాకేష్ ఆర్ట్ పిక్చర్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థ హైదరాబాదులో కొత్తగా యేర్పాటయింది. తొలి కానుకగా వారు 'నీలిమ' వర్ణచిత్రాన్ని నిర్మిస్తారు. ఈ భారీ వర్ణచిత్రంలో అగ్రశ్రేణి తారాగణం నటిస్తారు. జీవితంలో యేర్పడిన భయంకర సంఘటనలకు ఎదురు తిరిగి పోరాడిన సాహస యువతి కథ 'నీలిమ' వర్ణచిత్రమట. ఈ చిత్రానికి దర్శక నిర్మాత—గిరి.

మనవూరి రాముడు, భీముడు

శ్రీ చేతనవిత్త పతాకంతో ఛాయా గ్రాఫర్ దర్శకుడు పి. దేవరాజ 'మనవూరి రాముడు—భీముడు' అనే చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో విశేషం 'రాముడు', 'భీముడు'గా రెండు [illegible]



ఆశాజ్యోతిలో మురళీమోహన్, సుజాత.

ఈ చిత్రానికి మాటలు—కాశీవిశ్వనాథ్, సంగీతం—సత్యం. నిర్మాతలు — పి. విజయ్‌కుమార్, ఎన్. మోహనరాజు, పి. సుందరి దేవరాజ. దర్శకుడు—పి. పి. రాజు.

గడసరిఅత్త - సొగసరికోడలు

రాధాకృష్ణ క్రియేషన్స్ వారు 'గడసరి అత్త—సొగసరి కోడలు' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణంరాజు, శ్రీదేవి, నాగభూషణం, జానకి, రావు గోపాలరావు, జమున, రాజసులోచన, నూతన్‌ప్రసాద్ తదితరులు యీ చిత్రంలో నటిస్తున్నారు. రచన—పినిసెట్టి. సంగీతం—సత్యం. ఛాయ—పుష్పాల గోపీకృష్ణ. నిర్మాతలు—గోరంట్ల వీరయ్య చౌదరి, సామిసెట్టి సుబ్బారావు. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం—కట్టా సుబ్బారావు.

రిక్షా సత్యం

తలాటం వెంకటేశ్వరరావు, పి. వి. రాజు దర్శకత్వంలో 'రిక్షాసత్యం' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రకు శ్రీ సత్యనారాయణ పోషిస్తారట.

[illegible]

రాజ్యలక్ష్మి కంబైన్స్

రాజ్యలక్ష్మి కంబైన్స్ 'పెళ్లిగోల' వర్ణచిత్రం విడుదలకు సిద్ధంగా వున్నది. వారి తదుపరి చిత్రానికి దాసరి నారాయణరావు కథ, మాటలు దర్శకత్వ పర్యవేక్షణ నిర్వహిస్తారు. ఆ సంస్థ అధినేత శ్రీ యు. ఎస్. ఆర్. మోహనరావు యీ వివరాలు చెప్పారు.

ఇల్లాలు

అట్లూరి పూర్ణచంద్రరావు సమర్పించే బాబూ ఆర్ట్స్ "ఇల్లాలు" చిత్రానికి దర్శకత్వం తాతినేని రామారావు. నిర్మాత — జి. బాబు. కెమేరా — కన్నప్ప. సంగీతం—చక్రవర్తి. పాటలు — ఆత్రేయ. శోభన్‌బాబు, శ్రీదేవి, జయసుధ, సత్యనారాయణ తదితరులు యీ చిత్రంలో నటిస్తున్నారు. విడుదల — లక్ష్మీచిత్ర, శ్రీ లక్ష్మీ చిత్ర.

— వి. ఎస్. అనర్ఘాని

తృతీయ స్కంధము 66

అన్ని విధాల ఆవైకుంఠ నాథుని వలెనే విరాజిల్లుతున్న ఆ వైకుంఠ వాసులెల్లరు ప్రతిఫలాపేక్ష విరహితమయిన, పవిత్ర భక్తితో ఆశ్రితజనపతి నెల్లప్పుడు సేవిస్తున్నారు. వేదాంత వేద్యుడా విష్ణుదేవుడు, కేవలము శుద్ధ సత్త్వగుణ స్వరూపుడయి పరిపూర్ణ ధర్మమూర్తి అయి భక్తుల కమందానంద సంధాయకుడయిఆలోకంలోవెలుగొందుతున్నాడు. ఆ మహనీయ భువనంలో సాక్షాత్తు ఆ కైవల్యమే మూర్తీభవించినట్టు ప్రకాశిస్తున్న నైశ్రేయసమన్న ఉద్యానవనమున్నది. దానిలోని మహిరుహాలన్ని కాలాలలోను పుష్పించి ఫలిస్తున్నవి. అంతే కాదు, అవి అర్థించినంతలోనే సహస్ర విధాలయిన మనోరథాలు సమకూరుస్తున్నవి. ఆ పూదోటలో వసంతకాలంలో అనేక విధాల పూల సువాసనలతో బరువెక్కిన మలయ పవనం లోకాతీత పరిమళంతో మాటిమాటికి ఆనంద పారవశ్యంతో మైమరుపు కలిగిస్తున్నది. అయినా ఆ దివ్య పరిమళాల మాటే పూర్తిగా విస్మరించి ఆ వైకుంఠలోని వైమానికులెల్లరు సుందరీ సహచారిణులతో కలిసి, విన్నంతలోనే ఘోరపాతిత్యాలన్ని నిర్మూలిస్తున్న ఆ విష్ణుదేవుని వైభవం వీనుల విందుగా కీర్తిస్తున్నారు. ఆ వైశ్రేయసంలో గండుతుమ్మెదల బృందాల రేడు ఎలుగెత్తి ఆలాపం మొదలు పెట్టినంతలోనే అది ఆ శ్రీహరి పుణ్యకథా సంకీర్తనమే అన్న భావనతో, కోకిలలు, చక్రవాకాలు బాతకాలు అంచలు, నెమళ్లు పారావతాలు ఆదిగాగల విహంగాల మనోహర మధుర కలకలం నిమేషకాలం నిలిచిపోతున్నది. తులసీ మాలిక మీద పెంపెక్కిన ప్రేమముడితో అది స్వకీయ మంగళమాలికగా ధరిస్తున్నాడా రమా మనోహరుడు. అది గమనించి మందారాలు, బొండుమల్లెలు, తిలకాలు, చంపకాలు పున్నాగాలు, నాగకేసరాలు వకుళాలు ఆదిగాగల సుమజాతులన్ని ఆ తులసీ అపూర్వ భాగ్య సంపత్తి అనేక విధాల అభినందిస్తున్నవి. మాటిమాటికి కొనియాడుతున్నవి.

ఆ వైకుంఠ భువనంలో ఆ శ్రీవాణి పాదపద్మయుగళం సందర్శించినంతలోనేసంప్రాప్తించిన స్వర్ణవైడూర్య మరకతాది మాణిక్యాలతో నిర్మించిన మనోజ్ఞ విమానాలలో ఆ లోకవాసులానంద పరవశులయి విహరిస్తున్నారు. పెనుపిరుదుల బరువులతోను, చిరునగవులు చెంగలిడ్డున్న నెమ్మోములతోను, పరిహాసాలతోను ఆ గగనయానాలలో సుందరీమణులెల్లరు అచ్చటి శ్రీకృష్ణ భక్తుల హృదయాలలో మోహోన్మాదం రేకెత్తించరు. బ్రహ్మాదులు అను నిమేషము ఆ లక్ష్మీదేవి అనుగ్రహ భాగ్యం కోరి భక్తి వినమ్రులయి అర్చిస్తున్నారు. అతిలోక సౌందర్యరాశిని ఆ శ్రీదేవి లీలారవిందంతో ఆ విష్ణుదేవుని భవనంలో అల్లనల్ల పారాడినప్పుడు ఆమె అందాల నవ్వులే వీణియల సంగీతాలయి వినిపిస్తున్నవి. ఆ రమాదేవి నెమ్మెని వెలుగులు ఆ మందిరంలో నలువైపుల మెరుపులుదంబించి వేస్తున్నవి.

[illegible]

వారికలతో కలిసి తన పూదోటలో పగడాల తీరాలతో అలరాకుతున్న దిగుడు బావుల చెంత, తులసీ దళాలతో ఆలోకపతి నర్చిస్తున్న వేళలో వాని నిర్మలోదకాలలో తన సుందర వదన ప్రతిబింబం గమనించి ఆ శ్రీహరి పరమాత్మీయ తుంబనం సంస్మరించి ఆనంద పరవశతతో పులకిస్తున్నది. ఆ భగవానుని అద్భుత కృత్యాల విషయమే తలపెట్టని దుష్కృతులాలకించినందువల్ల కేవలము మతిభ్రంశం మాత్రమే చేకూరుతున్నది. అంతేకాదు. అట్టి పాపాత్ములెన్నడు ఆ వికుంఠ లోకం వైపయినా పోజాలరు. అయితే ఆ శ్రీపతి పుణ్య సంకీర్తనం వల్ల ఎంతెంతటి ఘోర పాతిత్యాలయినా కనురెప్పపాటు కాలంలోనే పటాపంచలవుతున్నవి. కాని వ్యర్థములయిన క్రూర పాతిత్య వృత్తాంతాలాలస్తున్నందువల్ల క్రమశః అట్టి దుష్కర్ముల పూర్వపుణ్యరాశి పూర్తిగా తరిగిపోతున్నది. అట్టి అభాగ్యులందరు తప్పక నిరంతర దారుణ నరకయాతనపాలవుతున్నారు. వారికా దుర్గతి నుండి ఎంతో కాలానికి గాని నిష్కృతి సంప్రాప్తించనేరదు.

మానవ జన్మలకోసం మా వంటి వారెల్లప్పుడు ఇనుమిక్కిలి అభిలషిస్తున్నారు. అట్టి పూజ్యమయిన మనుష్య జన్మలో నిర్మల జ్ఞానంతో బాటు ధర్మం తేలికగా సంపాదించుకోవచ్చును. అటువంటి మనిషి పుటువులో కృపామూర్తి ఆ శ్రీపతి నారాధించని అభాగ్యులా పరమేశ్వరుని మాయా వాగురలో చిక్కుకున్న వారే! ఈ విషయమై సంశయ మేమాత్రము లేదు. అయితే ఆ పురుషోత్తమ దేవుని మీది అఖండ భక్తి భావంతో యమ నియమాది నిష్ఠలన్ని అతిక్రమించిన భాగవత శిఖామణులవత్యం వికుంఠం లోకంలో ప్రవేశించి శ్రీహరి సందర్శనంతో పరవశిస్తున్నారు. అటువంటి భక్తవరేణ్యులు మా కెల్లరికి వంద్యులు, నజ్జనులు. సదావారి అడుగుల బాడలనుసరిస్తున్నారు. అట్టి భాగవతవర్యులు ఒండొరుల సాన్నిధ్యంలో ఆ శ్రీహరి దివ్య సత్కథ లాకర్ణిస్తున్న తరుణంలో తమ్ముతామే మరిచి చెక్కిళ్లపై జాలువారుతున్న కవోష్ణ బాష్పాలతో నిలువునా పులకిస్తున్నారు! ఆహా! ఏమి వారి మహనీయ భాగ్యము!

సనకుడు, సనందుడు అదిగా గల ఆ నలుపురు యోగీశ్వరులు తమ యోగశక్తితో ఆ వైకుంఠ లోకంలో ప్రవేశించి నలుదిక్కుల పరికించినంతలోనే పట్టరాని సంతోష పారవశ్యాలతో తలమునకలయినారు. శ్రీ వాసుదేవుని నివాస స్థానమయిన ఆ వైకుంఠం సమస్త లోకాలకు పరమ పూజ్యమయి, అమర ప్రముఖులు విచిత్ర మాణిక్య నిలయాలతో అనుక్షణము మిరుమిట్లు కలిగిస్తున్నది ఆ సనకాదులంతట అరు ద్వారాలతిక్రమించిపోయి, సప్తమ ప్రాకార ద్వారంలో ద్వారపాలకుల నిరువురిని గమనించారు. కాంచన భుజకీర్తులతో, మాణిక్య కిరీటాలతో మకరకుండలాలతో గదాయుధాలతో అలరారుతున్న వారుభయులు సమాన వయస్కులు. చతుర్భుజాలయిన వారి మనోహర గళాలలో గండుతుమ్మెదల దుంకారాలతో మారుమ్రోగుతున్న వనమాలిక లటు ఇటు రవంత నంచలించినవి. ఆ యోగేంద్రులు నలుగురు ఆ ద్వారం సమీపించినంతలోనే వారి అరుణ విలోచనాలపై బొమముడు అల్లన విరిగినవి. వదనాలలో ఒకింత ఆందోళన పొడకట్టినది. ఆ ద్వార సంరక్షకులు తీరులో అవలోకిస్తున్న సమయంలోనే, వారి అమమతి స్వీకరించకుండానే ఆ మునీంద్రులు నలుగురు రతనాలతో పైడితో నిర్మించిన కవాటాలిరువైపుల తరళిస్తున్న ద్వారం నెమ్మదిగా అతిక్రమించారు. ఆ సనకాది మహర్షులు ప్రపంచంలో సర్వత్ర సమాన దృష్టితోనే వైఖరితోనే వ్యవహరిస్తున్నారు. ఆప్తైన వారు అన్ని నెలవుల లోను అప్రతిహత గమనులయి, ఆందోళన విరహితులయి యథేచ్ఛగా సంచరిస్తున్నారు.

ఆ సనకాదులు నలుగురు ఆత్మతత్త్వ వేత్తలు. దిగంబరులు. అత్యంత వృద్ధులయినా పంచవర్ష ప్రాయబాలకులవలెనే కానుపించారు. అమర్యాదకెంత మాత్రము తగని పూజ్యచరణులు. అయినా అట్టి వారిని ఆ ద్వారపాలకులిరువురు ఆ శ్రీహరి కనన్యమయిన పద్ధతిలో తమ నేత్రాలతో అడ్డుకుని వారి ప్రాభవాలపహసించారు. అమర ప్రముఖుల సమక్షంలోనే ఆ విధంగా తమ ప్రవేశానికి అవరోధం కలిగిన నిజానికి అత్యంతార్చనీయులయిన ఆ మహాత్ములు నేత్రాలు దుర్వార క్రోధాగ్నితప్తములయినవి. ఆ భగవానుని సందర్శించవలెనన్న ఆత్రతతో ముమ్మందుకు సాగిపోతున్న వారికపూర్వమయిన అంతటి అంతరాయం కలిగినప్పుడు అంతటి ఆగ్రహం మొలకెత్తడంలో ఆశ్చర్యమేమి ఉన్నది? అంతలోనే వారా హరి ద్వార సంరక్షకుని విధంగా ప్రశ్నించి శపించారు.

చిరకాలం పరమేశ్వరారాధన చేసి వేర్చిన నిమ్మట భక్తులనంతాళ్ళు వైకుంఠంలో ప్రవేశించి నిరాజ నక్షత్ర గణాలతోనే విరాజిల్లుతున్నారు. కాని ఉభయుల స్వభావము అటువంటి వారికి మిక్కిలి విరుద్ధంగా కానుపిస్తున్నది! దీనికేమి హేతువు? ఆ వారి దేవమూర్తి సమస్త విరోధాలు పరిత్యజించి కేవలము ప్రశాంత స్వరూపులయిన ఇచ్చట భక్తుల సమాగ్రహిస్తున్నాడు. అటువంటి వాని కెవ్వరయినా పొగరుండగలరని అట్టి వక్రబుద్ధులయినందువల్లనే మీరుభయులు అనుమానిస్తున్నారు. అంతే! ఆ కేశవదేవుని గర్భంలోనే సమస్త విశ్వము అలరారుతున్నది. అయినా వేత్తలా విష్ణుదేవునికి తమకు మధ్య విభేదమున్నదని భావించరు. ఒక ఘటంలో పరిమితమయిన ఆకాశం మహాకాశమే కాని అన్యం కాదు కదా! మీరుభయులుఅమరవరేణ్యులే కాని ఇతరులు కారు. అట్టివారు భిన్న శరీరులలో గోచరించదగిన భేదిని సత్యాంతర్యామి ఆ పరమాత్మ స్వరూపుని కాదనిస్తున్నారేమి? అంధకార ప్రాయమయిన అజ్ఞానమే కాక దీనికి వేరొక హేతువేమికలదు? ఇందువల్ల పరమేశ్వరుడు వైకుంఠనాథునికి పరిచారకులయిన మిక్కిలి మందబుద్ధులయిన మీ కుతర్కులకు తగిన శిక్ష విధించవలెనని మేము నిర్ణయించుకున్నాము. ఇంతటి భేదబుద్ధి పెంపొందించుకున్నందువల్ల మీరిక ఇచ్చటినుండి తొలగిపోయి కామక్రోధ లోభాల కావాస ప్రదేశాలయిన పాపిష్ఠ భువనాలలో ప్రవేశింతురు గాక! ఇందువల్ల మీకుభయులకు శ్రేయస్సే సంప్రాప్తించవలెనని మా సంకల్పము.

(సశేషం)